RNI No. APTEL/2008/23088

# తెలంగాణ పత్రిక

TELANGANA PATRIKA
TELUGU DAILY
తెలుగు దిన పత్రిక
నిజం మా విజన్

**17 వ వసంతంలోకి దిగ్విజయంగా**

**అడ్వర్టైజ్మెంట్ ఇన్చార్జిలు కావలెను..**
తెలంగాణ వ్యాప్తంగా వెలువడుతున్న "తెలంగాణపత్రిక" కు రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాలకు అడ్వర్టైజ్మెంట్ ఇన్చార్జిలు కావలెను. ఎలాంటి టార్గెట్స్ ఉండవు.ఆసక్తిగల వారి నుండి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నాం... వివరాలకు సంప్రదించవలసిన ఫోన్ నెంబర్ : 8106910774

కరీంనగర్ | సంపుటి : 16 | సంచిక : 321 | ఎడిటర్ : బి. వెంకటేశం | సోమవారం, ఫిబ్రవరి,24, 2025 | పేజీలు : 12 | వెల : రూ. 5 /-

## కాంగ్రెస్ సీఎం రేవంత్ రెడ్డికి బీజేపీ రక్షణ కవచం



## రేవంత్ రెడ్డిని బీజేపీ కాపాడుతోంది: కేటీఆర్

**హైదరాబాద్, ఫిబ్రవరి,23, తెలంగాణ పత్రిక :** కాంగ్రెస్,బీజేపీ ఒకటేనని బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ వ్యాఖ్యానించారు. కాంగ్రెస్ సీఎం రేవంత్ రెడ్డికి బీజేపీ రక్షణ కవచంలాని లుస్తోందని అన్నారు. అమృత్ టెండర్లు మొదలు సివిల్ సప్లయిస్ స్కాం వరకు... కేంద్రం నిధులు పక్కదారి పట్టిం చినా కానీ బీజేపీ అతడ్ని కాపాడు తోందని ఆరోపించారు. సాక్ష్యాధారాలతో అనేక సార్లు కేంద్రా నికి ఫిర్యాదు చేశామని, కేంద్రం మౌనంగానే ఉంటోందని కేటీఆర్ మండిపడ్డారు. కాళేశ్వరం ప్రమాదంపై ఆగమేఘాలపై స్పందించిన కేంద్రం...మొ న్నటి సుంకిశాల, నిన్నటి ఎస్ ఎల్బీసీ ప్రమాద ంపై ఎందుకు స్పందించడం లేదని ప్రశ్నిం చారు. కాంగ్రెస్ సీఎం రేవంత్ రెడ్డి ని బీజేపీ కాపాడుతోందనేది మిలియన్ డాలర్ వ్యవహా రంలా మారిందని అన్నారు. సరైన సమయంలో బీజేపీలో చేరతా ఎనని రేవంత్ హామీ ఇచ్చినందునే..కేంద్రం ఆయనను కాపాడుతోందనే అనుమానం కలుగుతోందని కేటీఆర్ పేర్కొన్నారు

### కుంభమేళా ఐక్యతా చిహ్నంగా

# భావితరాలకు స్ఫూర్తి

- బానిస మనస్తత్వాలు... కుంభమేళా విమర్శకులపై మోదీ ఫైర్
- విదేశీ మద్దతు ఉన్నవాళ్లు మన నమ్మకాలను తప్పుబడుతున్నారన్న మోదీ



న్యూఢిల్లీ,ఫిబ్రవరి,23: మహా కుంభమేళాపై విపక్షాలు చేస్తున్న విమర్శల పట్ల ప్రధాని నరేంద్ర మోదీ తీవ్రస్థాయిలో స్పందించారు. బానిస మనస్తత్వాలు ఉన్నవారే ఇలా హిందూ మత విశ్వాసాలపై దాడి చేస్తుంటారని మండిపడ్డారు. మన నమ్మకాలు, మన దేవాలయాలను, మన సంస్కృతిని, మన సిద్ధాంతాలపై దాడి చేస్తుంటారని అన్నారు. విదేశీ మద్దతు ఉన్న కొందరు నేతలు హిందూ మతాన్ని వెక్కిరిస్తుంటారని, తప్పుబడుతుంటారని... దేశాన్ని బలహీనపర్చేందు కు ప్రయత్నిస్తుంటారని మోదీ ధ్వజమెత్తారు. ప్రజల మధ్య చీలికలు తీసుకురా వడమే వారి పని... మన దేశాన్ని కుంగదీసేందుకు అనేక విదేశీ శక్తులు ప్రయత్నిస్తున్నాయంటే... ఇలాంటి వారు అండగా ఉండడం వల్లే అంటూ మోదీ విమర్శించారు.

### యాదాద్రి మహా కుంభాభిషేకంలో

# సీఎం రేవంత్ దంపతులు..

యాదాద్రిలో ఘనంగా మహా కుంభాభిషేకం, మహా సంప్రోక్షణ కార్యక్రమాలు
పంచకుండాత్మక మహా పూర్ణాహుతిలో పాల్గొన్న సీఎం దంపతులు
పంచతల విమాన గోపురం వద్ద ప్రత్యేక పూజలు



**యాదాద్రి,ఫిబ్రవరి,23, తెలంగాణ పత్రిక :** యాదాద్రి శ్రీలక్ష్మీనరసింహస్వామి ఆలయంలో మహా కుంభాభిషేకం, మహా సంప్రోక్షణ కార్యక్రమాలు వైభవంగా జరుగుతున్నాయి. ఈ కార్యక్రమానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దంపతులు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఎంపీ కిరణ్ కుమార్ రెడ్డి, భువనగిరి ఎమ్మెల్యే అనిల్ కుమార్ రెడ్డి, ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి దంపతులు పంచకుండాత్మక మహా పూర్ణాహుతిలో పాల్గొన్నారు. అనంతరం అంతరాలయం మాడ వీధుల్లోకి ప్రవేశించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వర్ణమయ పంచతల విమాన గోపురం వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి భారీ సంఖ్యలో కార్యకర్తలు హాజరయ్యారు.

# తెలంగాణలో భారీగా ఐపీఎస్‌ల బదిలీ

## 8 మంది ఐపీఎస్ లను బదిలీ చేసిన తెలంగాణ ప్రభుత్వం

### ఉత్తర్వులు జారీ చేసిన ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి - గవర్నర్ ఏడీసీగా శ్రీకాంత్




**హైదరాబాద్,ఫిబ్రవరి,23, తెలంగాణ పత్రిక :** ఎనిమిది మంది ఐపీఎస్ లను బదిలీ చేస్తూ తెలంగాణ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. గవర్నర్ ఏడీసీగా శ్రీకాంత్, హైదరాబాద్ ట్రాఫిక్ జాయింట్ కమిషనర్‌గా జోయల్ డేవిస్, సైబరాబాద్ ట్రాఫిక్ జాయింట్ కమిషనర్ గా గజారావు భూపాల్, హైదరాబాద్ క్రైమ్స్ అదనపు కమిషనర్‌గా విశ్వప్రసాద్, సీఐడీ ఎస్పీగా నవీన్ కుమార్, సీఐడీ ఏడీసీగా రామ్ రెడ్డి, ఇంటెలిజెన్స్ ఎస్పీగా శ్రీధర్, హైదరాబాద్ ఎస్బీ డీసీపీగా చైతన్య కుమార్ లను నియమించారు. ఈ మేరకు తెలంగాణ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి ఉత్తర్వులు జారీ చేశారు.

### రాజలింగమూర్తి...

# హత్య కేసుపై వీడిన మిస్టరీ...

**ఇటీవల సంచలనం సృష్టించిన రాజలింగమూర్తి హత్య కేసు**
**ఆరు బృందాలతో భూపాలపల్లి పోలీసుల దర్యాప్తు**
**భూ వివాదాల కారణంగా రేణుకుంట్ల సంజీవ తన బంధు, మిత్రులతో కలిసి హత్య చేసినట్లుగా నిర్ధారణ**
**ఈ హత్య కుట్రలో పాత్రధారులు,సూత్రధారులైన ఏడుగురిని అదుపులోకి తీసుకున్న పోలీసులు**
**పరారీలో ఉన్న మరికొంతమంది నిందితుల కోసం గాలింపు**



**హైదరాబాద్, ఫిబ్రవరి,23, తెలంగాణ పత్రిక:** ఇటీవల తెలంగాణలో సంచలనం సృష్టించిన రాజలింగమూర్తి హత్యకేసుపై సస్పెన్స్ వీడింది. ఆరు బృందాలతో దర్యాప్తు చేసిన భూపాలపల్లి పోలీసులు ఎట్టకేలకు ఈ కేసు మిస్టరీని ఛేదించారు. ఈ హత్య కుట్రలో పాత్రధారులు, సూత్రధారులైన ఏడుగురిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. పరారీలో ఉన్న మరికొంతమంది నిందితుల కోసం పోలీసులు గాలిస్తున్నారు. భూ వివాదాల నేపథ్యంలోనే రేణుకుంట్ల సంజీవ తన బంధు, మిత్రులతో కలిసి రాజలింగమూర్తిని ఈ నెల19న హత్య చేసినట్లుగాపోలీసుల విచారణలో తేలింది.ఏ-1గారేణుకుంట్ల సంజీవ,ఏ-2గా పింగలి సే మంత్ అలియాస్ బబ్లూ,ఏ-3గా మోరే కుమా ర్,ఏ-4గా కొత్తూరి కిరణ్,ఏ-5గా రేణికుంట్ల కొముయ్య,ఏ-6గా దాసరపు కృష్ణ,ఏ-7గా రేణికుంట్ల సాంబయ్యను పోలీసులు చేర్చారు. అటు రాజలింగమూర్తి హత్య రాష్ట్రంలో రాజకీ య దుమారం రేపిన సంగతి తెలిసిందే.

### కాంగ్రెస్ అభయ హస్తం...

# మొండి హస్తంలా మారింది

- తెలంగాణ సర్కారుపై కేంద్రమంత్రి కిషన్ రెడ్డి విమర్శలు
- రోజుకో ప్రకటన తప్ప కాంగ్రెస్ ప్రభుత్వం చేసిందేమీ లేదని వ్యాఖ్య
- 14 నెలలకే ప్రజావ్యతిరేకత మూటగట్టుకున్నారని వెల్లడి



**హైదరాబాద్, ఫిబ్రవరి,23, తెలంగాణ పత్రిక:** కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి తెలంగాణ కాంగ్రెస్ సర్కారుపై విమర్శనాస్త్రాలు సంధించారు. కాంగ్రెస్అభయ హస్తం... మొండి హస్తంలా మారిందని అన్నారు. ఎన్నికల హామీలను కాంగ్రెస్ అమలు చేయడం లేదని ఆరోపించారు. నిరుద్యోగులు,టీచర్ల సమస్యలను ప్రభుత్వం పట్టించుకోవడంలేదని ఆగ్రహంవ్యక్తం చేశారు. రోజుకో ప్రకటన తప్ప,కాంగ్రెస్ ప్రభుత్వం చేసిందేమీ లేదని కిషన్ రెడ్డి విమర్శించారు. "రాష్ట్రంలో ప్రజాసమస్యలను పరిష్కరించే పరిస్థితి కనిపించడంలేదు. కేవలం 14 నెలల పాలనలోనే ప్రజావ్యతిరేకత మూటగట్టుకున్నారు. కాంగ్రెస్ప్రభుత్వం ఎప్పుడు దిగిపోతుందా అని తెలంగాణ ప్రజలంతా ఎదురుచూస్తున్నారు" అని కిషన్ రెడ్డి వ్యాఖ్యానించారు.

### ప్రజా సమస్యలను పరిష్కరించడంలో..

# కాంగ్రెస్ పూర్తిగా విఫలం

- ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థులను గెలిపించాలి: బండి
- ప్రజల కోసం ఉద్యమాలు చేశాం, లాఠీ దెబ్బలు తిన్నాం
- కాంగ్రెస్ పార్టీకి ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటు వేస్తే ఏమి వచ్చింది
- వరంగల్‌లో పర్యటించిన బండి సంజయ్
- ఎందుకు కాంగ్రెస్‌కు ఓటు వేస్తున్నారు..: బండి సంజయ్
- రేవంత్ ప్రభుత్వం రేషన్ కార్డు, ఇల్లు ఇచ్చిందా..?
- సమస్యలపై ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తున్న వారికే ఓటు వేయాలి: బండి



**వరంగల్,ఫిబ్రవరి,23, తెలంగాణ పత్రిక :** తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ప్రజలపక్షాన, ఉపాధ్యాయుల కోసం ఏనాడైనా ఉద్యమాలు చేశారా అని కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ ప్రశ్నించారు. తాము ప్రజల కోసం ఉద్యమాలు చేశాం, లాఠీ దెబ్బలు తిన్నామని గుర్తుచేశారు. అయినా బీజేపీకి ప్రజలు ఓట్లు వేయలేదు... ఎన్నికల్లో గెలిపించలేదని చెప్పారు. పేద ప్రజల సమస్యల కోసంఎందుకు పని చేయాలని బీజేపీ కార్యకర్తలు తమను ప్రశ్నిస్తున్నారని బండి సంజయ్ కుమార్ చెప్పారు. రేవంత్ ప్రభుత్వం పైకేంద్రమంత్రిబండి సంజయ్ తీవ్రఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజా సమస్యలను పరిష్కరించడంలో కాంగ్రెస్ సర్కార్ పూర్తిగా విఫలమైందని విమర్శించారు.ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థులను గెలిపించాలని బండి సంజయ్ కోరారు.అందుకే ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఈ సారి బీజేపీ బలపర్చిన వారికి ఓటు వేయాలని కోరారు. కాంగ్రెస్ పార్టీకి ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటు వేస్తే ఏమి వచ్చిందని నిలదీశారు. ఆదివారం బండి సంజయ్ వరంగల్‌లో పర్యటించారు. ఈ సందర్భంగా బండి సంజయ్ మాట్లాడుతూ... రేవంత్ ప్రభుత్వం రేషన్ కార్డు, ఇల్లు ఇచ్చిందా అని ప్రశ్నించారు. మరి ఎందుకు కాంగ్రెస్‌కు ఓటు వేస్తున్నారని అడిగారు.

### 43 శైవక్షేత్రాలకు మూడు వేల

# ప్రత్యేక బస్సులు..

- మహాశివరాత్రి సందర్భంగా 3,000 ప్రత్యేక బస్సులను నడపాలని టీజీఎస్ఆర్టీసీ నిర్ణయం
- వివిధ ప్రాంతాల నుంచి 43 శైవక్షేత్రాలకు ప్రత్యేక బస్సులు
- శ్రీశైలానికి 800, వేములవాడకు 714, ఏడుపాయలకు 444 ప్రత్యేక బస్సులు
- ప్రత్యేక బస్సుల్లో ఛార్జీలను సవరించిన ప్రభుత్వం



**హైదరాబాద్, ఫిబ్రవరి,23, తెలంగాణ పత్రిక:** ఫిబ్రవరి26న మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా తెలంగాణ ఆర్టీసీ ఈ నెల 24 నుండి నుంచి 28వ తేదీవరకు ప్రత్యేక బస్సులను నడపనుంది. రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుంచి 43 శైవక్షేత్రాలకు మూడు వేల ప్రత్యేక బస్సులను నడపాలని టీజీఎస్ఆర్టీసీ నిర్ణయించింది. శ్రీశైలానికి 800,వేములవాడకు 714, ఏడుపాయలకు 444,కీసరగుట్టకు 270, వేలాలకు 171, కాళేశ్వరానికి 80, వేములవాడకు51 బస్సులతో పాటు అలంపూర్, ఉమామహేశ్వరం, పాలకుర్తి, రామప్ప తదితర ఆలయాలకుప్రత్యేక బస్సులను ఏర్పాటు చేసింది. హైదరాబాద్‌లోని ఎంజీబీఎస్, జేబీఎస్, సీబీఎస్, ఐఎస్‌సదన్, కేపీహెచ్‌బీ, బీహెచ్ఈఎల్ నుంచి శ్రీశైలంపుణ్యక్షేత్రానికి ప్రత్యేక బస్సులు అందుబాటులోఉంటాయని తెలిపింది.
ఆయా ప్రాంతాల్లోషామియానాలు, కుర్చీలు, తాగునీరు, పబ్లిక్అడ్రస్‌సిస్టంను ఏర్పాటు చేస్తున్నట్టు వెల్లడి ంచింది. రాష్ట్రప్రభుత్వం విడుదల చేసిన జీవో ప్రకారం శివరాత్రికి నడిచే ప్రత్యేక బస్సుల్లో ధరలను50శాతం మేర సవరించింది. రెగ్యులర్ సర్వీసుల టిక్కెట్ ఛార్జీల్లో ఎలాంటి మార్పు ఉండదు. ప్రత్యేక బస్సుల్లో సవరించిన ఛార్జీలు అమలవుతాయి.

### కర్ణాటకకు బస్సు సర్వీసులు

## నిలిపివేసిన మహారాష్ట్ర ప్రభుత్వం..



బెంగళూరు,ఫిబ్రవరి,23: కర్ణాటకలో మహారాష్ట్ర బస్సుపై దాడి జరిగిన నేపథ్యంలో ఆరాష్ట్రానికి బస్సు సర్వీసులను రద్దు చేస్తున్నట్టు మహారాష్ట్ర రవాణాశాఖ మంత్రి ప్రతాప్ సర్నాయక్ ప్రకటించారు. బెంగళూరు నుంచి ముంబయి వెళ్తున్న బస్సుపై శుక్రవారం రాత్రి చిత్రదుర్గ ప్రాంతంలో కన్నడ అనుకూల మద్దతుదారులు దాడి చేశారు.

## జహీరాబాద్ పట్టణంలో అల్లిపూర్, పస్తాపూర్, రంజోల్ లో బీజేపీ ఎన్నికల ప్రచారం



జహీరాబాద్ తెలంగాణ పత్రిక ఫిబ్రవరి 23 ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో భాగంగా ఈరోజు పట్టభద్రుల ఎంఎల్సీ అభ్యర్థి అంజి రెడ్డి గారిని గెలిపించాలని కోరుతూ జహీరాబాద్ పట్టణం లో పస్తాపూర్, రంజోల్, అల్లుపూర్ ఇలా వివిధ ప్రాంతాల్లో ప్రచారం చేయడం జరిగింది. ఈ ప్రచారం లో టౌన్ 2 ప్రెసిడెంట్ రమేష్ రెడ్డి, బీజేపీ సీనియర్ లీడర్ జ్యోతి పండాల్, రంజోల్ నరేష్, ప్రశాంత్ కుమార్, బీజేపీ కార్యకర్తలు మరియు తదితరులు పాల్గొన్నారు

## ఉత్తరప్రదేశ్ రాష్ట్రంప్రయాగ్రాజ్ లో జరుగుతున్న మహా కుంభమేళా మల్గి మాజీ సర్పంచ్ మల్గి మాజీ ఎంపీటీసీ



జహీరాబాద్ తెలంగాణ పత్రిక ఫిబ్రవరి 23 ఉత్తరప్రదేశ్ రాష్ట్రంప్రయాగ్రాజ్ లో జరుగుతున్న మహా కుంభమేళా భాగంగా ఆదివారం త్రివేణి సంగం వద్ద పవిత్ర స్నానం ఆచరించిన మల్గి మాజీ సర్పంచ్ జట్గొండ మారుతి వారితో పాటు మాజీ ఎంపీటీసీ శివానంద శ్రీపతి బిఆర్ఎస్ పార్టీ గ్రామ అధ్యక్షులు సిద్ధారెడ్డి బిఆర్ఎస్ పార్టీ గ్రామ యూత్ అధ్యక్షులు మాణిక్ యువ నాయకులు మహేష్ తదితరులు పాల్గొన్నారు

## లక్ష్మీనరసింహ స్వామి కళ్యాణం



హుజూర్ నగర్, నియోజక ఇన్చార్జి, ఫిబ్రవరి 23, (తెలంగాణ పత్రిక): లక్ష్మీనరసింహ స్వామి వారి దేవస్థానం,మట్టపల్లి మహాక్షేత్రం నందు ఆదివారం స్వామి వారికి నిత్య కళ్యాణం మరియు గరుడ సేవ దేవా లయ అర్చకులు అద్దేపల్లి లక్ష్మణాచార్యులు, ఫణిభూషణ మంగాచార్యులు, పద్మనాభా చార్యులు, లక్ష్మీనరసింహ మూర్తి వార్లచే శాస్త్రోతముగా నిర్వహించబడినది. ఇట్టి కల్యాణంలో పాల్గొన్న దంపతులు వంగవీటి వెంకటేశ్వర్లు, అనిల్ లావణ్య, టి మోహన్ రావు మానస వారలు పాల్గొన్నారు.

## వాంకిడిలో గాడ్గే బాబా 149వ జయంతివేడుకలు



తెలంగాణ పత్రిక ఫిబ్రవరి 23:మండలంలో.జేత్వాన్ బుద్ధ విహార్ లో అంబేద్కర్ సంఘం నాయకుల ఆద్వర్యంలో గాడ్గే బాబా 149వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు .ఈ సందర్భంగా గాడ్గే బాబా చిత్రపటం వద్ద బుద్ధ వందన నిర్వించి నివాళులర్పించారు. బాబా తన జీవితాంతం సమాజహితం కోసం పాటుపడ్డారని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సినిమా నుంచి సమాజంలో సంపూర్ణ గౌరవం లభించే విధంగా అనేక పాఠశాలలో ఏర్పాటుచేసి వాటికి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ పాఠశాలలుగా పేరు పెట్టారని ఆయన తెలిపారు. గాడికే బాబా సంఘ సంస్కరణ కార్యక్రమాలను చూసి అంబేద్కర్ సైతం తన సమావేశాలకు ఆహ్వానిం చేవారని,జంతు బలి ఇచ్చే ఆచారాన్ని సమాజం నుంచి తరిమేసేందుకు కృషి చేశారని తెలిపారు. కార్యక్రమంలో అంబేద్కర్ సంఘం నాయకలు విజయ్,సందీప్ , ప్రతాప్, రోషన్, చింటూ,రమేష్ ప్రకాష్, ఇంద్రజిత్, భీమరావు , నాగ్ సేన్ ఉప్రే,తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ విప్ కు లోంకరామన్న జాతర ఆహ్వానం

కథలాపూర్ తెలంగాణ పత్రిక ఫిబ్రవరి 23 కథలాపూర్ మండలం పోతారం గ్రామంలోని శ్రీ లోంకరామేశ్వర స్వామి జాతరను పురస్కరించుకొని ప్రభుత్వ విప్ వేములవాడ శాసనసభ్యులు శ్రీనివాస్ ను లోంకరామన్న ఆలయ కమిటీ చైర్మన్ ధర్మపురి జలంధర్ మాజీ ఎంపీటీసీ పులి హరిప్రసాద్ వేములవాడ రాజరాజేశ్వర ఆలయ ఉత్సవ కమిటీ మెంబర్ తోట్లఅంజయ్య మరియు గ్రామ పెద్ద మనుషులు అందరూ కలిసి ఆహ్వాన పత్రిక అందచేసి ఆహ్వానించడం జరిగింది. అందులో భాగంగా ప్రభుత్వ విప్ ను శాలువాతో సత్కరించారు ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ ధర్మపురి జలంధర్, పులి హరి ప్రసాద్ అంజయ్య ,నరేందర్ ,మల్లేష్ ,మనోజ్ గ్రామ పెద్ద మనుషులు పాల్గొన్నారు

# జాతీయ అథ్లెటిక్ క్రీడలలో గోల్డ్ మెడల్ సాధించిననందిని రజక ముద్దుబిడ్డ నందిని

### సన్మానించిన తెలంగాణ రాష్ట్ర రజక సంఘం నాయకులు



బోయినిపల్లి(తెలంగాణ పత్రిక, ఫిబ్రవరి,23) :రాజన్న సిరిసిల్ల జిల్లా గత వారం రోజులక్రితం ఉత్తరాఖండ్ లో జరిగిన జాతీయ అథ్లెటిక్ క్రీడలలో గోల్డ్ మెడల్ సాధించిన నందిని, రజక ని సన్మానించి న తెలంగాణ రాష్ట్ర రజక సంఘం ముఖ్య నాయకులు మాజీ మంత్రి వర్యులు ఏమ్మెల్సీ బస్వరాజు సారయ్య, నివాసానికి తీసుక వెళ్ళి సిఎం,తో మాట్లాడి మన రజక జాతి బిడ్డ నందిని, కి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తరుపున సహాయ సహకారాలు అందించాలని కోరడం జరిగింది వెంటనే ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య, ప్రభుత్వ పెద్దలతో మాట్లాడి నందిని, కి అన్ని విధాలుగా సహాయ సహకారాలు అందిస్తామని చెప్పడం జరిగింది అలాగే సిఎం, దగ్గరికి నందిని, ని త్వరలోనే తీసుకు వెళ్లి అన్ని విధాలుగా అండగా ఉంటామని హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో రజక సంఘుల సమన్వయ కమిటీ చీఫ్ అడ్వైసర్ కోట్ల శ్రీనివాస్,ఉద్యోగుల సంఘం రాష్ట్ర అద్యక్షుడు బర్లపటి జయరాం,రజక సంఘాల సమన్వయ కమిటీ స్టేట్ యూత్ ప్రెసిడెంట్ దుబ్బాక రమేష్,ఉద్యోగుల సంఘం రాష్ట్ర నాయకులు కంచెర్ల మొగిలి,గాంధీ భవన్ శ్రీనివాస్, యూత్ కాంగ్రెస్ జనరల్ సెక్రటరీ శైలెందర్,కొన్నే సంపత్, రజక సంఘాల సమన్వయ కమిటీ స్టేట్ కన్వినర్. తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు తెలియజేసినమాజీ ఎంపీపీ బీమగాని సౌజన్య



వరంగల్ జిల్లా ఫిబ్రవరి 23 (తెలంగాణ పత్రిక) ప్రజా భవన్ లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బీసీ నాయకులతో ఏర్పాటుచేసిన సమావేశంలో టిపిసిసి ప్రధాన కార్యదర్శి మాజీ ఎంపీపీ. బీమగాని సౌజన్య గౌడ్ పాల్గొన్నారు. దేశంలో ఏ రాష్ట్రంలో చేయని విధంగా తెలంగాణ రాష్ట్రంలో కులగనన సర్వేను నిర్వహించి బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పిస్తామని ప్రకటించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి ధన్యవాదాలు తెలియజేసరు. ఈ సమావేశంలో రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, పిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్, రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్, సీఎం సలహాదారు ప్రజా వ్యవహారాలు వేం నరేందర్ రెడ్డి మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు తదితర ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

# పలు శుభకార్యాల్లో పాల్గొన్న మాజీ ఎం.ఎల్.ఏ మెచ్చా నాగేశ్వరరావు



దమ్మపేట తెలంగాణ పత్రిక ఫిబ్రవరి 23:అశ్వారావుపేట నియోజకవర్గ బి ఆర్ ఎస్పార్టీ ఇంచార్జ్ మాజీ ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు ఈరోజు అశ్వారావుపేట(నియోజకవర్గం), దమ్మపేట మండలంలో జరుగుతున్న పలు శుభ కార్యాల్లో పాల్గొన్నారు.

1)- గుత్తావారిగూడెం(గ్రామం)లో వందే వెంకటేష్ - రాములమ్మ దంపతుల కుమారుడు రఘువర్మ రిసెప్షన్ వేడుకలో పాల్గొని నవ దంపతులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేశారు.

2)- ఎర్రగుంపు(గ్రామం)లో తాటి వెంకటేశ్వర్లు - తిరుపతమ్మ దంపతుల కుమార్తె అనిత ప్రధానం కార్యక్రమంలో పాల్గొని ఆశీర్వదించారు.

3)- టి. యం గుంపు జగ్గారంలో మడివి నాగేంద్ర రావు - వెంకట లక్ష్మి దంపతుల కుమార్తె దీక్షిత ఓణీల అలంకరణ వేడుకలో పాల్గొని ఆశీర్వదించారు.

4)- బొగ్గం రాజులగుంపు(గ్రామం)లో గుండె హనుమంతురావు హ బుల్లెమ్మ దంపతుల కుమారుడి అన్నప్రాసన వేడుకలో పాల్గొని ఆశీర్వదించారు.

5)- నాయుడుపేట(గ్రామం)లో యలమంచి రంగారావు గారి మనవరాలి పుట్టినరోజు వేడుకలో పాల్గొని చిన్నారిని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమాల్లో వారి వెంట నియోజకవర్గ నాయకులు సోయం వీరభద్రం, అంకత ఉమా మహేశ్వరరావు,మాజీ సర్పంచ్ రూప్ సింగ్, సోయం రాజు బాబు,నాగేంద్ర, రెడ్డిమల్ల నాగయ్య,శ్రీరాముల చక్రధర్ రావు,తాటి పోతురాజు,కృష్ణ,సున్నం ప్రసాద్,వేద రాజు,సతీష్,తదితరులు ఉన్నారు.

## హైదరాబాద్ లో రోడ్డు ప్రమాదం.. నిజామాబాద్ వాసి మృతి



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) ఫిబ్రవరి:-23 :హైదరాబాద్ లో జరిగిన రోడ్డు ప్రమాదం నిజామాబాద్ నగరానికి చెందిన ఓ యువకుడు మృతి చెందాడు. హైదరాబాద్ లో ని గండి మైసమ్మ వద్ద కారు, లారీ ఢీకొన్నాయి. ఈ ఘటనలో కారులో ఉన్న యువకుడు దుర్మరణం చెందాడు. మృతుడు కోటగల్లికి చెందిన యువకుడిగా సమాచారం. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

# మహాశివరాత్రి వేడుకకు ముస్తాబవుతున్న శ్రీ పార్వతి రామలింగేశ్వర స్వామి దేవాలయం

### - గ్రామస్థాయి ముగ్గుల పోటీలు,ట్రాక్టర్ రివర్స్ పరుగు పందాలు- గుడివాడ బృందం చే చింతామణి నాటకం ప్రదర్శన- భక్తులకు ప్రత్యేక ఏర్పాట్లు- దేవాలయ చైర్మన్ తాళ్ల వెంకటేశ్వర్లు






తెలంగాణ పత్రిక,మిర్యాలగూడ ఫిబ్రవరి 23:నల్లగొండ జిల్లాలోని ప్రఖ్యాతి పొందిన ఆమనగల్లు శ్రీ పార్వతి రామలింగేశ్వర స్వామి దేవాలయం మహాశివరాత్రి వేడుకలకు ముస్తాభవుతోంది.దేవాలయ అభివృద్ధికి సహాయ సహకారాల అందిస్తున్న ప్రదాత మహాశివరాత్రి వేడుకలకు ముఖ్యఅతిథిగా విచ్చేయుచున్న మిర్యాలగూడ శాసనసభ్యులు భక్తుల లక్ష్మారెడ్డికి దేవాలయకమిటీ తరఫున చైర్మన్ ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తూ....ఈనెల 26 మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని ఉత్సవాలను నిర్వహిస్తున్నట్లు దేవాలయ చైర్మన్ తాళ్ళ వెంకటేశ్వర్లు తెలిపారు. మహాశివరాత్రి ఉత్సవాలను పురస్కరించుకొని పెద్ద ఎత్తున ప్రజలు రామలింగేశ్వర స్వామి దేవాలయానికి తరలిరానున్న నేపథ్యంలో దేవాదాయ ధర్మాదాయశాఖ భద్రత ఏర్పాట్ల.సందర్శకులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా దేవాదాయ తరఫున ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నామని అన్నారు. మహాశివరాత్రి సందర్భంగా ఆమనగల్లు ఉమ్మడి గ్రామస్థాయిలో మహిళలు అన్ని రంగాల్లో ముందుండే విధంగా మహిళలకు ప్రత్యేకంగా ముగ్గుల పోటీలు ఏర్పాటు.రైతులకు ఉత్సాహాన్ని నెలకొల్పేందుకు ట్రాక్టర్ ఎనుక రివర్స్ పోటీలునిర్వహించనున్నారు.అనంతరం సూర్యాపేట మిర్యాల గూడ బృందాలచే కల్చరల్ ప్రోగ్రామ్స్,చింతామణి నాటక ప్రదర్శన గుడివాడ వారిచే నిర్వహించబడును.మిర్యాలగూడ ఎమ్మెల్యే, గ్రామ ప్రజలు, దేవదాయశాఖ అధికారులు, పోలీస్ శాఖ సమిష్టి కృషితో శివరాత్రి ఉత్సవాలను విజయవంతం చేసేందుకు కృషి చేస్తున్నామని వివరించారు. భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించబడును.తాగు నీటి సౌకర్యం, అన్ని వసతులు కల్పించే దిశగా చర్యలు చేపడుతున్నా మని అన్నారు.మహాశివరాత్రి వేడుకల్లో ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొనాలని కోరారు.




## మొక్కులు తీర్చిన ముత్యాలమ్మ తల్లి..


### భక్తితో లోకపావనికి తలనీలాలర్పించా.. గాయత్రి మేనేజర్ శ్రీనివాస్



(తెలంగాణ పత్రిక) ఇనుగుర్తి ఫిబ్రవరి 23: మొక్కుకున్న కోరికలన్నీ తీరాయి. అందుకే మహిమాన్వితమైన ముత్యాలమ్మ తల్లికి తలనీలాలు సమర్పించుకున్నానని గాయత్రి గ్రూప్ ఆఫ్ కంపెనీ మేనేజర్ కొయ్యడి శ్రీనివాస్ గౌడ్ తెలిపారు. మండలంలోని చిన్ననాగారం ముత్యాలమ్మ తల్లి బోనాల జాతర ఆదివారం జరిగింది. దీనికి శ్రీనివాస్ కుటుంబంతో సహా హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గ్రామంలో జీర్ణావస్థలో ఉన్న పురాతన చారిత్రక ముత్యాలమ్మ ఆలయం పునరుద్ధరణ జరగాలని,తొర్రూరు కేసముద్రం ప్రధాన రహదారిపై స్వాగత తోరణం నిర్మాణం కావాలని,తన సతీమణి పావని కి ఉపాధ్యాయ జాబ్ రావాలని అమ్మవారిని వేడుకుంటూ మొ క్కుకున్నానన్నారు. ముత్యాలమ్మ కృపతో మండల కేంద్రం ఇనుగుర్తికి చెందిన గాయత్రి గ్రానైట్స్ గ్రూప్ ఆఫ్ కంపెనీ అధినేత వద్దిరాజు కిషన్ ఎంపీ రవిచంద్ర సోదరులు 2014 సం.లో సుమారు రూ.40 లక్షలతో ఆలయం పునరుద్ధరించారని, రామస్వామి మేస్త్రి రూ.20 లక్షలతో ఆర్చ్ కట్టించారని,2024 డీఎస్సీలో తన ధర్మపత్ని కి స్కూల్ అసిస్టెంట్ ఉద్యోగం వచ్చిందన్నారు. కోరికలన్నీ తీరడంతో అమ్మవారికి తలనీలాలు సమర్పించుకుని గ్రామస్తులను భక్తులందరినీ ముత్యాలమ్మ తల్లి చల్లగా చూడాలని వేడుకున్నట్లు తెలిపారు.

## యువతిపై గ్యాంగ్ రేప్

నిజామాబాద్ జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) ఫిబ్రవరి:-23నిజామాబాద్ కమిషనరేట్పరిధిలో ఓ యువతిపై గ్యాంగ్ రేప్ జరిగిన ఘటన కలకలం రేపుతోంది. ధర్పల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో శనివారం రాత్రి ఓ యువతిపై ముగ్గురు యువకులు సామూహిక అత్యాచారానికి పాల్పడ్డారు. ఈ విషయమై బాధితురాలి సోదరి గ్రామస్థులకు విషయం చెప్పడంతో ఘటన వెలుగులోకి వచ్చింది. వారు పోలీసులకు సమాచారం ఇవ్వడంతో నిందితులను పోలీసులు అదుపులోకి తీసుకున్నట్లు సమాచారం. కాగా.. యువతిని నిజామాబాద్ నాలుగో టౌన్ పరిధి నుంచి నిందితులు తమ వాహనంలో ఎక్కించుకుని తీసుకెళ్లారు. దీంతో ఏ స్టేషన్ పరిధిలో కేసు నమోదు చేశారనేది తెలియాల్సి ఉంది.



## ఖమ్మం జిల్లా శ్రీ చైతన్య కళాశాలలో ఏపీ విద్యార్థిని ఆత్మహత్య?



(తెలంగాణ పత్రిక ప్రతినిధి ఖమ్మం జిల్లా ఫిబ్రవరి 23):ఖమ్మం జిల్లాలోని శ్రీ చైత న్య జూనియర్ కళాశాలలో ఈరోజు విషాదం నెలకొంది, ఇంటర్ ఫస్టియర్ చదువు తున్న విద్యార్థిని దేగల యోగానందిని (17) అనే విద్యార్థిని ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకుంది, తన హాస్టల్ గదిలోనే ఉరి వేసుకున్నట్లు తెలుస్తుంది.. వెంటనే ఆమెను ఆసుపత్రికి తరలించారు. అయితే అప్పటికే ఆమె చనిపోయి నట్లు వైద్యులు నిర్ధారించా రు. ఆమె స్వస్థలం ఏపీ లోని అల్లూరి జిల్లా ఏట పాక గ్రామానికి చెందినదిగా గుర్తించారు. ఈ విషయాన్ని ఆమె కుటుంబ సభ్యులకు తెలియజేశారు.కాగా విద్యార్థిని ఆత్మహ త్యకు గల కారణాలు తెలియాల్సి ఉంది. విషయం తెలుసుకున్న విద్యార్థి సంఘాలు హాస్పిటల్ వద్ద ఆందోళన చేపట్టారు.ఆమె కుటుంబ సభ్యులకు తగిన న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ఈ ఘట నపై కేసు నమోదుచేసిన పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

# సంపాదకీయం

## అవయవ దానంతో ఆయువు పోద్దాం!

మరణించిన తరువాత కూడా జీవించగలిగే దానమే అవయవ దానం. 1954లో విజయవంతమైన మొదటి అవయవ మార్పిడిని పురస్కరించుకుని అవయవ దాన ప్రాధాన్యతను గురించి అవగాహన కల్పించడానికి ప్రపంచ అవయవ దాన దినోత్సవం ప్రారంభించబడింది. అవయవ దానం, అవయవ మార్పిడి ఆవశ్యకతను ప్రజలందరికీ తెలియపరిచే విధంగా ఆగస్టు 13న ప్రపంచంలోని అనేక దేశాలు ప్రపంచ అవయవ దాన దినోత్సవాన్ని జరుపుకుంటున్నాయి. మన దేశం మాత్రం ఆగస్టు 3న అవయవ దాన కార్యక్రమాన్ని జరుపుకుంటుంది. భారతదేశంలో 1994 ఆగస్టు 3న విజయవంతంగా జరిగిన మొట్టమొదటి గుండె మార్పిడి శస్త్ర చికిత్స గుర్తుగా ఆగస్ట్ 3వ తేదీని జాతీయ అవయవ దాన దినోత్సవంగా మన దేశంలో జరుపుకుంటున్నాం. ఈ సంచలనాత్మక శస్త్రచికిత్సలో బ్రెయిన్ డెడ్ వ్యక్తి కుటుంబం దానం చేసిన గుండె మరొక వ్యక్తి జీవితాన్ని కాపాడింది. ఈ తేదీ భారతదేశ అవయవ మార్పిడి ప్రయాణంలో కీలక ఘట్టాన్ని సూచిస్తుంది. అవయవ దాన ఆవశ్యకతను ప్రజలకు తెలియజేయడం, అవయవ దానం చేయడంపై ప్రజల్లో ఉన్న సందేహాలను తొలగించి అవయవ దానాన్ని మరింత ప్రోత్సహించడం, అవయవ దాతలకు కృతజ్ఞతలు చెప్పడమన్నది ఈ సందర్భం ముఖ్య ఉద్దేశ్యం. అవయవ దానం అనేది ప్రాణాలను రక్షించే ప్రక్రియ. ఆరోగ్య, కుటుంబ సంక్షేమ మంత్రిత్వ శాఖ గణాంకాల ప్రకారం భారత దేశంలో దాదాపుగా మూడు లక్షల మంది అవయవ మార్పిడి కోసం ఎదురు చూస్తున్నారు. అవయవాల అందుబాటు, పెరుగుతున్న డిమాండ్‌కు అనుగుణంగా లేదు. ఫలితంగా ప్రతి రోజు 20 మంది రోగులు అవయవ మార్పిడి కోసం ఎదురు చూస్తూ మరణిస్తున్నారు. మన దేశంలో 2013లో 4990 మందికి అవయవ మార్పిడి జరగ్గా, 2022లో ఈ సంఖ్య 15,561కి పెరిగింది. ఈ పదేళ్లలో అవయవ దానం రేటు నాలుగు రెట్లు పెరిగింది. అంచనాల ప్రకారం దేశంలో కోటి మందికి గాను 0.65 అవయవ దానాలు మాత్రమే జరుగుతున్నాయి. అత్యధిక జనాభా ఉన్న దేశాల జాబితాలో భారత్ రెండవ స్థానంలో ఉన్నప్పటికీ మన దేశంలో కేవలం 0.1 శాతం మంది మాత్రమే అవయవ దానం చేయడానికి నమోదు చేసుకున్నారు. అవయవ దాతల సంఖ్య కూడా అవసరాలకు తగినంత లేదు. అవయవ దాతల సంఖ్య మరింతగా పెరగాల్సి ఉంది. అవయవ దానంపై లేనిపోని అపోహలు, మతపరమైన నమ్మకాలు, ఆచారాల వంటి వాటి కారణంగా చాలా మంది అవయవ దానానికి ముందుకు రావడం లేదు. ఆల్ ఇండియా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ 2019 లెక్కల ప్రకారం, సంవత్సరానికి 1.5 నుండి రెండు లక్షల మందికి కిడ్నీ మార్పిడి అవసరం అవుతుంది. కానీ దాదాపు 8,000 మంది మాత్రమే అందుకోగలుగుతున్నారు. అంటే నాలుగు శాతం మంది ప్రజలు మాత్రమే దీనిని పొందుతారు. అదే విధంగా ప్రతి సంవత్సరం 80,000 మంది రోగులకు కాలేయ మార్పిడి అవసర మవుతుంది. కేవలం 1,800 మంది మాత్రమే పొందగలుగు తున్నారు. సంవత్సరానికి సుమారు లక్ష మంది రోగులకు కంటి మార్పిడి అవసరమవుతుంది. అయితే సగం కంటే తక్కువ మంది మాత్రమే దీనిని పొందగలుగుతున్నారు. గుండె మార్పిడి చేయాల్సిన 10,000 మందిలో కేవలం 200 మంది మాత్రమే చేయించుకో గలుగుతున్నారు. అవయవ దానం చేస్తున్న వారిలో మహిళల సంఖ్యే ఎక్కువగా ఉంటోంది. ఇచ్చేవారిలో 80 శాతం ఆడవారు ఉంటున్నారు. తీసుకునేవారిలో 80 శాతం మగవాళ్లు కాగా, 15 శాతం మాత్రమే మహిళలు ఉంటున్నారు. ఇంటి పెద్దకు ఏం కాకూడదని భార్య..కొడుకు బతకాలని తల్లి..అన్న బాగుండాలని చెల్లి %ౌ%ఇలా అయినవాళ్లను కాపాడుకునేందుకు మహిళలు ముందుకు వస్తున్నారు. మరోవైపు మగవారి నుంచి అవయవాలను తీసుకునేందుకు ఆడవాళ్లు ఒప్పుకోవడం లేదు. కుటుంబ భారం మోసేవాళ్లు ఆరోగ్యంగా ఉండాలనే ఆలోచనతో మహిళలు ఉండడమే ఇందుకు కారణం. మరణించిన ఒక అవయవ దాత కళ్ళు, మూత్రపిండాలు, గుండె, కాలేయం, ఊపిరితిత్తులు, పాంక్రియాస్, పేగులు, చర్మాలను అంటే ఎనిమిది అవయవాలను దానం చేయవచ్చు. జీవించి ఉన్న వ్యక్తి మూత్రపిండం, కాలేయం నుంచి కొద్ది భాగాన్ని మాత్రమే దానం చేయవచ్చు. నేత్ర దానం చేయడం వల్ల ఇద్దరికి చూపు వస్తుంది. అలాగే మరణించిన వ్యక్తి చేసే అవయవ దానం ద్వారా 8 మందికి కొత్త జీవితాలను ప్రసాదించవచ్చు. ప్రపంచ వ్యాప్తంగా మార్పిడి చేయబడిన అవయవాల స్థానంలో కిడ్నీ మొదటి స్థానంలో ఉండగా తరువాతి స్థానంలో కాలేయం ఆ తరువాత స్థానంలో గుండె ఉన్నాయి. అవయవ దాత శరీరం నుంచి గుండెను తీసిన తర్వాత దాన్ని 4 గంటల్లోగా అవసరమైన వారికి అమర్చాలి. ఊపిరితిత్తులు కూడా అంతే. అదే మూత్రపిండాలను శరీరం నుంచి వేరు చేసిన 30 గంటల్లోగా మార్పిడి చేయొచ్చు. కాలేయం, పాంక్రియాస్ 12 గంటల్లోగా మార్పిడి చేయాలి అవయవ దానం చేసిన వారి త్యాగాన్ని గౌరవిస్తూ వారి అంత్యక్రియలను ప్రభుత్వ అధికారిక లాంఛనాలతో నిర్వహించ నున్నట్టు తమిళనాడు రాష్ట్ర ముఖ్యమంత్రి స్టాలిన్ ప్రకటించారు. మన రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు కూడా అవయవదానానికి సంబంధించి మార్గదర్శకాలను విడుదల చేశారు. ఇది చాలా మంచి ఆలోచన. అవయవ, దేహ దానాన్ని ప్రచారం చేయడంలో దీని పాత్ర చెప్పుకోదగ్గది. ఒక వ్యక్తి చనిపోయినప్పుడు, అతని గుండె పని చేయడం మానేస్తుంది. ఇతర భాగాలు పనికి రాకుండా పోతాయి. బ్రెయిన్ డెడ్ అయిన వ్యక్తి నుంచి మాత్రమే అవయవాలు తొలగించవచ్చు. రోడ్డు ప్రమాదాల్లో ఎంతో మంది తీవ్రంగా గాయపడుతూ ఉంటారు. కొందరు మెదడు బాగా దెబ్బ తిని, పూర్తిగా స్పృహ కోల్పోయి, తిరిగి కోలుకోలేని స్థితిలోకి వెళ్లిపోతుంటారు. ఇలాంటి వారిలో గుండె, కాలేయం, కిడ్నీల వంటి అవయవాలు పని చేస్తుంటాయి కానీ వీటన్నింటినీ నడిపించే కీలక అవయవమైన మెదడు మాత్రం పనిచేయదు. దీనినే బ్రెయిన్ డెడ్ అంటారు. పక్షవాతం వంటి మెదడు సమస్యల బారినపడ్డ వారిలోనూ ఇలాంటి స్థితి తలెత్తవచ్చు. ఈ దశలో ఉన్నవారి అవయవాలను సేకరించి, అవసరమైనవారికి అమర్చవచ్చు. భారతదేశంలో అవయవ దానం విషయంలో కుటుంబం పాత్ర చాలా ముఖ్యమైనది. అనేక పాశ్చాత్య దేశాలలో వయోజనుల అంగీకారాన్ని ప్రభుత్వం అమలు చేయగలదు. చనిపోయిన తర్వాత కూడా ప్రభుత్వం అమలు చేసే వీలుంటుంది. భారతదేశంలో కుటుంబానికి వదిలివేయబడుతుంది. దాత కార్డు ఉన్న వ్యక్తి బ్రెయిన్ డెడ్ అయిన సందర్భంలో అవయవాలను దానం చేయడానికి కుటుంబ సభ్యులు ఆమోదించాల్సి ఉంటుంది. మానవ అవయవాల మార్పిడి చట్టం కోసేస్తారని చాలామందిలో ఉన్న అభిప్రాయం. ఇది వాస్తవం కాదు. అవయవదానం చేసినప్పటికీ, పనికి వచ్చే అవయవాలను తొలగించి, అవసరంలో ఉన్నవారికి అమర్చిన తర్వాత దాత శరీరాన్ని వైద్యులు గౌరవంగా చూస్తారు. తగిన రీతిలో అంత్యక్రియలు నిర్వహించడానికి వీలుగా దానిని సిద్ధంచేసి, దాత బంధువులకు అప్పగిస్తారు. అవయవ దానానికి వయసుతో నిమిత్తం లేదు.

## రాజన్న ఆలయంలో బాధ్యతలు చేపట్టిన

# మహాశివరాత్రి ఉత్సవ కమిటీ..



వేములవాడ, ఫిబ్రవరి, 23, తెలంగాణ పత్రిక..ఈ నెల 25 నుండి 27 వరకు వేములవాడ రాజన్న ఆలయంలో వైభవంగా నిర్వహించే మహాశివరాత్రి జాతర సందర్భంగా తేదీ 23 నుండి 28 వరకు జాతర విజయవంతం గా నిర్వహించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఫెస్టివల్ కమిటీని నియామకం చేసినది,ఈ నేపథ్యంలో ఈరోజు 29 మందితో కూడిన ఫెస్టివల్ కమిటీ సభ్యులు స్వామి వారిని దర్శించుకొని ఈరోజు బాధ్యతలు చేపట్టిన అనంతరం చైర్మన్ గెస్ట్ హౌస్ లో ఈఓ కె.వినోద్ రెడ్డి అధ్యక్షతన సమావేశంలో జాతర కు విచ్చేయు భక్తుల సౌకర్యాలు అడిగి తెలుసుకున్నారు. ఈకార్యక్రమంలో అనుములచంద్రం, వడ్డేపల్లి వెంకటరమణ,కే. రాజిరెడ్డి,సి. విజయలక్ష్మి, సాగరం వెంకటస్వామి,పాత సత్యలక్ష్మీ,కూర గాయల కొమురయ్య,సంద్రగిరి శ్రీనివాస్,నాంపల్లి శ్రీనివాస్, పులి రాంబాబు, తూము సంతోష్ ,వకులాభరణం శ్రీనివాస్ ,పిల్లి కనకయ్య,సంగ స్వామి ,జగన్మోహన్ రెడ్డి , చేపూరి గంగయ్య ,చింతపటి రామస్వామి ,కాయతి నాగరాజు ,తొట్ల అంజయ్య ,ఏనుగు రమేష్ రెడ్డి, సింగిరెడ్డి నరేష్ రెడ్డి, ధర్న మల్లేశం ,ఒలిమినేని నిత్యానందరావు ,గొట్టే ప్రభాకర్ ,బుస్సా దశరథం,తాటికొండ పవన్, ముప్పిడి శ్రీధర్, సుగూరి లక్ష్మి , తోట లహరి.పాల్గొన్నారు.

## జిల్లా గ్రంథాలయ చైర్మన్ గోల్ల.అంజయ్య సోదరుడి కూతురు వివాహ వేడుకకు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ





జహీరాబాద్ తెలంగాణ పత్రిక ఫిబ్రవరి 23 జహీరాబాద్ పట్టణంలోని పస్తాపూర్ ఎస్.వి కన్వెన్షన్ లో జరిగిన సంగారెడ్డి జిల్లా గ్రంథాలయ చై ర్మన్ గోల్ల.అంజయ్య సోదరుడి రాయికోడ్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ విఠల్ కూతురు వివాహ వేడుకకు హాజరై నూతన వధూవరులను ఆశీర్వ దించి శుభాకాంక్షలు తెలిపిన రాష్ట్ర వైద్య,ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఉజ్వల్ రెడ్డి ,మాజీ చైర్మన్ మహ్మద్.తన్వీర్ .వారితో పాటు సిడిసి చైర్మన్ ముబీన్,. మాజీ డిసిఎంహెచ్ చైర్మన్ సిద్ధన్న పటేల్.వీరభద్రేశ్వర ఆలయ కమిటీ చైర్మన్ ప్రభాకర్ ( సతీష్ ) మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ఏసప్ప తాజా మాజీ సర్పంచ్ పి కేదార్నాథ్ పటేల్ నరేష్ నవీన్, కేదార్నాథ్ పటేల్ మారుతి నియోజకవర్గ ఆయా మండలాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు హన్మం త్ రావు బాలాజీ నర్సింలు . యూత్ ప్రెసిడెంట్ విదర్శన్ రెడ్డి మాజీ యూత్ అధ్య క్షులు ప్రభాకర్ పాటిల్,పి. నర్సింహారెడ్డి, రాంలింగా రెడ్డి,మాజీ యం.పి.పిలు,మాజీ జెడ్పీటీసీ లు,మాజీ కౌన్సిలర్లు,మాజీసర్పంచ్ లు, మరియు యూత్ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు

## గుండం జాతరకు మంత్రి సీతక్కకు ఆహ్వానం

# ఆహ్వాన పత్రిక అందజేసిన బిట్ల శ్రీనివాస్

పెద్ద గూడూరు/ కొత్తగూడ/ గంగారం:- ఫిబ్రవరి 23. (తెలంగాణ పత్రిక ప్రతినిధి):- మహబూబాబాద్ జిల్లా, కొత్తగూడ మండల కేంద్రం పరిధిలోని, గుండం జాతరకు మంత్రి సీతక్కకు ప్రత్యేక ఆహ్వాన పత్రిక అందజేసిన బిట్ల శ్రీనివాస్. ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం ములుగులో శ్రీ రాజరాజేశ్వర స్వామి గుండం శివాలయం మహాశివరాత్రి సందర్భంగా, ఈనెల 24 నుండి 30వ తేదీ వరకు జరుగు, ఆలయ వేడుకలకు ప్రత్యేకంగా ఆహ్వాన పత్రికను అందజేసిన, కొత్తగూడ మండల కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి బిట్ల శ్రీనివాస్, సానుకూలంగా స్పందించిన మంత్రి డాక్టర్ సీతక్క. మహాశివరాత్రి వేడుకలో పాల్గొంటారనని హామీ ఇచ్చారు. ఇటీవల ఆలయ అభివృద్ధి, నూతన రేకుల షెడ్డు నిర్మాణ పనుల కొరకు, 20 లక్షల రూపాయలు అడగగానే ఇచ్చినందుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపినారు.



ఆలయ అభివృద్ధికి సంబంధించిన పనులు మరమ్మత్తులు పూర్తి చేసి, అట్టి వివరాలు మంత్రికి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బిట్ల శ్రీనివాస్ తో పాటు, గ్రామ కమిటీ నాయకులు వద్ధి సోమయ్య పాల్గొన్నారు.

## నూతన వధూవరులకు మాజీ ఎంపీ నామ ఆశీర్వాదం

(తెలంగాణ పత్రికా ప్రతినిధి ఖమ్మం జిల్లా ఫిబ్రవరి 23): తిరుమలాయపాలెం మండలం, గోపాలపురం వాస్తవ్యులు వున్నాం రత్నాకర్(లేటు)-ఉమ దంపతుల కుమార్తె త్రివేణి వివాహం, నేలకొండపల్లి మండల వాస్తవ్యులు పారుపల్లి మల్లికార్జునరావు-పద్మల కుమారుడు ఫణి చందుతో శనివారం రాత్రి ఖమ్మం కార్పొరేషన్ నాయుడుపేట క్రాస్ రోడ్ లోని పివిఆర్ గార్డెన్స్ లో వైభవంగా జరిగింది. ఈ వేడుకకు బీఆర్ఎస్ మాజీ లోక్‌సభ పక్ష నేత, ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు.



# సామినేని నాగమణికి నివాళుర్పించిన మాజీ ఎంపీ నామ

### - మాజీ ఎంపీపీ సామినేని హరిప్రసాద్ ను పరామర్శించిన మాజీ ఎంపీ నామ

(తెలంగాణ పత్రికా ప్రతినిధి ఖమ్మం జిల్లా ఫిబ్రవరి 23): ముదిగొండ మండల మాజీ ఎంపీపీ, బీఆర్ఎస్ పార్టీ నాయకులు సామినేని హరిప్రసాద్ సతీమణి సామినేని నాగమణి శనివారం నాడు మృతి చెందిన విషయం తెలిసిందే. కాగా విషయం తెలుసుకున్న బీఆర్ఎస్ మాజీ లోక్ సభా పక్ష నేత, ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు ఆదివారం నాడు ముదిగొండ మండలం, మేడేపల్లి గ్రామంలో సామినేని హరిప్రసాద్ స్వగృహానికి వెళ్లి సామినేని నాగమణి పార్థివ దేహానికి పూలమాల వేసి నివాళుర్పించారు. అనంతరం హరిప్రసాద్ తో మాట్లాడి పరామర్శించారు. నాగమణి అకాల మరణం పట్ల వారి కుటుంబ సభ్యులకు మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు తన ప్రగాఢ సానుభూతి తెలిపారు.

నామ వెంట బిఆర్ఎస్ నాయకులు తాళ్లూరి జీవన్ కుమార్, మోరాంపూడి ప్రసాద్ రావు, తన్నీరు రవి, వాకదాని కోటేశ్వర రావు తో పాటు ముదిగొండ మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్ష,కార్యదర్శులు వాచేపల్లి లక్ష్మారెడ్డి, గడ్డం వెంకటేశ్వర్లు, బీఆర్ఎస్ నాయకులు పోట్ల వెంకటప్రసాద్, బంక మల్లయ్య యాదవ్, ధనియాకుల వీరాస్వామి, కోటి అనంత రాములు, తోటమళ్ళగురు మూర్తి, మల్లెపల్లి శంకర్, కొత్తపల్లి నాగార్జున, వీరబాబు, కొమ్మూరి రమేష్, నామ సేవ సమితి పాల్వంచ రాజేష్, రేగళ్ల కృష్ణ ప్రసాద్ తదితరులు ఉన్నారు.





## వెంకటేశ్వర స్వామి దేవాలయానికి పూల మొక్కల వితరణ



కథలాపూర్ తెలంగాణ పత్రిక ఫిబ్రవరి 23 :కథలాపూర్ మండలం తండ్రియాల గ్రామంలోని వెంకటేశ్వర స్వామి దేవాలయానికి పూల మొ క్కలు మరియు రాయల్ ఫామ్ మొక్కలను జూపాక రత్నాకర్ వితరణ చేయడం జరిగింది అందులో భాగంగా రాయల్ ఫామ్ మొక్కలను దేవాలయానికి సంబంధించిన మెట్ల మార్గాన రెండు వైపులా నాటడం జరి గింది మరియు పూల మొక్కలను గుడి వెనుక భాగాన నాటడం జరిగింది వాటిని నీటి సరఫరా కోసం డ్రిప్ ఇరిగేషన్ కూడా వేయించడం జరిగింది ఈ కార్యక్రమంలో ప్రధాన అర్చకులు సీతారామచార్యులు , మాజీ సర్పంచ్ గడియల గంగ ప్రసాద్ విడిసి చైర్మన్ బంగ్లా గంగాధర్ వి డి సి సభ్యులు జక్కని ప్రసాద్, జలంధర్, జనార్దన్ రెడ్డి ,సంజీవ్ శ్రీనివాస్ ,సంజీవ్, మహేష్ లు పాల్గొన్నారు

## నేటి ప్రజావాణి కార్యక్రమం రద్దు :: జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్‌ఝ



సిరిసిల్ల, ఫిబ్రవరి23,(తెలంగాణ పత్రిక):రాజన్న సిరిసిల్ల జిల్లా సమీకృత కార్యాలయ సముదాయము (కలెక్టరేట్)లో సోమవారం నాడు (24.02.2024) నిర్వహించే ప్రజావాణి కార్యక్రమాన్ని రద్దు చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్‌ఝ ఆదివారం ఒకప్రకటనలో తెలిపారు.

జిల్లాలోని ప్రజలు వినతులు ఇవ్వడానికి సోమవారం కలెక్టరేట్ కు రావద్దని విజ్ఞప్తి చేశారు. ఈనెల 27న ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ నేపథ్యంలో మరియు మహా శివరాత్రి జాతర సందర్భంలో అధికారులంతా క్షేత్రస్థాయిలో ఎన్నికల, జాతర విధులలో ఉన్నందున ప్రజావాణి రద్దు చేస్తున్నట్లు కలెక్టర్ ఆ ప్రకటనలో తెలిపారు. ఈ విషయాన్ని జిల్లా ప్రజలు గమనించ వలసిందిగా పేర్కొన్నారు.

## ప్రశాంతంగా ముగిసిన గురుకుల ప్రవేశ పరీక్ష

యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) ఫిబ్రవరి 23 : రాజపేట మండల కేంద్రంలోని గురుకుల పాఠశాలలో ఆదివారం నిర్వహించిన వివిధ తరగతుల ప్రవేశ పరీక్ష పీజీ సెట్ -2025 ప్రశాంతంగా ముగిసింది.ప్రవేశ పరీక్ష నిబంధనల ప్రకారం సౌకర్యాల మధ్య విద్యార్థులు ప్రవేశ పరీక్షలో పాల్గొన్నారు.253 విద్యార్థులకు గాను 232 మంది విద్యార్థులు హాజరయ్యారు.ఇందులో బాలురు 158 మంది, బాలికలు 74 మంది హాజరయ్యారు.17 మంది బాలురు నలుగురు బాలికలు గైరహాజరైనట్లు పరీక్షల చీఫ్ సూపర్డెంట్ ఎం.వేణు ప్రసాద్ తెలిపారు.

## మూడు జిల్లాలు.. ఎనిమిది గంటలు



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) ఫిబ్రవరి:-23:పట్టభద్రులనియోజకవర్గ ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సోమవారం మూడు జిల్లాలో పర్యటించనున్నారు. ఆయా జిల్లాల్లో పట్టభద్రులతో ఆయన సమావేశం కానున్నారు. ఉదయం 11గంటలకు హెలీకాప్టర్ ద్వారా బేగంపేట నుంచి బయల్దేరనున్న సీఎం 11.45గంటలకు నిజామాబాద్ కు చేరుకుంటారు. 11.50 నుంచి 1.30గంటల వరకు భూమారెడ్డి కన్వెన్షన్ లో పట్టభద్రులతో నిర్వహించనున్నసమావేశంలో ఆయన పాల్గొంటారు. 1.35 గంటలకు నిజామాబాద్ నుంచి మంచిర్యాలకు బయల్దేరుతారు. మంచిర్యాల, కరీంనగర్ జిల్లాల్లో మీటింగ్ ల అనంతరం 6.45గంటలకు తిరిగి బేగంపేటకు చేరుకుంటారు.

## విద్యార్థులకు ఉచిత భగవద్గీత శ్లోకాల బోధన

యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) ఫిబ్రవరి 23 :రాజపేట మండలం బేగంపేట గ్రామంలో వేణుగోపాల స్వామి వారి ఆలయంలో ప్రతి ఆదివారం పిల్లలకు భగవద్గీత శ్లోకాలను ఉచితంగా బోధించే కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. బేగంపేట తో పాటు పరిసర గ్రామాల విద్యార్థులు కూడా ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని,పిల్లల బంగారు భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలని చెడదీపు సత్యనారాయణ కోరారు. వివరాల కోసం 8247596137 నంబర్ కు ఫోన్ చేయాలని ఆయన కోరారు. భగవద్గీత శ్లోకాల పటణం వల్ల కలిగే ప్రయోజనాలను ఆయన వివరించారు.పిల్లల తల్లిదండ్రులు తమ పిల్లల్ని ఈ కార్యక్రమంలో పాల్గొనే విధంగా ఆసక్తి చూపాలన్నారు.

## ప్రసన్న హరికృష్ణకు మద్దతుగా

# బోయినిపల్లి మండల పట్టభద్రులు

### ప్రసన్న హరికృష్ణ ను గెలిపించాలని పట్టభద్రుల ఇంటింటికి తిరిగి ఓట్ల అభ్యర్థన



బోయినిపల్లి(తెలంగాణ పత్రిక, ఫిబ్రవరి,23):రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినిపల్లి మండల కేంద్రంలో ఎమ్మెల్సీ అభ్యర్థి ప్రసన్న హరికృష్ణ, కోసం పట్టభద్రుల ఇంటి ఇంటికి తిరిగి మొదటి ప్రాధాన్యత ఓటును వేసి గెలిపించాలని కోరడం జరిగింది. ఈ సందర్భంగా జగన్ గౌడ్ మాట్లాడుతూ ఫిబ్రవరి 27 నాడు ఉమ్మడి కరీంనగర్ నిజామాబాద్ మెదక్ అదిలాబాద్ జిల్లాలో జరిగే పట్టబద్రుల ఎన్నికలలో చదువుకున్న ప్రతి పట్టభద్రుడు అలాగే ప్రభుత్వ ఉద్యోగి గాని ప్రసన్న హరికృష్ణకు మొదటి ఓటు వేసి గెలిపించాలని కోరుతూ ప్రసన్న హరికృష్ణ బడుగు బలహీన వర్గాల నుంచి వచ్చి చాలా చిన్న స్థాయి నుండి గవర్నమెంట్ కాలేజీ స్కూళ్లలో చదువుకొని ఎన్నో కష్టాలను ఎదుర్కొని ఈ స్థాయికి వచ్చారు ఆయనకు విద్యార్థుల కష్టాల గురించి గానీ నిరుద్యోగుల సమస్యల గురించి గానీ తెలిసినవాడు పట్టభద్రుల సమస్యలపై పూర్తి అవగాహన ఉన్న వ్యక్తి అలాగే ఒకప్పుడు తెలంగాణ ఉద్యమంలో కేసీఆర్ ఎలాగైతే తెలంగాణ నినాదం పడిపోయిందన్నప్పుడు తెలంగాణ నినాదాన్ని మళ్ళీ నిలబెట్టడం కోసం కరీంనగర్ ఎంపీగా రాజీనామా చేసి తెలంగాణ ఉద్యమం బలంగా ఉందని నిరూపించాడు భవిష్యత్తులో బీసీ ఉద్యమం తెలంగాణలో కరీంనగర్ గడ్డ వేదికగా కాబోతోందని భవిష్యత్తులో బీసీలు, బీసీ నినాదం ఎంత బలంగా ఉందో ఇప్పుడు ప్రసన్న హరికృష్ణ విజయంతో చూపెట్టబోతున్నాం అని ఈ విజయం అనేది యావత్తు తెలంగాణ ప్రజలకు ఒక దిక్సూచిగా మారబోతుందని అన్నారు ఉదాహరణకు ప్రతి గ్రామంలో హనుమంతుని గుడి లేని గ్రామం ఎలాగైతే ఉండదో అలాగే ప్రసన్న హరికృష్ణకు విద్యార్థులు గాని ఉద్యోగులలో గాని అభిమానం లేని పల్లెలు కూడా ఉండవని నిరూపించబోతున్నాం అని చెప్పడం జరిగింది. దయచేసి ప్రతి పట్టభద్రుడు గాని ప్రభుత్వ ఉద్యోగాన్ని ప్రసన్నకు మద్దతు తెలిపి అధిక విజయాన్ని అందించగలరని కోరుతున్నాం. పెరుక మహేష్ మాట్లాడుతూ ఉమ్మడి కరీంనగర్ ఆదిలాబాద్ మెదక్ నిజామాబాద్ జిల్లాలో ఎమ్మెల్సీ పట్టభద్రుల ఎన్నికల కోసం బోయినిపల్లి ముద్దుబిడ్డ అయిన ప్రసన్న హరికృష్ణ, కోసం బోయినిపల్లి మండలం నుండి సంపూర్ణ మద్దతు ఇస్తూ మండల కేంద్రంలో పట్టభద్రుల ఇంటి ఇంటికి తిరిగి ప్రసన్న హరికృష్ణకు మొదటి ఓటు వేయాలని కోరడం జరిగింది అలాగే ఈరోజు సాయంత్రం కరీంనగర్ లోని మహాత్మ జ్యోతిబాపూలే గ్రౌండ్లో జరిగే సింహ గర్జన సభకు బోయినిపల్లి మండలం నుండి ప్రతి ఒక్క పట్టభద్రులు తరలివచ్చి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని అలాగే ప్రసన్న హరికృష్ణకు మొదటి ప్రాధాన్యత ఓటును వేసి అధిక మెజారిటీతో గెలిపించాలని కోరడం జరిగింది. ఈ కార్యక్రమం లో పెరిక మహేష్, జగన్, శ్రీధర్, భాను, అనిల్,ప్రేమ్, పెంచల మహేష్, ఆదిత్య, రాకేష్,బాలు, పాల్గొన్నారు

## గురుకుల పరీక్ష కేంద్రాన్ని సందర్శించిన సబ్ కలెక్టర్



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) ఫిబ్రవరి:–23: బోధన్ పట్టణంలోనిమైనా రిటీ రెసిడెన్షియల్ స్కూల్లో నిర్వహించిన గురుకుల ప్రవేశ పరీక్ష కేంద్రాన్ని సబ్ కలెక్టర్ వికాస్ మహతో పరిశీలించారు. ఐదు నుంచి తొమ్మిదో తరగతి వరకు గురుకులాల ప్రవేశం కోసం నిర్వహిస్తున్న పరీక్ష కేంద్రాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా సిబ్బందికి సూచనలు చేశారు.

## ఎస్సైని ఢీకొన్న కేసులో కారు స్వాధీనం




నిజామాబాద్ జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) ఫిబ్రవరి:–23:నగరం లోఅర్ధరాత్రి పెట్రోలింగ్ నిర్వహిస్తున్న 4వ టౌన్ ఎస్సై ఉదయ్ కుమార్ ఢీకొట్టిన ఘటనలో కారును పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. వివరాల్లోకి వెళ్తే..ఇటీవల నగరంలో డ్రంకన్ అండ్ డ్రైవ్ తనిఖీలు చేస్తున్న సమయంలో బాబన్సాబ్ పహాడ్‌కు చెందిన ఇద్దరు యువకులు ఎస్సైని ఢీకొట్టి పరారయ్యారు. సీసీ ఫుటేజీ కారణంగా పోలీసులు విచారణ చేసి కారును స్వాధీనం చేసుకున్నారు. అనుమానితులిద్దరూ పరారీలో ఉన్నట్లు సమాచారం.

## చలివేంద్రాన్ని ప్రారంభించిన టీజీఐడిసి మాజీ చైర్మన్ మొహమ్మద్ తన్వీర్



జహీరాబాద్ తెలంగాణ పత్రిక ప్రతినిధి (ఫిబ్రవరి 23)జహీరాబాద్ నియోజకవర్గం కోహిర్ మండల్ చింతల్ ఘట్ ఎక్స్ రోడ్లో టిప్పు సుల్తాన్ సోషల్ సర్వీస్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన చలివేంద్రం ముఖ్యఅతిథిగా పాల్గొని టీజీఐడిసి మాజీ చైర్మన్ మొహమ్మద్ తన్వీర్ గారు రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు అనంతరం టీజీఐడిసి మాజీ చైర్మన్ మొహమ్మద్ తన్వీర్ మాట్లాడుతూ ఎండాకాలం ఎండ తీవ్రతను దృష్టిలో ఉంచుకొని చలివేంద్రం ఏర్పాటు చేయడంతో వారికి అభినందించారు

## వివాహ వేడుక లో పాల్గొన్న టీజీఐడిసి మాజీ చైర్మన్ మొహమ్మద్ తన్వీర్



జహీరాబాద్ తెలంగాణ పత్రిక ప్రతినిధి(ఫిబ్రవరి 23)జహీరాబాద్ పట్టణంలోని బసవ కళ్యాణ మండపంలో హౌసింగ్ బోర్డ్ కు చెందిన కృష్ణారావు గారి కుమారుని వివాహ వేడుకలో పాల్గొని అక్షింతలు వేసి నూతన వధూవరులకు శుభాకాంక్షలు తెలిపిన టీజీఐడిసి మాజీ చైర్మన్ మొహమ్మద్ తన్వీర్ వారితోపాటు సంగారెడ్డి జిల్లా యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు గోవర్ధన్ రెడ్డి బిజీ సందీప్ బాల్ రెడ్డి మోయిన్ నవీద్ ఆమెన్ రామ్ రెడ్డి ఆర్య రఘు తదితరులు ఉన్నారు

## దుర్గాదేవి విగ్రహ ప్రతిష్టాపన ఉత్సవాలు ప్రారంభం

కథలాపూర్ తెలంగాణ పత్రిక ఫిబ్రవరి 22:కథలాపూర్ మండలం భూషణరావుపేట్ లో దుర్గాదేవి విగ్రహ ప్రతిష్టాపన ఉత్సవాలు శనివారం ప్రారంభమయ్యాయి ప్రతిష్టించే విగ్రహాలను గ్రామస్తులు ఊరేగించారు సాయంత్రం వేళ దేవాలయం ఆవరణలో మహిళలు కుంకుమ పూజలు చేశారు ఆదివారం వేకువ జామున దుర్గాదేవి విగ్రహాన్ని ప్రతిష్టిస్తామని అర్చకులు పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో కార్యనిర్వాహకులు మా అభివృద్ధి కమిటీ సభ్యులు ప్రజలు పాల్గొన్నారు



## స్లీపర్స్ అండ్ స్కావెంజర్స్

# సమస్యలను వెంటనే పరిష్కరించాలి

### జిల్లా కన్వీనర్ మీసం లక్ష్మణ్ యాదవ్



గంభీరావుపేట తెలంగాణ పత్రిక ఫిబ్రవరి 23 రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండల ప్రభుత్వ పాఠశాల స్లీపర్స్ అండ్ స్కావెంజర్స్ సమావేశం ఆదివారం రోజున స్థానిక కమ్యూనిటీ హాల్లో నిర్వహించారు ఈ సమావేశానికి జిల్లా కన్వీనర్ మీసం లక్ష్మణ్ యాదవ్ హాజరై కార్మికుల ఉద్దేశించి స్వీపర్ సైన్స్ స్కావెంజర్స్ కు 7 నెలల నుండి జీతాలు రాలేదు వెంటనే జీతాలు చెల్లించాలని అప్పులు చేసి కుటుంబాన్ని పోషించుకోవాల్సిన పరిస్థితి వచ్చిందని రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ప్రభుత్వ పాఠశాలలో శుభ్రంగా ఉండాలని స్వీపర్సు అండ్ స్కావెంజర్స్ వేతనాలు రాకున్నా ఇబ్బంది పడుతూ పనులు చేశారు కలెక్టర్ కార్యాలయం ముందు రెండుసార్లు ధర్నా నిర్వహించి కలెక్టర్ డిఓ లకు కార్మికుల సమస్యల పైనవినతి పత్రం ఇవ్వడం జరిగింది అయినప్పటికీ మా సమస్య పరిష్కారం కావడం లేదు ఇప్పటికైనా మా సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వం కృషి చేయాలని లేనియెడల రాష్ట్ర వ్యాప్తంగా విధులను బంద్ చేసి సమ్మెకైనా వెళ్తామని శ్రమ దోపిడీకి గురవుతున్నామే తప్ప కనీస వేతనాలు అమలుకావడం లేదని రేవంత్ రెడ్డి ప్రభుత్వం విద్యార్థుల సంఖ్యను బట్టి జీతాలు కాకుండా ప్రతి ఒక్క కార్మికురాలికి నెలకు 15 వేల రూపాయలు ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాం ప్రభుత్వ పాఠశాలలో శుభ్రపరుస్తున్న క్రమంలో ఎంతో మందికి చేలు కాళ్లు విరుగుతున్నాయి ఎలాంటి నష్టపరిహారం ఇవ్వడం లేదు స్వీపర్స్ అండ్ స్కావెంజర్స్ ను నాలుగో తరగతి ఉద్యోగులకు గుర్తించాలని గుర్తింపు కార్డులు ఇవ్వాలని ప్రమాదబీమాసౌకర్యం కల్పించాలని 60 సంవత్సరాల పైబడిన కార్మికులకు నెలకు5000 రూపాయల పెన్షన్ తోపాటు రిటైర్డ్ బెనిఫిట్ రెండు లక్షలు ఇవ్వాలని డ్రెస్ కోడ్ అమలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు మా యొక్క సమస్యలు ప్రభుత్వం పరిష్కరించకపోతే బడులుబంద్ చేసి సమ్మెకు వెళ్తామని హెచ్చరిస్తున్నాం బడులు శుభ్రంగా ఉండడానికి కారణం స్వీపర్స్ అండ్ స్కావెంజర్స్ లను ప్రభుత్వం గుర్తిం చడం లేదని అమ్మ ఆదర్శ కమిటీలను రద్దు చేయాలని నేరుగా కార్మికుల ఖాతాలోనే జీతాలు వేయాలని పని భద్రత కల్పించాలని కోరారు ఈ కార్యక్రమంలో సునీత దేవయ్య లచ్చవ్వ వనిత వెంకటేష్ దేవయ్య మల్లయ్య రజిత లత నర్సవ్వ రాజేశ్వరి కొమరవ్వ మల్లవ్వ తదితరులు పాల్గొన్నారు


## నేడు జరుగబోయే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సభను విజయవంతం చేయాలనీ కరీంనగర్ డీసీసీ ఆఫీస్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు గారితో కలిసి పాల్గొన్న తెలంగాణ రాష్ట్ర సెట్విన్ కార్పొరేషన్ చైర్మన్ యన్ గిరిధర్ రెడ్డి



జహీరాబాద్ తెలంగాణ పత్రిక ప్రతినిధి (ఫిబ్రవరి 23):ఉమ్మడి మెదక్ –నిజామాబాద్ – ఆదిలాబాద్ – కరీంనగర్ పట్టభద్రుల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్సీ అభ్యర్థి వూట్కూరి నరేందరరెడ్డి ( ఆల్ఫో ర్స్ ) గారి గెలుపే లక్ష్యంగా మరియు 24 వ తేదీన జరుగబోయే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సభను విజయవంతం చేయాలనీ డీసీసీ ఆఫీస్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు గారు తెలంగాణ రాష్ట్ర సెట్విన్ కార్పొరేషన్ చైర్మన్ యన్ గిరిధర్ రెడ్డి మరియు ధర్మపురి శాసనసభ్యులు (విప్) అడ్లూరి లక్ష్మన్ కుమార్ మరియు మనోకొండూర్ శాసనసభ్యులు కవ్వంపల్లి సత్యనారాయణ చొప్పదండి శాసనసభ్యులు డాక్టర్ శ్రీ మేడిపల్లి సత్యం గారు పాల్గొన్నారు

## పలు వివాహ శుభకార్యాలలో పాల్గొన్న

# జహీరాబాద్ శాసనసభ్యులు మాణిక్ రావు



జహీరాబాద్ తెలంగాణ పత్రిక ప్రతినిధి (ఫిబ్రవరి 23)జహీరాబాద్ నియోజకవర్గం లో జరిగిన పలు వివాహ శుభకార్యాలలో పాల్గొన్న జహీరాబాద్ శాసనసభ్యులు కోనింటీ మాణిక్ రావు ఉమ్మడి మెదక్ జిల్లా డిసిఎంఎస్ చైర్మన్ శివకుమార్ ఆత్మ చైర్మన్ పెంటా రెడ్డిజహీరాబాద్ మండల పార్టీ అధ్యక్షులు తట్టు నారాయణ మోగుడంపల్లి మండల పార్టీ అధ్యక్షులు సంజీవ్ రెడ్డి ఝరసంఘం మండల పార్టీ అధ్యక్షులు వెంకటేశం పాక్స్ చైర్మన్ మచ్చెందర్న్యాల్కల్ మాజి మండల పార్టీ అధ్యక్షులు నర్సింహ రెడ్డి మాజి కేతకీ సంగమేశ్వర స్వామి ఆలయ చైర్మన్ నర్సింహ గౌడ్ రేషన్ డీలర్ అధ్యక్షులు విజేందర్ రెడ్డిహాజరైన మాజి సర్పంచ్ లు ఎంపీటీసీ లు నాయకులు కార్యకర్తలు తదితరులు

## పలు శుభకార్యాలలో పాల్గొన్న ఎమ్మెల్యే జారె, రాష్ట్ర ఐడీసీ చైర్మన్ మువ్వా



తెలంగాణ పత్రిక గ్రామపేట ఫిబ్రవరి 23 దమ్మపేట మండలంలో పర్యటించిన ఎమ్మెల్యే జారె ఆదినారాయణ గుండెపట్వారిగూడెం గ్రామంలో గుండె రామచంద్రరావు–సత్యావతి దంపతుల కుమారుడి వివాహ వేడుక,గ్రగుంపు గ్రామంలో తాటి వెంకటేశ్వర్లు – తిరుపతమ్మ దంపతుల కుమార్తె వివాహ వేడుకలలో పాల్గొని నూతన దంపతులను ఆశీర్వదించి వివాహ శుభాకాంక్షలు తెలిపారు. టీఎం గుంపులో మడివి నాగేంద్రరావు – వెంకటలక్ష్మి దంపతుల కుమార్తె ఓణీల వేడుకకు హాజరై అక్షింతలు వేసి చిన్నారిని దీవించారు. నాయుడుపేట గ్రామంలో యలమంచి రంగారావు – శివకుమారి దంపతుల మనవరాలు అన్నప్రాసన వేడుకకు తెలంగాణ రాష్ట్ర ఐడిసి చైర్మన్ మువ్వా విజయ్ బాబు తో పాల్గొని చిన్నారిని దీవిం చారు..మొద్దులగూడెం గ్రామంలో జల్లిపల్లి వెంకటసత్యనారాయణ – కవిత దంపతుల కుమార్తె వివాహ వేడుక, ముష్టిబండ గ్రామంలో ముస్లిం సహోదరి షాదీ ముబారక్ వేడుకలకు హాజరై నూతన వధూవరులకు దీవెనలు అందించారు అధికార పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## ఆస్తికోసం అన్నను కొట్టి చంపిన చెల్లెళ్ళు



ఫిబ్రవరి23(తెలంగాణ పత్రిక) జగిత్యాల పట్టణం :జగిత్యాలలో దారుణమైన ఘటనపోచమ్మ వాడ లో జరిగింది.ఆస్తి కోసం స్వంత చెల్లెళ్ళు అన్ననుకర్రలతో దాడి చేసికొట్టి చంపారు.పోచమ్మ వాడ కి చెందిన జంగిలి.శ్రీనివాస్ ను చెల్లెళ్ళు శారద వరలక్మి అత్యంత దారుణంగా చంపారు.స్థానికులు ప్రభుత్వ ఆసుపత్రి కి తీసుకెళ్లగా చికిత్స పొందుతూ మరణించాడు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## సీఎం సభ ఏర్పాట్లను పార్టీ నేతలతో కలిసి పరిశీలించిన కవ్వంపల్లి



కరీంనగర్ తెలంగాణ పత్రిక ఫిబ్రవరి 23:రాష్ట్ర ముఖ్యమంత్రిఎనుముల రేవంత్ రెడ్డి కరీంనగర్ లో పాల్గొననున్న పట్టభద్రుల ఎమ్మెల్సీ ప్రచార సభ ఏర్పాట్లను కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు, మానకొండూర్ శాసనసభ్యులు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ ఆదివారం పరిశీలించారు. చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం, సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ సత్తు మల్లేశం, మాజీ ఎమ్మెల్యే ఆరెపల్లి మోహన్ తదితర నాయకులతో కలిసి సీఎం సభ జరిగే ఎస్సారార్ కళాశాల మైదానానికి వెళ్లి సభ ఏర్పాట్లను పరిశీలించారు. అంతేకాకుండా ఏర్పాట్లపై తగు సూచనలు చేశారు. సభావేదిక, వేదికపై ఆశీనులయ్యే అతిథులకు ఆసనాల ఏర్పాటు, సభకు విచ్చేసే పట్టభద్రులు, పార్టీ శ్రేణులు, ప్రజలు ఎలాంటి అసౌకర్యానికి గురికాకుండా కుర్చీలు, మంచినీరు వంటి సదుపాయాలు కల్పించాలని డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ సూచించారు. ముఖ్యంగా ముఖ్యమంత్రి ప్రసంగాన్ని అందరూ ఆసాంతం వినేలా మొరాయింపులు లేని మంచి మైక్ సెట్లు ఏర్పాట్లు చేయాలని ఆయన సిబ్బందిని ఆదేశించారు.

## కరెంటు ఇస్తారా... హైదరాబాద్ కు వలస పోవాలా?

### అంటున్న ఎంచగూడ రైతు సంగే అశోక్




ఎద్ద గూడూరు/ కొత్తగూడ/ గంగారం:– ఫిబ్రవరి 23. (తెలంగాణ పత్రిక ప్రతినిధి):– మహబూబాబాద్ జిల్లా, కొత్తగూడ మండలంలోని ఎంచగూడ గ్రామానికి చెందిన, రైతులకు సరిపడా కరెంటు ప్రభుత్వం ఇవ్వటం లేదంటు సాదిరెడ్డిపల్లి విద్యుత్ సబ్ స్టేషన్ ఎదుట ఆందోళన చేశారు. సంగే అశోక్ అనే రైతు నాలుగు ఎకరాల వరి సాగు చేస్తుండగా, వచ్చిరాని విద్యుత్ వల్ల తన పొలానికి నీరు అంగియలేక పోతున్నానని, రెండు మూడు గంటల విద్యుత్తు మాత్రమే ఇస్తూ, మా పొలాలు అన్ని ఎండ కొడుతున్నారు అని ఆవేదన వ్యక్తం చేస్తున్నాడు. కరెంటు ఇవ్వకపోతే మా పొలాలు ఎండిపోతాయి. అలాంటి పరిస్థితి వస్తే హైదరాబాద్ కు వలస వెళ్లి పోతాను అంటూ తనగోడు వెళ్లబుచ్చుకుంతున్నాడు. నాలాంటి రైతులు మరింతోమంది ఆవేదన చెందుతున్నారని, ఇప్పటికైనా ప్రభుత్వం తక్షణమే స్పందించి, రైతుల పంటలను ఎండిపోకుండా, నాణ్యమైన కరెంటును అందించే విధంగా చర్యలు చేపట్టాలని, సంగే అశోక్ అనే రైతు ప్రభుత్వ ఎలక్ట్రిసిటీ ఉన్నత అధికారులు కోరారు.

## గంభీరావుపేటలో ముత్యాల పోచమ్మ గుట్ట పోచమ్మలకు సలి బోనాలు



గంభీరావుపేట తెలంగాణ పత్రిక ఫిబ్రవరి 23: రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండల కేంద్రంలోని దోసెలగూడెం బరిగలగూడెం కాల నీవాసులు ముత్యాల పోచమ్మ గుట్ట పోచమ్మ లకు ఆదివారం రోజున ఉదయం సలి బోనాలు తీశారు ముత్యాల పోచమ్మకు దోసలగూడం కాలనీకి చెందిన కుల బాంధవులు పెద్ద ఎత్తున తరలివచ్చి అమ్మవారికి సలి బోనం తీశారు గుట్ట పోచమ్మకు బరిగలగూడెం కలనిలోని రెండు సంఘాల సభ్యుల కుటుంబాలు అమ్మవారికి పెద్ద ఎత్తున సలి బోనాలు తీశారు ఈ సలి బోనాల సందర్భంగా ఆలయ కమిటి సభ్యులు రెండు సంఘుల సభ్యులతో కలసి మహా అన్నప్రసాద కార్యక్రమం నిర్వహించారు ఈ అన్న మహా అన్నప్రసాద కార్యక్రమానికి స్థానికులతో పాటు ప్రజలు పెద్ద అధిక సంఖ్యలో పాల్గొన్నారు వచ్చిన వారికి బరిగేలగూడెం రెండు సంఘాల కుల బంధువులు మంచి రుచికరమైన అన్నప్రసాద భోజనాన్ని అందించారు

## సంగారెడ్డి జిల్లా గ్రంథాలయ చైర్మన్ గోల్ల అంజయ్య సోదరుడి కూతురు వివాహ వేడుకకు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన మంత్రి దామోదర్ రాజనర్సింహ,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు డా సిద్దం ఉజ్వల్ రెడ్డి



జహీరాబాద్ తెలంగాణ పత్రిక ప్రతినిధి(ఫిబ్రవరి 23):జహీరాబాద్ పట్టణంలోని పస్తాపూర్ ఎస్ వి కన్వెన్షన్ లో జరిగిన సంగారెడ్డి జిల్లా గ్రంథాలయ చైర్మన్ గోల్ల అంజయ్య గారి సోదరుడి కూతురు వివాహ వేడుకకు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపిన రాష్ట్ర వైద్య,ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు డా సిద్దం ఉజ్వల్ రెడ్డి మాజీ చైర్మన్ మహ్మద్ తన్వీర్ వారితో పాటు సిడిసి చైర్మన్ ముబీన్ నియోజకవర్గ ఆయా మండలాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు హన్మంత్ రావు పాటిల్ పి నర్సింహారెడ్డి రాంలింగా రెడ్డి మాజీ యం పి పిలు మాజీ జెడ్పీటీసీ లు మాజీ కౌన్సిలర్లు మాజీసర్పంచ్ లు మరియు యూత్ కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు

## హైదరాబాద్ యూత్ డిక్లరేషన్
# హామీల అమలు ఎక్కడ ..అర్బన్ ఎమ్మెల్యే



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) ఫిబ్రవరి:-23 నిజామాబాద్ ఉమ్మడి నిజామాబాదు, కరీంనగర్, ఆదిలాబాద్, మెదక్ పట్టభద్రుల మరియు టీచర్ ఎమ్మెల్సి ఎన్నికల సందర్భంగా నగరంలో ఓల్డ్ కలెక్టర్ మైదానం మరియు అమరవీరుల పార్క్ లో బిజెపి బలపరిచిన అభ్యర్థుల తరుపున అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ ప్రచారం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతు తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ఎందరో వీరులు ఆత్మబలిధానం చేసు కుంటే వారి త్యాగాలను, ఆశయాలను తుంగలో తొక్కిన బీఆర్ఎస్ ను బొంద పెడితే అదే తోవలో పోతున్న కాంగ్రెస్ ప్రభుత్వనికి కూడ మేధా వులు, విద్యావంతులు ఓటుతో తగిన బుద్ధి చెప్పాలన్నారు. హైదరాబాద్ భాగ్యలక్ష్మి అమ్మవారి సాక్షిగా కాంగ్రెస్ ప్రకటించిన యూత్ డిక్లరేషన్ హామీలు ఎన్ని అమలు చేసారో ముఖ్యమంత్రి రేవంత్ సమాధానం చెప్పాలన్నారు. కాంగ్రెస్ ప్రకటించిన గ్యారంటీలు, హామీలలో అమరవీరుల కుటుంబాలకు 25 వేలు , యువతకు ఏడాది కాలంలో రెండు లక్షల ఉద్యోగాలు, నిరుద్యోగులకు 4వేల భృతి, డిగ్రీ పూర్తి చేసిన విద్యార్థులకు 15వేలు,18 సంవత్సరాలు నిండిన యువతులకు ఎలక్ట్రికల్ స్కూటీ, విద్య భరోసా ఇవన్నీ ఉత్తుత్తిహామీలేనా అనప్రశ్నించారు. ప్రభుత్వ ఉద్యోగుల రిటైర్మెంట్ బెనిఫిట్స్ ఇవ్వలేక వారి పదవి కాలాన్ని పెంచి వారి నేత్తిమీద భారం మోపుతూ మరో పక్క నిరుద్యోగత పెంచిన బీఆర్ఎస్ తోవాలోనే కాంగ్రెస్ నడుస్తుందన్నారు . 317 జీవోకు వ్యతిరేకంగా బిజెపి పోరాడి లాఠీ దెబ్బలు తిని, జైళ్లకు పోయిన సందర్బన్ని గుర్తు చేసారు. మండలిలో నిరుద్యోగుల తరుపున, టీచర్ల సమస్యల తరుపున ప్రశ్నించే గొంతుకలు కావాలి కానీ గులాంగిరి చేసే గొంతుకలు కాదాన్నారు. నిరుద్యోగ యువత, టీచర్స్ పక్షాన పోరాడే బిజెపి పార్టీ బలపరిచిన అభ్యర్థులు అంజిరెడ్డికి, మల్క కొమురయ్య కి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించగలని విజ్ఞప్తి చేసారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు, కార్యకర్తలు, వాకర్స్ అసోసియేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## నవ సమాజ నిర్మాణమే స్వేరోల లక్ష్యం.
# ములుగు జిల్లా స్వేరో నూతన కమిటీ ఎన్నిక



ఏటూరునాగారం(ములుగు) ఫిబ్రవరి23 తెలంగాణ పత్రిక ములుగు జిల్లా స్టాపర్: నవ సమాజ నిర్మాణమే స్వరూప లక్ష్యంగా ముందుకు పోవాలని స్వేరో ప్రజా సేవా కార్యక్రమాలు కావాలని స్వేరో రాష్ట్ర ఉపాధ్యక్షురాలు అమ్మఒడి సుభద్ర శ్యామల అన్నారు. ములుగు జిల్లా ములుగు మండలం పరిధిలోని పల్లి గ్రామంలో స్వేరోస్ ములుగు జిల్లా నూతన కమిటీ సమావేశం ముఖ్య అతిథులుగా హాజరైన స్వేరో రాష్ట్ర ఉపాధ్యక్షురాలు అమ్మ ఒడి సుభద్ర శ్యామల మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల పేద మైనారిటీ అగ్రవర్ణ పేదల కోసం కులమతాలకు అతీతంగా పార్టీలకతీతంగా స్వేరో ధర్మ ఆచార ప్రకారం స్వేరోయిజం నూతన నవ సమాజ నిర్మాణానికి డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ స్వేరోస్ ఫౌండర్ చైర్మన్ ఆశయాలను స్వేరో ధర్మ ఆచారాలను గ్రామ గ్రామ నిర్మాణానికి జిల్లా కమిటీ నిర్మాణం చేయడం జరిగిందని స్వేరో రాష్ట్ర ఉపాధ్యక్షురాలు అమ్మఒడి సుభద్ర శ్యామల అన్నారు. స్వేరో ఎస్డీసి ఇన్చార్జ బొట్ల ప్రశాంత్ మాట్లాడుతూ ముందుకు సాగుతుందని భావితరాలకు బంగారు భవిష్యత్తును అందించేందుకు గ్రామాలలో నిరుద్యోగ వ్యవస్థ మాకు ఎందుకు బాల్యం నుండి అక్షరాల ద్వారానే ఈ అజ్ఞానం తొలగిపోతుందని అన్నారు స్వేరో రాష్ట్ర ఈసీ నెంబర్ మారేపల్లి మనోజ్ మాట్లాడుతూ ఉన్నత విద్యా విధానం బానిసత్వాలను బంధాలను భావితరాలకు బంగారు భవిష్యత్ ఇవ్వడమే స్వేరోల లక్ష్యమని స్వేరోస్ ఎవరెస్ట్ శిఖరాన్ని కూడా అత్యంత చిన్నదిగా భావించి ఎదుగుతారని ప్రతి ఒక్క స్వేరో చాలా సమాజం వైపు పయనించాలని ప్రతి ఇంటిలో స్వేరో లక్ష్యమని అన్నారు స్వేరో ఉమ్మడి జిల్లా ఇన్చార్జ్ శనిగరపు శ్రీనివాస్ మాట్లాడుతూ హేరోయిజం నలుమూల వ్యాపించి అక్షరం ద్వారానే ఈ సమాజాన్ని నిర్మిస్తామని అన్నారు అనంతరం స్వేరో నూతన కమిటీ ఇంచార్జ్ అమ్మఒడి సుభద్ర శ్యామల స్వేరో ప్రకటించారు. స్వేరో ములుగు జిల్లా కమిటీలి అధ్యక్షురాలు:- వీరబోయిన విజయలక్ష్మి ముదిరాజ్ ,ఉపాధ్యక్షులు, ఎండి పాషఉపాధ్యక్షురాలు పోరిక రజిత,ప్రధాన కార్యదర్శి ఎం పెల్లి రాజు,కోశాధికారి పోరిక బాలాజీ,అధికార ప్రతినిధి డాంగిసురేందర్ నాయక్,ఆర్గనైజింగ్ కార్యదర్శి కావేరి రజినీకాంత్,సహాయ కార్యదర్శి నేరెళ్ల శ్రీకాంత్, సహాయ కార్యదర్శి అన్నారపు కిషన్ లను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమానికి సహకరించిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా కృతజ్ఞత జై భీమ్ ,అమ్మఒడి సుభద్ర శ్యామల,రాష్ట్ర ఉపాధ్యక్షురాలు స్వేరో నెట్వర్క్ తెలంగాణ రాష్ట్రం.

## యాదాద్రి ఆలయ స్వర్ణ విమాన గోపురాన్ని
# ఆవిష్కరించిన సీఎం రేవంత్



యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) ఫిబ్రవరి 23: తెలంగాణలో అతిపెద్ద ఆలయంగా ప్రసిద్ధి చెందిన యాదగిరి గుట్ట శ్రీ లక్ష్మీనరసింహస్వామి స్వర్ణ విమాన గోపురాన్ని సీఎం రేవంత్ రెడ్డి దంపతులు ఆవిష్కరించారు. వానమామలై మఠం 31వ పిఠాధిపతి రామానుజ జీయర్ స్వామి ప్రత్యక్ష పర్యవేక్షణలో మహాకుంభాభిషేక సంప్రోక్షణల మధ్య ఆవిష్కరణ కార్యక్రమం జరిగింది. ఉదయం 11: 36 గంటలకు మూల నక్షత్రయుక్త వృషభ లగ్న పుష్కరాంశ సుముహూర్తాన పంచకుండాత్మక నృసింహ మహాయాగం నిర్వహించి స్వర్ణ విమాన గోపుర ప్రతిష్టాపన మహొత్సవాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దంపతుల చేతుల మీదుగా ఆవిష్కరించారు. సీఎం రేవంత్ రెడ్డి యాదగిరిగుట్ట లక్ష్మీనరసింహ స్వామి వారి స్వర్ణ దివ్య విమాన గోపురాన్ని స్వామి వారికి అంకితం చేశారు. దేశంలోనే అత్యంత ఎత్తయిన స్వర్ణ విమాన గోపురంగా రికార్డులకెక్కింది. గోపురం మహాసంప్రోక్షణకు 40 జీవనదుల జలాలతో అభిషేకించి సంప్రోక్షణ చేశారు. అనంతరం స్వర్ణ విమాన గోపుర ఆవిష్కరణ క్రతువును వైదిక బృందం వేద మంత్రాలతో శాస్త్రోక్తంగా నిర్వహించింది. అనంతరం గర్భగుడిలో సీఎం రేవంత్ దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. వేద పండితులు వారికి స్వామివారి తీర్థప్రసాదాలు అందజేసి వేదాశీర్వాదం ఇచ్చారు.. ముఖ్యమంత్రి వెంట ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి,ఎమ్మెల్యేలు బీర్ల ఐలయ్య, కుంభం అనిల్ కుమార్ రెడ్డి తదితరులు ఉన్నారు.





## పట్టభద్రులు , టీచర్స్ తో పెట్టుకున్న
# ఏ ప్రభుత్వం మనుగుడ సాధించలేదు...

**- మైనార్టీ గ్రాడ్యుయేట్స్ , టీచర్స్ కాంగ్రెస్ కు ఓటు వేసే పరిస్థితి లేదు... - కాంగ్రెస్ సర్కార్ మైనార్టీలను చిన్నచూపు చూస్తుంది... - మైనార్టీ పట్టభద్రులు , టీచర్స్ బిజెపి వైపు చూస్తున్నారు... - బిజెపి మైనార్టీ మోర్చ రాష్ట్ర అధ్యక్షుడు అఫ్సర్ పాషా**




కరీంనగర్ తెలంగాణ పత్రిక ఫిబ్రవరి 23 : జరగబోయే ఎమ్మెల్సీ ఎన్నికల్లో మైనార్టీ పట్టభద్రులు , టీచర్స్ కాంగ్రెస్ కు ఓటు వేసే పరిస్థితి లేదని , మైనార్టీలను చిన్న చూపు చూస్తున్న కాంగ్రెస్ సర్కార్ కు ఈ ఎన్నికల్లో మైనార్టీ పట్టభద్రులు, టీచర్స్ తగిన గుణపాఠం చెప్పడానికి సిద్ధంగా ఉన్నారని బిజెపి మైనార్టీ మోర్చ రాష్ట్ర అధ్యక్షులు అఫ్సర్ పాషా తెలిపారు. ఆదివారం బిజెపి జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో అఫ్సర్ పాషా మాట్లాడుతూ పట్టభద్రులు , టీచర్స్ తో పెట్టుకున్న ఏ ప్రభుత్వం మనవడ సాధించలేదన్నారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం పట్టభద్రుల , టీచర్స్ పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించిందని అందుకే ఆ ప్రభుత్వానికి తగిన గుణపాఠం చెప్పారని, నేడు ఎన్నికల్లో పోటీ చేసే పరిస్థితిని కొని తెచ్చుకుందన్నారు. ప్రస్తుతం అధికారంలో ఉన్న కాంగ్రెస్ పట్టభద్రుల , టీచర్స్ సమస్యల పట్ల నిర్లక్ష్య ధోరణితో వ్యవహరిస్తుందన్నారు. ముఖ్యంగా ప్రభుత్వం ఏర్పడి 14 నెలలు గడిచినా నేటికీ జాబ్ క్యాలెండర్ విడుదల చేయలేదని విమర్శించారు. కాంగ్రెస్ అభ్యర్థి నరేందర్ రెడ్డి విద్య వ్యాపారి అని , నిరుద్యోగుల సమస్యల కోసం ఏనాడు ఆయన మాట్లాడింది , కొట్లాడింది లేదని ఘాటుగా విమర్శించారు. అడ్డగోలు హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ అన్ని వర్గాల ప్రజలను మోసం చేసిందని , అందుకే పట్టభద్రులు, టీచర్స్ తమ ఓటుతో ప్రభుత్వానికి గుణపాఠం చెప్పాలన్నారు. పాలన చేతకాకుండా మొద్దు నిద్ర లో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వాన్ని మేల్కొనే విధంగా చేయాల్సిన బాధ్యత టీచర్స్, పట్టభద్రులపైనే ఉందన్నారు. ప్రధానంగా రిటైర్మెంట్ అయిన ఉద్యోగి బెనిఫిట్స్ ఇవ్వలేని దుస్థితిలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉన్నందుకు సిగ్గుపడాలన్నారు. అందుకే కాంగ్రెస్ టీచర్స్ ఎమ్మెల్సీ అభ్యర్థిని కూడా నిలబెట్టే లేకపోయిందని ఎద్దేవా చేశారు. కమిషన్ల ప్రభుత్వం రాష్ట్రంలో రాజ్యమేలుతుందని, ప్రజా భవన్ వేదికగా ఈ తంతు జరుగుతుందన్నారు. మైనార్టీలు గుడ్డిగా కాంగ్రెస్ కు ఓటు వేసే రోజులు పోయాయన్నారు. మైనార్టీల అభివృద్ధి బిజెపి తోనే సాధ్యమని, మైనార్టీలకు మోడీ ప్రభుత్వం పెద్ద పీట వేస్తుందన్నారు. బిజెపి ఎమ్మెల్సీ అభ్యర్థులు అంజిరెడ్డి , మల్క కొమురయ్య లకు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని ఆయన ఈ సందర్భంగా కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మొహమ్మద్ ముజీబ్, జిల్లా అధ్యక్షుడు సమీపర్వేజ్, కరీంనగర్ పార్లమెంట్ ఇంచార్జ్ మొహమ్మద్ బషీరుద్దీన్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మొహమ్మద్ తాజ్, సిద్ధిక్ షాదాబ్, జిల్లా ప్రధాన కార్యదర్శి సమీయుల్లా అహ్మద్, కార్యదర్శి సాబీర్, ఉపాధ్యక్షుడు సైద్, ఫయాజ్ చిస్తీ తదితరులు పాల్గొన్నారు.

# పట్టభద్రుల ఎమ్మెల్సీ గా నరేందర్ రెడ్డిని గెలిపించండి

**- ప్రజా సంఘాల పట్టభద్రులకు- సీపీఐ జిల్లా కార్యదర్శి మర్రి వెంకటస్వామి.- స్థానికుడనైన నన్ను గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించిన నరేందర్ రెడ్డి.**






కరీంనగర్ తెలంగాణ పత్రిక ఫిబ్రవరి 23: కరీంనగర్ ఆదిలాబాద్ నిజామాబాద్ మెదక్ పట్టభద్రుల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్సీ అభ్యర్థి ఉట్కూరి ఆల్ఫోర్స్ నరేందర్ రెడ్డిని ఎమ్మెల్సీగా గెలిపించి శాసన మండలికి పంపించాలని సిపిఐ జిల్లా కార్యదర్శి మర్రి వెంకటస్వామి పట్టబద్రులకు పిలుపునిచ్చారు. ఆదివారం కరీంనగర్ లోని బద్దం ఎల్లారెడ్డి భవన్ వివిధ ప్రజా సంఘాలలో పనిచేస్తున్న పట్టభద్రుల సమావేశం జరిగింది. ఈ సమావేశంలో పాల్గొన్న వారిని ఉద్దేశించి మర్రి వెంకటస్వామి మాట్లాడుతూ పట్టభద్రులను నియోజకవర్గ పరిధిలోని పట్టభద్రుల సమస్యల పరిష్కారం కోసం నరేందర్ రెడ్డి నిరంతరం కృషి చేయడంతో పాటు నిరుద్యోగ నిర్మూలన కోసం, అన్ని రంగాల ప్రభుత్వ ఉద్యోగుల సమస్యల సాధన కోసం పూర్తిస్థాయిలో అవగాహన ఉండి ప్రభుత్వంతో మాట్లాడే చొరవ ఉన్న నాయకుడు నరేందర్ రెడ్డి అని అన్నారు. సమస్యలపై అవగాహన లేని ఎంతోమంది ఈ ఎన్నికల్లో పోటీ చేస్తున్నారని, బిజెపి ఇతర పార్టీల అభ్యర్థులు ఎన్నికలప్పుడు మాత్రమే కనబడుతారని, ఎన్నికల్లో గెలుపు కోసం ఎన్ని అడ్డదారులైన తొక్కుతారని అలాంటి వారిని ఓడించాలని,సిపిఐ మద్దతు తో కాంగ్రెస్ అభ్యర్థి గా నరేందర్ రెడ్డిని ఎమ్మెల్సీగా గెలిపించడమే లక్ష్యంగా సిపిఐ శ్రేణులతో పాటు ప్రజాసంఘాల వారంతా పట్టుదలతో పని చేయాలని వెంకటస్వామి పిలుపునిచ్చారు. ఎమ్మెల్సీ అభ్యర్థి నరేందర్ రెడ్డి మాట్లాడుతూ పట్టభద్రుల నియోజకవర్గ కాంగ్రెస్ అభ్యర్థిగా స్థానికుడనైన నన్ను నమ్మి పట్టబద్రల ఎమ్మెల్సీగా గెలిపిస్తే ప్రభుత్వానికి పట్టభద్రులకు వారధిగా పనిచేస్తానని సమస్యల పరిష్కారించడంలో ముందుంటానని అన్నారు. నాపై ఎవరు ఎన్ని కుట్రలు చేసినా అవి నిరాదరణ మైనవని, గత 30 సంవత్సరాలుగా లక్షలాదిమంది విద్యార్థులకు విద్యా బోధనలు అందించడంతోపాటు వారిని ఉన్నత శిఖరాలకు చేర్చిన ఘనత తనదని, వేలాది మంది నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు కల్పించాలని, నాపై నమ్మకంతో పట్టభద్రులు ఎమ్మెల్సీగా గెలిపిస్తే పట్టభద్రుల కోసం నిరుద్యోగుల కోసం మరింత ఉత్సాహంగా పనిచేసే అవకాశం కలుగుతుందని, సిపిఐ,సిపిఎం పార్టీలతో పాటు ఆయా ప్రజాసంఘాలలోని పట్టభద్రులంతా తనను గెలిపించాలని నరేందర్ రెడ్డి కోరారు. ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి టేకుమల్ల సమ్మయ్య, ఏ.ఐ.ఎస్.ఎస్ రాష్ట్ర అధ్యక్షులు కసిరెడ్డి మణికంఠ రెడ్డి, సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బత్తుల బాబు,కౌన్సిల్ సభ్యులు పంజాల శ్రీనివాస్,అందె చిన్న స్వామి,ఏ.ఐ.వై.ఎఫ్ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు బోనగిరి మహేందర్, ఏ.ఐ.ఎస్.ఎఫ్ జిల్లా అధ్యక్ష,కార్యదర్శులు రామారపు వెంకటేష్, మచ్చ రమేష్,ఉపాధ్యక్షులు,సహాయ కార్యదర్శి కనకం సాగర్, కేశబోయిన రాము,నాయకులు శ్యామ్,వినయ్, స్వప్న, మానస,రజిత,లక్ష్మీ,సుజాత,మాధురి, సురేష్, కిరణ్, అజయ్, సాయి,వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## అయోధ్య బాలరాముడుని దర్శించిన యువనాయకుడు దాడువై పవన్ కుమార్. తాజా మాజీ సర్పంచ్ లక్ష్మి అనిల్ కుమార్.



జహీరాబాద్ తెలంగాణ పత్రిక ఫిబ్రవరి 23 కుంభమేళాకు వచ్చిన ప్రజలు, అయోధ్య బాలరాముడి ముద్దడినా సౌభాగ్య నగరి అయోధ్య దర్శనానికి పెద్దసంఖ్యలో భక్తులు తరలివేళ్ళుతున్నారు అని బీఆర్ఎస్ పార్టీ యువనాయకుడు. పవన్ కుమార్ అన్నారు. రామ జన్మభూమి తీర్థక్షేత్రం ఎలాంటి నిర్వహణ లోపాలు తలెత్తకుండా ఉత్తరప్రదేశ్ ప్రభుత్వం భారీ ఏర్పాట్లు చేసిందని అని అన్నారు. రామ మందిరం ప్రారంభోత్సవం తర్వాత తొలిసారి కుంభమేళా జరుగుతుడడం విశేషం. ఉత్తరప్రదేశ్ లోని ప్రముఖ పుణ్యక్షేత్రం అయోధ్య. నిత్యం లక్షలాది మంది యత్రికులు తరలివేళ్ళుతున్నారు. అయోధ్యలో నూతనంగా నిర్మించిన రామ మందిరాన్ని సందర్శిస్తున్నారు. రామ్ లల్లాతో పాటు హనుమాన్ గర్హా ఆలయన్ని సందర్శిస్తున్నారు. ఇక భక్తులు అధిక సంఖ్యలో వస్తుండటంతో అయోధ్య శ్రీరామ జన్మభూమి దర్శన మార్గం రద్దిగా మారింది అని రాయికోడ్ మండలం బీఆర్ఎస్ యువనాయకుడు. దాడువై పవన్ కుమార్ తెలియజేసారు. అయోధ్య రాముడిని దర్శించిన వారిలో తాజా మాజీ సర్పంచ్ లక్ష్మి & అనిల్ కుమార్. సంగమేశ్వర్. గంగాధర్. సంతోష్. నాగశెట్టి. ఆనంద్ కుమార్ తదితరులు ఉన్నారు.

# పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం



గజ్వేల్ ప్రతినిధి,ఫిబ్రవరి 23,(తెలంగాణ పత్రిక): రానున్న పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ప్రతిపాదించిన అభ్యర్థి అల్ఫోర్స్ విద్యా సంస్థల అధినేత, ఉట్కూరి నరేందర్ రెడ్డి గెలుపు ఖాయమని గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే,సిద్దిపేట డీసీసీ అధ్యక్షులుతూముకుంట నర్సారెడ్డి అన్నారు. ఆదివారం ఉదయం ఆయన గజ్వేల్ పట్టణంలో పట్టభద్రుల ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కాసేపు మార్నింగ్ వాకర్స్, పట్టభద్రులతో ముచ్చటిం చి పట్టభద్రుల ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి నరేందర్ రెడ్డి కి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని కోరారు. నిరుద్యోగుల పట్ల కాంగ్రెస్ పార్టీకి మాత్రమే ప్రేమ ఉందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే నర్సా రెడ్డి తో పాటు మాజీ మున్సిపల్ చైర్మన్ గాడిపల్లి భాస్కర్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సర్దార్ ఖాన్, కాంగ్రెస్ నాయకులు సమీర్, ఉడేం శ్రీనివాస్ రెడ్డి, జంగం రమేష్ గౌడ్,గాడిపల్లి శ్రీనివాస్, మతిన్ తదితరులు పాల్గొన్నారు.

# పని చూస్తే బెత్తెడు జీతాలు చూస్తే మోరడు!

## గ్రామాలలో గాడి తప్పుతున్న ఉపాధ్యాయుల విధానం..?

- పని గంటల ముందే ప్రయాణానికి సిద్ధమవుతున్న వైనం..?
- సుధీర ప్రాంతాల్లో పర్యవేక్షణ లోపంతో నడుచుకుంటున్న టీచర్లు..!
- వివిధ సాకులతో కాలాన్ని గడిపేస్తున్న ఉపాధ్యాయులు..?
- విద్యార్థులను గాలికి వదిలేసి వారి అవసరాలు తీర్చుకుంటున్న వైనం..!




అశ్వరావుపేట ఫిబ్రవరి 23 (తెలంగాణ పత్రిక):రాష్ట్రంలోని ఏజెన్సీ సుధీర ప్రాంతాల్లో ఉన్న గ్రామాలలో ఉపాధ్యాయుల పనితీరు సపరేటుగా మారుతుంది.టీచర్ల విధానంలో 8 గంటలు పని చేయవలసిందిగా ప్రభుత్వం ఆదేశాలు ఉండటంతో కొందరు ఉపాధ్యాయులు మాత్రం సుధీర ప్రాంతాల్లో పాఠశాలలో ఉండటం వాటిని సందర్శించాలంటే పదుల కిలోమీటర్ల దూరం ఉండటంతో ఏ అధికారి తనిఖీలు లేకపోవడంతో కేవలం 6 గంటలు మాత్రమే పాఠశాలల నిర్వహించడం విద్యార్థులను గాలికి వదిలేసి తమ సొంత పనుల కోసం ముందుగానే పాఠశాలను వదిలిపెట్టకు ఆరవాయితీగా మారుకుంటూ వస్తుంది పాఠశాలల పై స్థాయి అధికారులు తనిఖీలు నిర్వహించకపోవడంతో ఈ విధానాన్ని కొందరు ఉపాధ్యాయులు అనుసరించటం మండలంలోని సంచలనాత్మకంగా మారింది భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వరావుపేట నియోజకవర్గం లోని దమ్మపేట మండలం లోని పూసుకుపాడు గ్రామంలోని ఐ టి డి ఈ పరిధిలో కొనసాగుతున్న ప్రభుత్వ గిరిజన ప్రాథమిక పాఠశాల మరియు కట్కూరు గ్రామ సమీపంలో ఉన్న ప్రాథమిక పాఠశాల నందు ఉపాధ్యాయులు పని దినాలు కంటే ముందుగానే పాఠశాలను వదిలి వెళ్ళటం విద్యార్థులు రోడ్లపై తిరగటం వంటి సందర్భాలను అందర్నీ ఆశ్చర్యకరంగా గురి చేసింది.

**ప్రభుత్వ పాఠశాల పని దినాలు 8 గంటల ఎంఈఓ దమ్మపేట**

దమ్మపేట మండలంలోని యుపిఎస్ స్కూలు మరియు ప్రైమర్ స్కూల్లో హైస్కూల్లో కాలేజీలు కలిపి 111 వరకు ఉన్నాయని వాటిలో హై స్కూల్ పదో తరగతి వరకు ఉండటంవల్ల ఉదయం 9:50 నుండి సాయంత్రం 4:50 నిమిషాల వరకు ఉపాధ్యాయులు పనిచేయాలని అలాగే ప్రైమరీ స్కూల్ నందు ఉదయం 9: 50 నిమిషాల నుండి సాయంత్రం 4:00 గంటల వరకు పాఠశాల నందు ఉపాధ్యాయులు పనిచేయాలని తదుపరి తరగతుల గదులను పూర్తిగా పరిశీలన చేసిన పెమట వాటిని తలుపులతో మూసి వేయటం జరుగుతుందని ఎంఈఓ కేసర లక్ష్మి తెలపడం జరిగింది.

**ముగింపు సమయాన్ని కంటే ముందుగానే వెళ్ళటం ఆనవాయితీ**

ఏజెన్సీ ప్రాంతాల్లో సుధీర ప్రాంతాలైన కొన్ని పాఠశాలలో ఉపాధ్యాయులు విధి నిర్వహణలో భాగంగా సాయంత్రం రెండు గంటల ముందుగానే తిరిగి ప్రయాణం చేయటం యావత్తు నియోజకవర్గంలోని ఓ









ఆనవాయితీగా మారుతుంది దీనికి ప్రధాన కారణం యూనియన్లు మరియు ఎంఈఓ సంబంధాలను ఏర్పాటు చేసుకోవడంతో మనకేంటి లే ఒక గంట ముందుగా వెళితే ఏమైతుంది అన్న ధీమా వ్యక్తితో ప్రయాణాన్ని కొనసాగిస్తుంటారు ఇటువంటి సుధీర ప్రాంతాలకు ఉన్నతాధికారులు తనిఖీలు చేసే పరిస్థితి ఉండకపోవటంతో ఉపాధ్యాయులు తమదిమా అని వ్యక్తం చేస్తున్నారు నిజానికి ఏదైనా ఇలాంటి సమస్యలపై ఉన్నతాధికారులు టీచర్లపై ఒత్తిడి తీసుకురావడంతో యూనియన్ లీడర్లతో ఎంఈఓ వారిపై ఒత్తిడి తేవడం వంటి పనులు జరగటంతో చేసేదేమి లేక పాఠశాలకు వెళ్లిన వెళ్లకపోయినా పట్టించుకున్న నాథుడు లేడు ఆయా గ్రామంలోని గిరిజనులు అధికారుల తీరును తప్పుపడుతున్నారు.

**ఎమ్మెల్యే నుండి మంత్రి వరకు అంతా మా వారే ఉపాధ్యాయులు**

తెలంగాణ రాష్ట్రంలో విద్య వ్యవస్థ పూర్తిగా రాజకీయమైపోయింది దీనితో ఉపాధ్యాయులు అందరూ మావారే ! అన్నట్లుగా వ్యవహరిస్తున్నారు నిజానికి ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులు విద్యాభ్యాసంలో పూర్తిగా వెనకబడారని తెలుస్తుంది ఒకటవ తరగతి నుంచి పదవ తరగతి వరకు చదువుతున్న విద్యార్థులలో విద్యాబోధనలు పూర్తిస్థాయిలోకి పడిపోవటంతో తల్లిదండ్రులు సైతం ప్రభుత్వ పాఠశాలలపై నమ్మకం కోల్పోతున్నారు కష్టపడి పనిచేసే ప్రైవేట్ పాఠశాలలో చేర్పిస్తే ఎంతో కొంత విద్య అభ్యసిస్తారని ఆశతో ప్రైవేటు పాఠశాల వైపే మొగ్గు చూపుతున్నారు కానీ ఉపాధ్యాయులు మాత్రం లిమాకేంటిలై ! మా జీతాలు మాకు వస్తున్నాయి కదా ? విద్యార్థులకు విద్యాభ్యాసం చేయకపోతే ఏమి ? ఏదైనా సమస్య వస్తే ఇటు యూనియన్ మరియు అటు రాజకీయం అంటూ కాలం గడిపేస్తున్నారు తప్ప పిల్లలకు మాత్రం విద్యాభ్యాసం చేసే సందర్భాల్లో తగు చర్యలు తీసుకుంటున్న సందర్భంగా లేదని తేటతెల్లమవుతుంది ఒకటవ తరగతి నుంచి ఐదో తరగతి వరకు విద్యాభ్యాసం చేస్తున్న విద్యార్థులలో ఎలాంటి పురోగతి ఉండదని సాక్షాత్తు తల్లిదండ్రులై పలుకుతున్న మాట ఉపాధ్యాయులు మాత్రం లక్షల్లో జీతాలు తీసుకుంటూ విద్యార్థులకు విద్యాభ్యాసం చేసే సందర్భంలో ఎలాంటి జాగ్రత్తలు సైతం తీసుకోరని పనులు చూస్తే బెత్తెడు జీతాలు చూస్తే మూరెడు అన్న సామెత వల్లే ఉంటుందని యావత్తు నియోజకవర్గం ప్రజలు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా ఉన్నత స్థాయి అధికారులు స్పందించి ఏజెన్సీ ప్రాంతాల లో పాఠశాలలను జరుగుతున్న విద్యాభ్యాసాలపై ప్రతి వారానికి ఒకసారి తనిఖీలు నిర్వహించాలని అలాగే ప్రభుత్వ పాఠశాలలో కూడా సీసీ కెమెరాలు మరియు తమ్మింగ్ మిషన్లను ఏర్పాటు చేస్తే విద్యార్థుల విద్యాభ్యాసం మరియు ఉపాధ్యాయుల సమయపాలన పాటిస్తారని నియోజకవర్గ ప్రజలు కోరుకుంటున్నారు

## గంగమ్మ ఆలయ నిర్మాణానికి భూమి పూజ...




రాయికల్ఫిబ్రవరి 23(తెలంగాణ ప్రతిక జిల్లా ప్రతినిధి):రాయికల్ మండలంఇటిక్యాల రేగుంట వంతెన సమీపంలో గ్రామ సేవా సమితి ఆధ్వర్యంలో దాతల సహాయంతో గంగాదేవి ఆలయ నిర్మాణానికి పండితులు రమేష్ శర్మ భూమి పూజ నిర్వహించారు . అనంతరం ఆలయ నిర్మాణానికి సహకరించిన దాతలను శాలువాలతో సన్మానించి అందరికీ స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సేవా సమితి అధ్యక్షులు ,కార్యవర్గ సభ్యులు, మాజీ సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు, సీనియర్ నాయకులు, యువకులు, నాయకులు, మహిళలు, పాల్గొన్నారు..

## ఇటిక్యాలలో వాలీబాల్ టోర్నమెంట్...




రాయికల్ ఫిబ్రవరి 23(తెలంగాణ ప్రతిక జిల్లా ప్రతినిధి):రాయికల్ మండలం ఇటిక్యాల గ్రామంలో రాయికల్ – మల్లాపూర్ మండలాల వాలీబాల్ టోర్నమెంట్ మాజీ సర్పంచులు నీరటీ శ్రీనివాస్, సామల్ల వేణు టాస్ వేసి ప్రారంభించారు... ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యువత అన్ని రంగాల్లో ముందుండాలని, టోర్నమెంటుకు సహకరించిన దాతలు అందరికీ ధన్యవాదములు తెలిపారు. ఈ కార్యక్రమంలో రెండు మండలాల యువకులు, నాయకులు, తదితరులు పాల్గొన్నారు

## గౌడ సంఘం అధ్యక్షులుగా శ్రీనివాస్ గౌడ్



(తెలంగాణ పత్రిక) నెల్లికుదురు ఫిబ్రవరి 23: మండలంలోని వావిలాల గ్రామ గౌడ సంఘం అధ్యక్షులుగా బాలగాని శ్రీనివాస్ గౌడ్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. శ్రీ కంఠమహేశ్వర స్వామి ఆలయ ప్రాంగణంలో గౌడ కులస్తులు ఆదివారం సమావేశమ య్యారు. ఉపాధ్యక్షుడిగా మద్దెల శోభన్ గౌడ్, కార్యదర్శిగా దేశగాని యాకన్న గౌడ్ లు ఎన్నికయ్యారు. నూతన అధ్యక్షుడు బాలగాని శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ...గౌడ సంఘం అభివృద్ధి కోసం పాటుపడతానని, కుల సమస్యలను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కార దిశగా కృషి చేస్తానన్నారు. నా ఎన్నికకు సహకరించిన వారందరికీ కృతజ్ఞతలు తెలిపారు.

## క్యాన్సర్ తో ప్రైవేట్ ఉపాధ్యాయుడి మృతి...!



హుజురాబాద్ ఫిబ్రవరి 23 (తెలంగాణ పత్రిక):గత 30 సంవత్సరాలుగా జమ్మికుంట ప్రైవేట్ పాఠశాలల్లో ఉపాధ్యాయుడిగా పనిచేస్తున్న గుండ్ల రమేష్(50) ఆదివారం సాయంత్రం క్యాన్సర్ తో మృతి చెందాడు. జమ్మికుంట పరిసర ప్రాంతాల్లోని సుపరిచితమైన వ్యక్తిగా, క్రమశిక్షణ కలిగిన ఉపాధ్యాయుడిగా, వేలాదిమంది విద్యార్థులను తీర్చిదిద్దిన ఘనత గుండ్ల రమేష్ కి చెందుతుందని ఇటువంటి వ్యక్తి గత ఆరు నెలల నుంచి పెద్ద ప్రేగు క్యాన్సర్ తో బాధపడుతూ మరణించడం చాలా బాధాకరమని వారి ఆత్మకు శాంతి చేకూరాలని, వారి కుటుంబ సభ్యులకు ఆ దేవుడు మనో ధైర్యాన్ని కల్పించాలని ట్రస్మా మండల అధ్యక్షుడు డాక్టర్ పుల్లూరు సంపత్ రావు ఒక ప్రకటనలో పేర్కొన్నాడు.

## చెలిమి ఫౌండేషన్ ఆధ్వర్యంలో 75వ కార్యక్రమం

గజ్వేల్ టౌన్, ఫిబ్రవరి 23,(తెలంగాణ పత్రిక):గజ్వేల్ పట్టణంలో ఆదివారం చెలిమి ఫౌండేషన్ ఆధ్వర్యంలో గజ్వేల్ ప్రెజ్ఞాపూర్ మున్సిపాలిటీ బారత్నగర్ 19వ వార్డుకు చెందిన గుంటుకు వెంకటేష్, పద్మ వీరికి ఇద్దరు కుమారులు వెంకటేష్ 30 సంవత్సరాలు. ఆరోగ్యం క్షీనించి రెండు నెలల కింద చనిపోయాడు. వారి నిరుపేద కుటుంబానికి ఆర్థిక భరోసాగా సహాయం చేయవలెనని చెలిమి ఫౌండేషన్ సభ్యులు గుంటుకు శ్రీనివాస్ ఫౌండేషన్ దృష్టికి తెలుపగా స్పందించిన వెంటనే చెలిమి ఫౌండేషన్ ఆధ్వర్యంలో రూ. 3500 నిత్యావసర సరుకులు, రూ.11500 నగదును మొత్తంగా రూ.15000 విలువ అయినవి అందచేయటం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో ఫౌండేషన్ అధ్యక్షులు మంగిలిపల్లి కిరణ్ కుమార్, ప్రధాన కార్యదర్శి చేపూరి సంతోష్, గుంటుకు శ్రీనివాస్, నాగపూరి రమేష్, పెద్దూరి శ్రీనివాస్, గంగిశెట్టి నర్సింలు, రమేష్ సేటు, చిలివేరి ప్రదీప్, నాగపూరి బాబు, కానుగుల విఠల్, ఈ కార్యక్రమంలో పిట్ల నాగరాజు, మహిపాల్ రెడ్డి, గుళ్ళ రాజు, గుంటుకు లక్ష్మణ్, రొడ్డ నవిన్ పాల్గొన్నారు.




## పట్టభద్రుల బహిరంగ సభను

# విజయవంతం చేయండి

- పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థికి మద్దతుగా కరీంనగర్ జిల్లా కేంద్రంలో సీఎం రేవంత్ రెడ్డి భారీ బహిరంగ సభ.
- హుజురాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు,కో-ఆర్డినేటర్ లతో ప్రత్యేక సమావేశం.
- ఎమ్మెల్సీ ఎన్నికల్లో హుజురాబాద్ నుండి మెజారిటీ వచ్చేలా కృషి చేయండి.
- సిఎం రేవంత్ రెడ్డి సభకు పట్టభద్రులు తరలిరండి - హుజురాబాద్ నియోజకవర్గం ఒడితల ప్రణవ్.

హుజురాబాద్ ఫిబ్రవరి 23 (తెలంగాణ పత్రిక):ఈ నెల 27న జరిగే పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో హుజురాబాద్ నియోజకవర్గంలో ఉన్న ప్రతి ఓటరును ఓటు వేసేలా చూడాలని హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ అన్నారు. ఆదివారం రోజున హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. అనంతరం ఆయన మీడియాతో పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలు నాలుగు జిల్లాలకు సంభందించిన ముఖ్యమైన ఎన్నిక అని నాయకులు,కార్యకర్తలు సమన్వయంతో పనిచేసి మెజారిటీ ఇవ్వాలని కోరారు. రాబోయే రోజుల్లో హుజురాబాద్ నియోజకవర్గానికి ఇంటిగ్రేటెడ్ మోడల్ స్కూల్ మంజూరు చెపిస్తున్నామని తెలిపారు. ప్రభుత్వ రంగ సంస్థలను కాంగ్రెస్ బలోపేతం చేస్తే,బీజేపి అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రైవేటీకరణ చేస్తూ నిర్వీర్యం చేస్తుందని మండిపడ్డారు. నిరుద్యోగులతో పాటు 317 జీవోలో ప్రభుత్వ ఉపాధ్యాయుల ట్రాన్స్ఫర్ విషయంలో ముందుకు వెళ్తున్నామని అన్నారు. ప్రభుత్వ,ప్రయివేటు రంగాల్లో ఉద్యోగకల్పనకు కాంగ్రెస్ ప్రభుత్వం చిత్తశుద్ధిగా ఉందని,ఇటీవల దావోస్



పర్యటనలో లక్షా డెబ్బై వేల కోట్ల పెట్టుబడులు తీసుకొచ్చామని దీనిద్వారా నిరుద్యోగ యువతకు ఉద్యోగావకాశాలు లభిస్తాయనీ తెలిపారు. సోమవారం జరిగే పట్టభద్రుల బహిరంగ సభను విజయవంతం చేయాల ని కోరారు. ఈ ఎన్నికలో అల్ఫోర్స్ నరేందర్ రెడ్డి కి హుజురాబాద్ నుండి మెజారిటీ ఇచ్చి గెలిపించాలని కోరారు.

## వివాహా వేడుకల్లో పాల్గొన్న టీజీ ఎస్సీ సిడిసి మాజీ చెర్మెన్ వై నరోత్తం



జహీరాబాద్ తెలంగాణ పత్రిక ప్రతినిధి (ఫిబ్రవరి 23):జహీరాబాద్ నియోజకవర్గంలోని మొగుడంపల్లి మండల కేంద్రంలోని ఆజాన్ ఫంక్షన్ హాల్ లో జరిగిన మాజీ సర్పంచ్ టి. రాములు కుమారుని వివాహానికి టీజీఎస్సిసిడిసి మాజీ చెర్మెన్ వై నరోత్తం గారు హాజరు అయి నూతన వదు వరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేసారు ఈ వివాహా వేడుకల్లో మాజీ సర్పంచ్ శంకర్ సంగన్న యస్ గోపాల్ బి వేణుగోపాల్ చెంగల్ జైపాల్ యస్ శ్రీనివాస్ దిలీప్ కవిరాజ్ బి విఠల్ తదితరులు పాల్గొన్నారు

## ప్రత్యేక పూజలు నిర్వహించిన కత్తి కార్తిక

దుబ్బాక ప్రతినిధి, ఫిబ్రవరి23(తెలంగాణ పత్రిక):అక్బర్ పేట భూంపల్లి మండలం ఎనుగుర్తి లో ఆదివారం బిఆర్ఎస్ రాష్ట్ర నాయకురాలు కత్తి కార్తిక గౌడ్ పెద్దమ్మ తల్లిని, దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించి నియోజకవర్గ ప్రజలు సుఖ, సంతోషాలతో ఉండాలని అమ్మవారిని వేడుకున్నారు. ఈ సందర్భంగా కత్తి కార్తిక మాట్లాడుతూ నియోజకవర్గంలో కత్తి కార్తిక ఫౌండేషన్ ఆధ్వర్యం లో "ఆడపిల్ల బరువు కాదు బహుమానం" అని జన్మించిన ఆడబిడ్డకు కార్తిక అక్క, తో బుట్టు తో రూపాయలు 5000)/- ఫిక్స్ డిపాజిట్ బాండ్ అందిస్తూ, గర్భిణీలకు న్యూట్రిషన్ కిట్, చీర, సారేతో శ్రీమంతం చేస్తున్నామని అన్నారు. నియోజకవర్గంలో నిత్యం ఎన్నో సేవలు చేస్తూ మీ బిడ్డగా మీ మధ్యే ఉంటున్నాను ఎలాంటి ఇబ్బందులు ఉన్నా ఆదుకుంటానని అన్నారు. ఈ కార్యక్రమంలో అధికం బాలేష్ గౌడ్, వెంకట్ రెడ్డి, ఉప సర్పంచ్ రాములు, ప్రభాకర్, బిక్షపతి, తదితరులు పాల్గొన్నారు.

# బిజెపి అభ్యర్థిలకే పట్టం కట్టండి

## జిల్లా అధ్యక్షుడు రెడ్డబోయిన గోపి..



గంభీరావుపేట తెలంగాణ పత్రిక ఫిబ్రవరి 23 :రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండల కేంద్రం లోని మున్నూరు కాపు సంఘంలో బిజెపి మండల శాఖ ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించినారు ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా జిల్లా అధ్యక్షులు రెడ్డబోయిన గోపి హాజరయ్యారు ఇటీవల నూతనంగా నియమింపబడ్డ జిల్లా అధ్యక్షులు రెడ్డబోయిన గోపిని ఘనంగా సన్మానించారు

అనంతరం గోపి మాట్లాడుతూ భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షులుగా నాకు అవకాశం కల్పించినందుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నానని అన్నారు అనంతరం ఎమ్మెల్సీ ఎన్నికలలో భాగంగా..

బిజెపి అభ్యర్థులను గెలిపించే లక్ష్యంగా ముందుకు సాగాలని మల్కా కొమరయ్యను అంజిరెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ ఓటు హక్కు ఉన్న పట్టా బద్రుల తోపాటు మండల అధ్యక్షులు గంట అశోక్,దేవసాని కృష్ణ, కృష్ణ కాంత్ యాదవ్, రాజిరెడ్డి, లక్ష్మం పురం రాజు, రవి, కిషన్ రావు, డాక్టర్ సత్యనారాయణ, నర్సింలు, రాకేష్, పూల్యానాయక్, శేఖర్, హరీష్, ఎమ్మెల్సీ పట్టభద్రులు పాల్గొన్నారు.

## సర్కారు బడిలో.. యువ స్వరం

మేళ్లచెరువు,: సర్కారు బడులకు కొత్తగా యువ ఉపాధ్యాయులొచ్చేశారు. అన్ని అనుమతులతో విధుల్లో చేరారు. విద్యార్థులకు కొత్త ముఖాలతో కన్పించికొంగొత్త యువ స్వరం విన్పించారు. ప్రభుత్వ ఉపాధ్యాయ కొలువులో చేరి.. తరగతి గదుల్లో అడుగిడిన ఆనందంలో తొలిసారి పాఠాలు బోధించి వారి అనుభూతుల్ని సీనియరు ఉపాధ్యాయులు, విద్యార్థులతో పంచుకున్నారు. సూర్యాపేట జిల్లాలో మొత్తం 322ఖాళీ పోస్టులుండగా.. ఈసారి చింతల పాలెం,పాలకవీడు, మఠంపల్లి, నాగారం వంటి మారుమూల మండలాల్లోనే ఎక్కువ మందికి పోస్టింగ్ లిచ్చారు. స్కూల్ అసిస్టెంట్ పోస్టుల్లో (సాంఘిక శాస్త్రం) గరిష్ఠంగా 26 మంది చేరారు. బయోలాజికల్ సైన్స్ 15,తెలుగు 12, ఆంగ్లం 12, గణితం 09, హిందీ 05, ఫిజికల్ సైన్స్ 02, పీడీ 01 మొత్తం 82 మంది వీరిలో ఉన్నారు. తెలుగు పండిట్ 11, హిందీ పండిట్ 08, పీఈటీ ఐదుగురు విధుల్లో చేరారు. మారుమూల మండలమైన ఒక్క చింతలపాలెంలోనే 19 ఎస్జీటీ, 8 స్కూల్ అసిస్టెంట్లు, రెండు పండిట్ పోస్టులను భర్తీ చేశారు. పాలకవీడు, మఠంపల్లి మండలాల్లోనూ ఇదే తరహాలో ఖాళీలను భర్తీ చేశారు. మాది కొమరబండ. 2017లో డీఎస్సీ రాశా. ఎంపికవ్వలేదు. ప్రైవేటు ఉపాధ్యా యుడిగా, కళాశాలలో అధ్యాపకుడిగా పనిచేస్తూనే మళ్లీ రాశా. ఉపాధ్యాయ పోస్టు సాధించాలనే బాగా ప్రిపేరయ్యా. ఇదే వృత్తిలో కొనసాగుతా. పేద విద్యార్థులకు విద్యా పరంగా సాయపడాలి. వారిని ఉన్నత విద్యావంతులుగా చూసినప్పుడే సంతృప్తి ఉంటుంది.

# ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య

## -జిల్లా విద్యాశాఖ అధికారి ఎల్లంకి శ్రీనివాస్ రెడ్డి- నర్మెట ఉన్నత పాఠశాల వార్షికోత్సవంలో పాల్గొన్న డీఈవో -ఆకట్టుకున్న విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనలు




నంగునూరు, ఫిబ్రవరి 23 (తెలంగాణ పత్రిక):ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్యా బోధన జరుగుతుందని సిద్దిపేట జిల్లా విద్యా శాఖ అధికారి ఎల్లంకి శ్రీనివాస్ రెడ్డి అన్నారు, శనివారం రాత్రి సిద్దిపేట జిల్లా నంగునూరు మండలంలోని నర్మెట్ట ఉన్నత పాఠశాల వార్షికోత్సవం జరిగింది. పాఠశాల ప్రధానోపాధ్యాయుడు, మండల విద్యా శాఖ అధికారి తగిరెడ్డి దేశిరెడ్డి అధ్యక్షతన జరిగిన 70 వార్షికోత్సవానికి జిల్లా విద్యాశాఖ అధికారి ఎల్లంకి శ్రీనివాస్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో ఉన్నత విద్య చదివిన ఉపాధ్యాయులు పాఠాలు బోధిస్తున్నారని చెప్పారు. దీనివల్ల ఇక్కడ చదివిన విద్యార్థులు జీవితంలో ఎదురయ్యే సమస్యలను ఎదుర్కొనే మానసిక స్థైర్యాన్ని కల్గి ఉంటారని చెప్పారు. ప్రభుత్వ పాఠశాలల్లో బట్టి పట్టే విధానం ఉండదని చెప్పారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకునే విద్యార్థులపై మార్కుల కోసం ఒత్తిడి ఉండబోదని చెప్పారు. ఇక్కడ చదివే విద్యార్థులు బేసిక్ కాన్సెప్ట్ లపై అవగాహన కల్గి ఉండి, వివిధ కోణాల్లో వాటిని నిజ జీవితంలో అన్వయించుకునే సామర్థ్యాన్ని కల్గి ఉంటారని తెలిపారు. తల్లిదండ్రులు ప్రయివేటు పాఠశాలల హంగు ఆర్భాటాలను చూసి వాటిపై మొగ్గు వైపు చూపుతున్నారని తెలిపారు. ఇటీవల కాలంలో పదవ తరగతి ఫలితాలు చూస్తే నర్మెట్ట ఉన్నత పాఠశాలలో మంచి ఫలితాలు సాధించి బాసర ట్రిపుల్ ఐటి ఎక్కువ సీట్లు సాధించారని అన్నారు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రుల భాగస్వామ్యంతో ప్రభుత్వ పాఠశాలలను కార్పొరేట్ కంటే బాగా నడిపించ వచ్చునని అన్నారు. పాఠశాలల అభివృద్ధి కోసం నిరంతరం పాటుపడుతున్న మండల విద్యాశాఖ అధికారి దేశిరెడ్డిని అభినందించారు. ప్రభుత్వ పాఠశాలల్లో వార్షికోత్సవం జరపడం అభినందించదగ్గ విషయం అన్నారు. పాఠశాల






ప్రధానోపాధ్యాయుడు, మండల విద్యా శాఖ అధికారి తగిరెడ్డి దేశిరెడ్డి మాట్లాడుతూ తమ పాఠశాలలో చదివే ప్రతి విద్యార్థి అన్ని రంగాలలో ముందుండాలనే సంకల్పంతో ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు దాతల సహకారంతో నిరంతరం శ్రమిస్తున్నామని తెలిపారు. ప్రతి విద్యార్థి పై ప్రత్యేక శ్రద్ధతో విద్యాబోధన అందిస్తున్నామన్నారు. వెనుకబడిన విద్యార్థులను గుర్తించి వారు కనీస సామర్థ్యాలు సాధించేలా ప్రత్యేక కార్యాచరణను అమలు చేస్తున్నామని తెలిపారు. ఇందుకోసం పాఠశాలలో అన్ని తరగతులకు అదనంగా గంటసేపు విద్య బోధనను అందిస్తున్నట్లు తెలిపారు. పాఠశాలలో గ్రామస్తులు, దాతలు, ప్రజా ప్రతినిధులు, తల్లిదండ్రుల సహకారంతో అవసరమైన సదుపాయాలను సమకూర్చుతున్నట్లు తన నివేదికలో వెల్లడించారు. చిన్న కోడూరు మండల విద్యాశాఖ అధికారి యాదవరెడ్డి మాట్లాడుతూ పాఠశాలలో అన్ని తరగతుల విద్యార్థులకు విద్యా సంవత్సరం ప్రారంభం నుండే ప్రత్యేక తరగతులను నిర్వహించడం అభినందనీయమన్నారు. నర్మెట ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఎనగందుల మనీష్ కుమార్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులు చదువుతోపాటు, సామాజిక అవగాహన అలవరుచుని సమాజంలో బాధ్యతగా వ్యవహరిస్తారని చెప్పారు. పాఠశాల యాజమాన్య కమిటీ మాజీ చైర్మన్ డాక్టర్ వెంకన్న మాట్లాడుతూ విద్య యొక్క గొప్పతనాన్ని వివరించారు. తల్లిదండ్రులు ప్రభుత్వ పాఠశాలల ప్రాధాన్యతను గుర్తించి వాటిని కాపాడుకునేందుకు ముందుకు రావాలని సూచించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఇచ్చిన సాంస్కృతిక ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో పాఠశాల అమ్మ ఆదర్శ కమిటీ చైర్మన్ మంకాల జ్యోతి, పాఠశాల ఇన్చార్జి ప్రధానోపాధ్యాయుడు గొట్టిపర్తి శ్రీనివాస్ గౌడ్, ఉపాధ్యాయులు ఎ.సత్యనారాయణ, జి.గణపతి, వి.ప్రభాకర్ రెడ్డి, అనుమాండ్ల జనార్ధన్ రెడ్డి, అశోక్ కుమార్, ఎస్. మన్మోహన్ రెడ్డి, ఎస్. కనక య్య, ఎండి.గఫూర్, జి.అశోక్, సిహెచ్.సత్యనారాయణ, త్రివిక్రమశర్మ మంగమ్మ, భాగ్యలక్ష్మి, ఎండి.పర్వేజ్, సిఆర్పీలు రేణుక, దాసరి పెంటయ్య, మోహన్ బాబు, జూనియర్ సహాయకులు పవన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



# చదువుల తల్లికే కలంకమా..!?

- దేవాలయం లాంటి విద్యాలయంలో వికృత చేష్టలా..!?
- తప్పు చేయడం..!? విధుల్లో చేరడం..!?
- ఖమ్మంపల్లి మాత్రమేనా..!? రాష్ట్రంలో ఇలాంటి సంఘటనలు మరెన్నో..!?
- పోలీసు శాఖ అవగాహనా కార్యక్రమాలు అటకెక్కేనా..!?



కొండపాక, ఫిబ్రవరి 23,(తెలంగాణ పత్రిక): పాఠశాల అంటే దేవాలయంతో సమానం. పాఠశాలను అందరు సరస్వతిదేవి నిలయంగా భావిస్తారు. అందులో చదువు చెప్పే గురువులను దైవంగా భావిస్తారు. తల్లిదండ్రి జన్మనిస్తే, గురువు పునర్జన్మనిస్తాడు. సమాజంలో లాయర్, డాక్టర్, ఇంజనీర్, పోలీసు, కలెక్టర్ ఇలాఏ ఉన్నత స్థానాన్ని అధిరోహిం చాలన్న గురువుల పాత్ర కీలకం. విద్యార్థులను చక్కగా తీర్చిదిద్ది ప్రయోజకులను చేసి సమాజానికి పరిచయం చేయవల్సిన ఒక ఉపాధ్యాయుడు తన వికృత బుద్ధిని సమాజానికి పరిచయం చేసిన సంఘటన కొండపాక మండలం ఖమ్మంపల్లి గ్రామంలో వెలుగు చూసింది. ఫలితంగా ఆ ఉపాధ్యాయుడిని పోలీసులు అరెస్టు చేసి, కేసు నమోదు చేసిన సంగతి అందరికి తెలిసిందే.

**దేవాలయం లాంటి విద్యాలయంలో వికృత చేష్టలా..!?**

విద్యాలయం అంటే దేవాలయం. అలాంటి దేవాలయంలో విద్యాబుద్ధులు నేర్పవల్సిన ఒక ఉపాధ్యాయుడు తన వికృత బుద్ధిని ప్రదర్శించాడు. తండ్రిగా భావించే ఉపాధ్యాయుడు విద్యార్థినిల పట్ల అసభ్యంగా ప్రవర్తిం చిన సంఘటన ఒక్కసారిగా అందరిని ఒకింత ఆశ్చర్యానికి గురి చేసింది. ఈ సంఘటన పట్ల ఒక్కసారిగా విద్యార్థుల తల్లిదండ్రులు భయాం దోళనలకు గురై తమ పిల్లల భవిష్యత్ కి భద్రత ఏది..!? అనే ప్రశ్నను లేవనెత్తడం గమనించదగ్గ విషయం. సమాజ నిర్మాణానికి పాటుపడే ఉపాధ్యాయుడే ఇలాంటి చర్యలకు, క్రియలకు పాల్పడడం పట్ల సమాజానికి ఏం సందేశం ఇస్తున్నారో అర్థంకాని, అంతుచిక్కని విషయం.

**తప్పు చేయడం..!? విధుల్లో చేరడం..!?**

ఖమ్మంపల్లిలో జరిగిన సంఘటనల మాదిరిగా రాష్ట్ర వ్యాప్తంగా ఎన్నో జరిగాయి. విధుల్లో తమ వికృత బుద్ధిని ప్రదర్శించడం, కొన్ని రోజులు వారిని విద్యాశాఖ విధుల నుండి తొలగించడం, తర్వాత మళ్ళీ విధుల్లో చేరడం ఇదంతా జరుగుతుంది. ఇక్కడ తప్పు చేసిన వారు మళ్ళీ వేరే చోట విధులు నిర్వర్తిస్తే వారి బుద్ధి మారుతుందా..!? అనే ప్రశ్న వినిపిస్తుంది. తప్పు చేసిన వారిని పూర్తి స్థాయి విధుల నుండి తొలగించే చట్టాలు రావాలి అన్న వాదన బలంగా వినిపిస్తుంది. తప్పు చేసిన వారు ఏ శాఖకు సంబంధం ఉన్న ఉద్యోగి అయినా సరే వారిని పూర్తి స్థాయి విధుల నుండి తొలగించే చట్టాలను ప్రభుత్వాలు తీసుకవచ్చినప్పుడే ఇలాంటి చర్యలకు అడ్డుకట్ట వేసే అవకాశం ఉంటుందని మేధావులు చర్చించు కుంటున్నారు.

**ఖమ్మం పల్లి సంఘటన మాత్రమేనా..!?**

ఒక ఖమ్మం పల్లి ఉన్నత పాఠశాలలో మాత్రమే ఇలాంటి సంఘటన జరిగిందా..!? అంటే రాష్ట్రంలో, దేశంలో వెలుగులోకి రాని సంఘటనలు ఎన్నో ఉన్నాయి. ఇలాంటి పని ఒకరు చేసిన ఉపాధ్యాయ వర్గానికి చెడ్డ పేరు వచ్చే ప్రమాదం ఉంటుంది

అని విశ్లేషకులు విశ్లేషణ చేస్తున్నారు. ఇలాంటి సంఘటనలు పాఠశాలలో జరగకుండా ఉండాలంటే పాఠశాల ప్రతి ఒక్క తరగతి గదిలో సీసీ కెమెరాలను ఏర్పాటు చేయవల్సిన బాధ్యత ప్రభుత్వంపై, విద్యా శాఖపై ఉంటుంది. ఎన్నో కోట్ల రూపాయలు పెట్టి ప్రభుత్వం విద్యనందిస్తున్న, విద్యార్థులకు రక్షణ కల్పించే విషయంలో ఏ మాత్రం విఫలమైన, "అందరు చదవాలి- అందరు ఎదగాలి".. అన్న ప్రభుత్వ లక్ష్యం నీరుగారినట్టేనని ప్రజలు చర్చించుకుంటున్నారు.

చూడాలి మరి ప్రభుత్వం ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా ఎలాంటి చర్యలు తీస్కుంటుందో.

**పోలీసుల ప్రయత్నం వృధా అవుతుందా..!?**పోలీసు శాఖ, న్యాయ శాఖ, పలు స్వచ్ఛంద సంస్థలు సమాజంలో మహి ళల పట్ల, ఆడపిల్లల పట్ల భద్రత విషయంలో పాఠశాలల్లో, కళాశాలల్లో పలు అవగాహనా సదస్సులు నిర్వహిస్తున్నారు. గుడ్ టచ్, బ్యాడ్ టచ్ గురించి పోలీసు శాఖ షీటీంలను ఏర్పాటు చేసి ఎన్నో విష యాలను ఆడపిల్లలకు వివరిస్తున్నారు. ఈవ్ టీసింగ్ లాంటి చర్యలకు ఎవరు పాల్పడిన పోలీసులు కఠినంగా వ్యవహారిస్తున్నారు. ఇంత అవగాహనను పోలీసులు కల్పిస్తున్న, ఉపాధ్యాయుల సమక్షంలోనే ఈ అవగాహనా కార్యక్రమాలు నిర్వహిస్తున్న, మళ్ళీ ఇలాంటి సంఘటనలు పునరావృతం అవుతూనే ఉన్నాయి. ఇలాంటి సంఘటనలు జరగకుండా ఉండాలంటే చట్టాలలో మార్పులు తేవాల్సిన అవసరం ఎంతైనా ఉందని ప్రజలు అభిప్రాయపడుతున్నారు. తప్పు చేసే వారి వెన్నులో వణుకు పుట్టించే చట్టాలను ప్రభుత్వాలు తీసుకువస్తే గాని, ఇలాంటి సంఘటనలకు ముగింపు పలకలేమనేది విశ్లేషకుల అభిప్రాయం.

## వందేమాతరం మిత్రులారా



మందమర్రి టౌన్ ఫిబ్రవరి 23( తెలంగాణ పత్రిక) అఖిల భారత కాంగ్రెస్ సేవాదళ్ ఆధ్వర్యంలో దేశవ్యాప్తంగా మన జాతీయ పతాకం ఎగరవేయడం అనేది ఆనవాయితీగా వస్తున్నటువంటి పరంపర. ఈ పరంపరను పురస్కరించుకొని ఈనెల 23.02.2025 రోజు 11 గంటలకు మన జాతీయ పతాకాన్ని మందమర్రి పాత బస్సు స్టాండ్ వద్ద ఎగరవేసి జాతీయ సార్వభౌమత్వాన్ని ప్రతి వ్యక్తికి తెలిసే విధంగా జండా ఆవిష్కరణ జరిపడం జరిగింది. కార్య క్రమం లో ఆల్ ఇండియా కాంగ్రెస్ సేవా దళ్ రాష్ట్ర ప్రధాన కార్య దర్శి, అయిదు ఉమ్మడి జిల్లాల ఇంచార్జి నీలకంటేశ్వర రావు గౌడ్, ఆల్ ఇండియా కాంగ్రెస్ సేవా దళ్ మంచిర్యాల జిల్లా అధ్యక్షులు హాఫీజ్ ఉర్ రెహ్మాన్, సేవా దళ్ పట్టణ అధ్యక్షులు సొతుకు ఉదయ్ కుమార్, సేవా దళ్ జిల్లా ఉపాధ్యకులు ఎండీ పాషా, సేవా దళ్ జిల్లా ప్రధాన కార్యదర్శి జామల్పూరి నర్సోజి, సేవా దళ్ బ్లాక్ అధ్యక్షులు పలిగిరి కనకరాజు, కాంగ్రెస్ నాయకులు దుర్గం నర్సయ్య, పైడిపల్లి నర్సింగ్, మంద తిరుమల్, ఎర్ర రాజు, మేకల శంకర్, రాజేష్ ధనుక్, అజయ్, వంశీ, స్వామి, కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా పెద్దమ్మతల్లి విగ్రహ ప్రతిష్ఠాపన



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) ఫిబ్రవరి:-23:బాల్కొండ మండలకేంద్రంలో నూతనంగా నిర్మించిన పెద్దమ్మ తల్లి ఆలయంలో విగ్రహ ప్రతిష్ఠాపనోత్సవాన్ని ఆదివారం ఘనంగా నిర్వహించారు. మాజీ మంత్రి, ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో గ్రామ కమిటీ, ఆలయ కమిటీ సభ్యులు, బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

## రైతుల సమస్యలపై వెంటనే స్పందించిన మాజీ మంత్రి ఎర్రబెల్లి

పాలకుర్తి ఫిబ్రవరి 23(తెలంగాణ పత్రిక):జనగాం జిల్లా పాలకుర్తి మండలంలోని శాతపురం గ్రామం గుండా వెళ్లే 4ఎల్ కాలువలో సాగునీరు రాక చేతికి వచ్చిన పంట నీళ్లు లేక ఎండి పోతుందని అటువైపు వెళుతున్న మాజీ మంత్రివర్యులు ఎర్రబెల్లి దయాకర్ రావుతో రైతులు తమ గోడు వెళ్ళబోసుకోగా వారి సమస్య తెలుసుకొని సంబంధించిన అధికారులతో మాట్లాడి రెండు, మూడు రోజుల్లో నీళ్లు వచ్చేలాగా చూడాలని అధికారులను విజ్ఞప్తి చేశారు.మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు మాట్లాడుతూపాలకుర్తి నియోజకవర్గం ఎండాకాలం కూడా చెరువులు మెత్తడి పడేవాని కాంగ్రెస్ వస్తేనే కష్టాలు తప్పవని అన్నారు, ఇ కెనాల్ ధ్వారా దాదాపు పాలకుర్తి నియోజకవర్గం లో సుమారు 1000 ఎకరాల పైచిలుకు పంట సాగుతుందన్నారు తక్షణమే ప్రభుత్వం స్పందించి నీళ్లు విడుదల చేయాలని కోరారు.



# బోయినిపల్లి లో ఘనంగా సంత్ గాడ్గే బాబా 80వ జయంతి వేడుకలు

## మైలారం శ్రీరామ్, మైలారం అభిరామ్,ఆధ్వర్యంలో ఘనంగా సంత్ గాడ్గే బాబా 80వ జయంతి వేడుకలు

బోయినిపల్లి, ఫిబ్రవరి 23 (తెలంగాణ పత్రిక) : రాజన్న సిరిసిల్ల జిల్లా బోయిన్పల్లి మండల కేంద్రంలో ఆదివారం సంత్ గాడ్గే బాబా 80 జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా మైలారం మహేష్, గంగిపల్లి స్వామి, సంత్ గాడ్గే బాబా గురించి మాట్లాడుతూ అయన దేబుజీ ఝింగ్రా జనోర్కర్ (ఫిబ్రవరి 23, 1876 – డిసెంబర్ 20, 1956), సంత్ గాడ్గే మహారాజ్ లేదా గాడ్గే బాబాగా ప్రసిద్ధి చెందిన ఆయన, ఒక సాధువు, సంచారి భిక్షువు, మహారాష్ట్ర అంతటా తన శిష్యుల సహాయంతో వారపు ఉత్సవాలు నిర్వహించేవారు.

భారతదేశంలోని గ్రామాల కోసం ఆయన చేసిన సంస్కరణలు, దార్శనికతలు ఇప్పటికీ వివిధ రాజకీయ పార్టీలు మరియు ప్రభుత్వేతర సంస్థలకు ప్రేరణనిస్తాయి.మహారాజ్ మహారాష్ట్రలోని అమరావతి జిల్లాలోని షెడ్గావ్ గ్రామంలో ఒక బట్టల వ్యాపారి కుటుంబంలో జన్మించారు. ప్రభుత్వ ఉపాధ్యాయుడిగా, ఆయన తలపై తినే పాత్రను తలపై పెట్టుకుని, తన ట్రేడ్ మార్క్ చీపురును పట్టుకుని ఒక ప్రదేశం నుండి మరొక ప్రదేశానికి ప్రయాణించారు. ఒక గ్రామంలోకి ప్రవేశించిన వెంటనే, ఆయన గ్రామంలోని కాలువలు మరియు రోడ్లను శుభ్రం చేయడం ప్రారంభించేవాడు. తన పని పూర్తయ్యే వరకు వారి అభినందనలకు వేచి ఉండాలని కూడా ఆయన గ్రామ పౌరులకు చెప్పారు. ప్రతి గ్రామస్తులు అతనికి డబ్బు ఇచ్చారు. ఈ డబ్బు నుండి మహారాజ్ విద్యాసంస్థలు, ధర్మశాలలు, ఆసుపత్రులు మరియు జంతు ఆశ్రమాలను నిర్మించాడు. ఆయన తన ఉపన్యాసాలను 'కీర్తనలు" రూపంలో నిర్వహించారు, దీనిలో ఆయన మానవత్వానికి సేవ మరియు కరుణ వంటి విలువలను నొక్కిచెప్పారు. తన కీర్తనల సమయంలో ఆయన ప్రజలకు అంధ విశ్వాసాలు మరియు ఆచారాలకు వ్యతిరేకంగా అవగాహన కల్పించేవాడు. ఆయన తన ఉపన్యాసాలలో సాధువు కబీర్ దోహాలను ఉపయోగించాడు.మతపరమైన ఆచారాలలో భాగంగా జంతు బలిని ఆపమని ఆయన ప్రజలను ప్రోత్సహించారు మరియు మద్యం దుర్వినియోగం వంటి దుర్గుణాలకు వ్యతిరేకంగా ప్రచారం చేశారు. ఆయన బోధించిన విలువలను రూపొందించడానికి ప్రయత్నించారు. కష్టపడి పనిచేయడం, సరళమైన జీవనం, పేదలకు నిస్వార్ధ సేవ. ఈ మార్గాన్ని అనుసరించడానికి ఆయన తన కుటుంబాన్ని కుటుంబాన (భార్య మరియు 3 పిల్లలు) విడిచిపెట్టారు. మహారాజ్ ఆధ్యాత్మిక గురువు మెహర్ బాబాను చాలాసార్లు కలిశారు. మహారాజ్ తనకు ఇష్టమైన సాధువులలో ఒకరని మరియు మహారాజ్ అరవ స్నృహలో ఉన్నారని మెహర్ బాబా సూచించారు. మహారాజ్ మెహర్ బాబాను భారతదేశంలోని సంధర్పూర్కు ఆహ్వానించారు. 1954 నవంబర్ 6న వేలాది మంది ప్రజలు మహారాజ్ మరియు మెహర్ బాబా దర్శనం చేసుకున్నారు.మహారాజ్ డిసెంబర్ 20, 1956న అమరావతికి వెళుతుండగా వాల్గావ్ సమీపంలోని పెధి నది ఒడ్డున మరణించారు. భారత ప్రభుత్వం ఆయన గౌరవార్థం 2000–01లో 'సంత్ గడ్గేబాబా స్వచ్ఛతా అభియాన్'ను ప్రారంభించింది. ఈ కార్యక్రమం గ్రామాలను పరిశుభ్రంగా ఉంచే గ్రామస్తులకు బహుమతులు ప్రదానం చేస్తుంది.

ప్రస్తుతం ఆయన నిర్మించిన దాదాపు అన్ని సంస్థలు బాగా



పనిచేస్తున్నాయి. డిసెంబర్ 20, 1956న మహా సాధువు ఈ మర్త్య ప్రపంచాన్ని విడిచిపెట్టాడు. ఆయన నిష్క్రమించి చాలా సంవత్సరాలు గడిచినప్పటికీ, ఆయనకు చాలా మంది అనుచరులు ఉన్నారు. మహారాష్ట్ర రాష్ట్ర ప్రభుత్వం కూడా ఆయన పేరు మీద గ్రామ పరిశుభ్రత కార్యక్రమాన్ని నిర్వహిస్తుంది.

అమరావతి విశ్వవిద్యాలయాన్ని సంత్ గాడ్గే బాబా విశ్వవిద్యాలయంగా పేరు మార్చారన్నారు. ఈ కార్యక్రమంలో మైలారం మహేష్, గంగ్గిపెల్లి స్వామి కుమార్, మైలారం శ్రీరామ్, మైలారం, అభిరామ్ తదితరులు పాల్గొన్నారు.

# ఎల్లమ్మకు బోనం ఎత్తిన అర్బన్ ఎమ్మెల్యే



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి తెలంగాణ పత్రిక ఫిబ్రవరి:-23 నిజామాబాద్ ఎల్లమ్మ గుట్టలోని ఎల్లమ్మ ఆలయ దశమావార్షికోత్సవం సందర్బంగా ఎల్లమ్మ ఆలయ గుడి కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన బోనాల జాతర కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా అర్బన్ శాసనసభ్యులు ధన్ పాల్ సూర్యనారాయణ పాల్గొనడం జరిగింది. ఈ సందర్బంగా ఎమ్మెల్యే మాట్లాడుతు అతిపురాతనమైన ఎల్లమ్మ ఆలయానికి ప్రత్యేక విశిష్టత ఉందన్నారు గత మూడు రోజులుగా పూజ, హెూమం, నైవేద్యం కార్యక్రమాలు భక్తులందరు ఎంతో భక్తి శ్రద్దలతో నిర్వహించడం తెలంగాణ సంస్కృతికి అద్దంపట్టేల ఉందన్నారు. ఆది పరశక్తి ఎల్లమ్మ ఆశీస్సులతో నిజామాబాద్ నగర ప్రజలందరు సుఖసంతోషాలతో, అష్ట ఐశ్వర్యలతో, రైతులకు సకాలంలో వర్షాలు కురిసి రైతన్నలు అధిక పంటలు పండించాలని పిల్లజల్లా, గొడ్డు గోదా అన్నింటిని కాపాడాలని అమ్మవారిని వేడుకోవడం జరిగిందన్నారు. ఈకార్యక్రమంలో పసుపుబోర్డు చైర్మన్ పల్లె గంగారెడ్డి, బిజెపి జిల్లా అధ్యక్షులు దినేష్ కులాచారి, ఉపాధ్యక్షులు నాగోళ్ళ లక్ష్మినారాయణ, మాజీ కార్పొరేటర్ న్యాలం రాజు, బొబ్బిలి వేణుగోపాల్, రెంజర్ల నరేష్, ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# స్థానిక సంస్థల్లో వికలాంగులకు రాజకీయ రిజర్వేషన్ కల్పించాలి



మునగాల - ప్రతినిధి, ఫిబ్రవరి 23, (తెలంగాణ పత్రిక) కాంగ్రెస్ పార్టీఎన్నికల మేనిఫెస్టోలో పేర్కొన్న విధంగా స్థానిక సంస్థల్లో వికలాంగులకు జనాభా ప్రకారం రాజకీయ రిజర్వేషన్ కల్పించేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం వెంటనే ముందుకు రావాలని భారత వికలాంగుల హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షులు గిద్దె రాజేష్ డిమాండ్ చేశారు. ఆదివారం మునగాల మండలం బరాఖత్ గూడెం లో ఏర్పాటుచేసిన సంఘము ముఖ్య కార్యకర్తల సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన భారత వికలాంగుల హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షులు గిద్దె రాజేష్ సమావేశాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ జాతీయ మేనిఫెస్టోలో చెప్పిన విధంగా కాంగ్రెస్ పార్టీ వికలాంగులకు రాజకీయ రిజర్వేషన్ కల్పించే విషయాన్ని పరిశీలించాలనీ తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల సమయంలో ఇచ్చిన మాట ప్రకారం వృద్ధుల వితంతువుల పెన్షన్ 4 వేలకు వికలాంగుల పెన్షన్ ఆరు వెలు పెంచి ఆర్టీసీలో వికలాంగులకు 100% రాయితీతో ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించాలన్నారు. ఈ సమావేశంలో బీసీ సంఘం నాయకులు చల్లా బ్రహ్మం, మైనార్టీ సెల్ నాయకులు షేక్ హుస్సేన్, సంఘం జిల్లా అధ్యక్షులు గోగుల శేఖర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ సీఎం రేవంత్ రెడ్డికి బీజేపీ రక్షణ కవచం

కాంగ్రెస్, బీజేపీ ఒకటేనని బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ వ్యాఖ్యానించారు. కాంగ్రెస్ సీఎం రేవంత్ రెడ్డికి బీజేపీ రక్షణ కవచంలా నిలుస్తోందని అన్నారు. అమృత్ టెండర్లు మొదలు సివిల్ సప్లయిస్ స్కాం వరకు... కేంద్రం నిధులు పక్కదారి పట్టించినా కానీ బీజేపీ అతడ్ని కాపాడుతోందని ఆరోపించారు. సాక్ష్యాధారాలతో అనేక సార్లు కేంద్రానికి ఫిర్యాదు చేశామని, కేంద్రం మౌనంగానే ఉంటోందని కేటీఆర్ మండిపడ్డారు. కాళేశ్వరం ప్రమాదంపై ఆగమేఘాలపై స్పందించిన కేంద్రం... మొన్నటి సుంకిశాల, నిన్నటి ఎస్ఎల్బీసీ ప్రమాదంపై ఎందుకు స్పందించడంలేదని ప్రశ్నించారు. కాంగ్రెస్ సీఎం రేవంత్ రెడ్డిని బీజేపీ కాపాడుతోందనేది మిలియన్ డాలర్ వ్యవహారంలా మారిందని అన్నారు. సరైన సమయంలో బీజేపీలో చేరతానని రేవంత్ హామీ ఇచ్చినందునే...

# కోహెడ లో నిర్మించబోయే నూతన మార్కెట్ కి త్వరలోనే పరిపాలన అనుమతులు మంజూరు చేస్తాం







**-ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి చేతుల మీదుగా శంకుస్థాపన చేయిస్తాం**

**-ఆసియా ఖండంలోనే అధునాతన సమీకృత మార్కెట్ గా తీర్చి దిద్దేందుకు కృషి చేస్తాం**

**-తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ మార్కెటింగ్ శాఖ డైరెక్టర్ కె సురేంద్రమోహన్ (ఐఏఎస్)వెల్లడి**

అబ్దుల్లాపూర్ మెట్ ఫిబ్రవరి 23 (తెలంగాణ పత్రిక):-కోహెడ ప్రాంతంలో నిర్మించబోయే సమీకృత మార్కెట్ ను ఆదివారం ఉదయం తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ మార్కెటింగ్ శాఖ నూతన డైరెక్టర్ గా నియమితులైన కే సురేంద్రమోహన్(ఐఏఎస్),గడ్డి అన్నారం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ చిలుకా మధుసూదన్ రెడ్డి,పాలకవర్గం,సంబంధిత అధికారులతో కలిసి అట్టి ప్రాంతాన్ని పూర్తిస్థాయిలో పరిశీలించారు. డీపీఆర్ ప్లాన్ ప్రకారం ఎక్కడ ఎలాంటి కట్టడాలు నిర్మించాలో అట్టి ప్రాంతాన్ని చూడడం జరిగింది. అనంతరం బాటసింగారంలో నడుస్తున్న పండ్ల మార్కెట్ ప్రాంతాన్ని పాలకవర్గం,అధికారులతో కలిసి అక్కడ చేపడుతున్న క్రయవిక్రయాలను దగ్గరుండి పరిశీలించడం జరిగింది. ఏయే ప్రాంతాల నుండి ఎలాంటి దిగుమతులు వస్తున్నాయో ఇక్కడ నుండి ఇతర ప్రాంతాలకు ఎలాంటి ఎగుమతులు జరుగుతున్నాయో స్వయంగా వర్తకులను అడిగి తెలుసుకోవడం జరిగింది. అదేవిధంగా మార్కెట్లోకి వచ్చే రైతులను వినియోగదారులను కలుసుకొని వారు ఎదుర్కొనే సమస్యలను వినడం జరిగింది. అనంతరం గడ్డి అన్నారం వ్యవసాయ మార్కెట్ కమిటీ పాలకవర్గం,అధికారులతో కలిసి సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ మార్కెటింగ్ శాఖ డైరెక్టర్ కె సురేంద్ర మోహన్ ఐఏఎస్ మాట్లాడుతూ ఆసియా ఖండంలోని అత్యున్నత స్థాయి సమీకృత మార్కెట్ ఏర్పాటు చేయాలనే ఉద్దేశం ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి కి ఉన్నదని త్వరలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావుతో సమీక్ష సమావేశం నిర్వహించి కోహెడ మార్కెట్ కి పరిపాలన అనుమతులు మంజూరు చేస్తామని,కొద్దిరోజుల్లోనే ముఖ్యమంత్రి చేతుల మీదుగా శంకుస్థాపన కార్యక్రమం కూడా జరిపిస్తామని తెలియజేశారు. కోహెడ మార్కెట్లో పండ్లు,పాల ఉత్పత్తులు,డ్రై ఫ్రూట్స్,మాంసాహార ఉత్పత్తులు,పూలు వంటి ఉత్పత్తులకు అవకాశం ఉందన్నారు. దాదాపు 200 ఎకరాలలో 2900 వందల కోట్లతో ఇట్టి ప్రాజెక్ట్ నిర్మాణం చేపడుతున్నామని చెప్పారు. ఇక్కడ మార్కెట్ కి విచ్చేసే రైతులకు గాని వినియోగదారులకు గాని ఉత్పత్తులు అమ్ముకునే వర్తకులకు గాని ఎలాంటి అసౌకర్యం కలగకుండా అత్యున్నతస్థాయి సదుపాయాలు కల్పించేందుకు అవకాశం ఉందన్నారు. ఉత్పత్తులను నిల్వ ఉంచేందుకు అత్యున్నత స్థాయి కోల్డ్ స్టోరేజిలు ఏర్పాటు చేస్తామన్నారు. ప్రస్తుతం నడుస్తున్న బాటసింగారం తాత్కాలిక పండ్ల మార్కెట్లో అనేక ఇబ్బందులు ఎదురవుతున్నాయని దానిని అధిగమించేందుకు కోహెడ మార్కెట్ ని త్వరలోనే అందుబాటులోకి తెస్తామని తెలియజేశారు. ఈ యొక్క కార్యక్రమంలో గడ్డి అన్నారం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ చిలుక మధుసూదన్ రెడ్డి,రాష్ట్ర వ్యవసాయ మార్కెటింగ్ శాఖ అదనపు సంచాలకులు లక్ష్మణుడు,జాయింట్ డైరెక్టర్ మల్లేశం,జిల్లా మార్కెటింగ్ రిజిస్టర్ రియాజ్,కోహెడ మార్కెట్ కన్సల్టెంట్ ఉమామహేశ్వర రావు,వైస్ చైర్మన్ సిహెచ్ భాస్కరాచారి,మార్కెట్ సెక్రటరీ ఎల్ శ్రీనివాస్,పాలకవర్గ సభ్యులు బండి మధుసూదన్ రావు,రఘుపతి రెడ్డి,నరసింహ,జైపాల్ రెడ్డి,మచ్చేందర్ రెడ్డి,గణేష్ నాయక్,వెంకటేశం గుప్తా,ఇబ్రహీం,సిబ్బంది హర్ష,రాజ్ కుమార్,శ్రీనివాస్,విజయ్,మురళి,నయీమ్,శ్రీశైలం,జానమ్ తదితరులు పాల్గొన్నారు

# మత్తులో పినపాక... విచ్చలవిడిగా మద్యం అమ్మకాలు

**- పెడదారి పడుతున్న యువత**

**- పచ్చని సంసారాలను పాడు చేస్తున్న మద్యం**

**- వసూళ్ల మత్తులో ఎక్సైజ్ అధికారులు**

పినపాక,, పిబ్రవరి 23,,(తెలంగాణ పత్రిక) గిరిజనుల పేరుతోమద్యం లైసెన్స్ లు పొందిన కేటుగాళ్లు సిండికేట్ గా ఏర్పడి సిండికేట్ లో ప్రతి క్వార్టర్ మద్యంపై 30 రూపాయలు అదనం గా బెల్ట్ షాప్ యజమాని కోటర్ మద్యంపై 20 రూపాయలు అదనం గా సిండికేట్ యజమాని మరియు బెల్ట్ షాప్ యజమాని కలిపి మద్యం ప్రియుల వద్ద కోటర్ కి 50 రూపాయలు అధికంగా వసూల్ చేస్తున్నారు. నెలసరి మామూళ్లకు అలవాటు పడిన మణుగూరు ఎక్సైజ్ అధికారులు మౌనం పాటించడంతో పినపాక మండలంలో గుడుంబా మద్యం వంటి విక్రయాలు జోరుగా జరుగు తు న్నాయనే ఆరోపణలు కూడా గట్టిగా ఉన్నాయి. పినపాక లో ప్రతి గ్రామానికి నాలుగు బెల్టు షాపు లు ఏర్పడ్డాయి. అంటే మద్యం అమ్మకాలు ఎంత జరుగుతున్నాయో తెలుస్తోంది. అలాగే ఎక్సైజ్ అధికారుల పనితీరుకు ఇది నిదర్శనంగా చెప్పవచ్చు. పినపాక మండలంలోని బయ్యారం క్రాస్ రోడ్ లో ఎదురు ఎదురు గా ఉన్న రెండు వైన్ షాపులలో మద్యం దొరకకపోవడంతో సిండికేట్ నుండి వైన్ షాపుల పక్కనే ఉన్న బెల్టు షాపుల లో పగలు రాత్రి అని తేడా లేకుండానే విచ్చలవిడిగా మద్యం అమ్మకాలు జరుగుతున్నాయి.



పగలు, రాత్రి తేడా లేకుండా ఎల్లవేళలా మద్యం అమ్మ కాలు సాగుతున్నాయి. బెల్ట్ షాపులలో మద్యం ఏరులై పారుతున్నా ఎక్సైజ్ అధికారులు పట్టిం చుకోవడంలేదు. నూతనంగా ఎక్సైజ్ శాఖ మద్యం పాలసీని తీసు కొచ్చి ఎంఆర్పీ ధరలకే మద్యం విక్రయించేలా కల్తీ మద్యాన్ని అరికట్టేల చర్యలు తీసుకోవాల్సిన ఎక్సైజ్ అధికారులు నెలసరి ముడుపులకు అలవాటుపడినకారణంగా మత్తు పదార్థాలు విచ్చలవి డిగా సరఫరాఅవుతున్నాయని ఆయా గ్రామాల మహిళలు ఆవేదనచెందుతున్నారు. పినపాక మండలంలోనిగ్రామపంచాయతీలలో గ్రామాల పరిధిలో ఎటువంటి అనుమతులు లేకుండానే బెల్ట్ షాపులు ఏర్ప డినాయి.



అదేవిధంగా పినపాక మండల పరిధిలో గ్రామాల్లోని కూలి పనులు చేసుకునే నిరుపేదలు బెల్టు షాపులకు అలవాటు పడి కూలి పైసలు సైతం ఇంటికి తీసుక పోకుం డా నిత్యం మద్యం మత్తులో ఉంటున్నారు. 24 గంటలు బెల్ట్ షాపులు నడుపుతూ సొమ్ము చేసుకుంటు న్నారు. రోజు వారి కూలీలు పని ముగిస్తే చాలు బెల్ట్ షాపు ల్లోనే ‘ దర్శనమిస్తున్నారు. అదే అదునుగా భావించే బెల్టు షాపు యాజమానులు బీర్ సీసాపై 80 రూపాయలు అధికంగా వసూలు చేయడంతో మద్యం ప్రియుల జేబులకు భారీగా గండి పడుతుంది. దీంతో ప్రతి వీధిలోని కుటుం బాల్లో గొడవలు జరుగుతు న్నా యని బాధితులు పేర్కొంటున్నారు.

# అనుమానాస్పస్థితిలో ఇద్దరి ఆత్మహత్య...

**- ఒంటికి నిప్పంటించుకుని ఆత్మహత్య.**

**- మృతుల్లో ఒక పురుషుడు, ఒక మహిళ.**





కొండపాక, ఫిబ్రవరి 23,(తెలంగాణ పత్రిక):కొండపాక మండలం తిమ్మారెడ్డిపల్లి గ్రామ శివారులో రాజీవ్ రహదారి పక్కన ఓ వ్యక్తి ఓ మహిళతో పాటు ఒంటిపై కిరోసిన్ పోసుకొని ఆత్మహత్య చేసుకుని మృతి చెందిన సంఘటన శనివారం అర్ధరాత్రి చోటుచేసుకుంది. కుకునూరుపల్లి ఎస్సై శ్రీనివాస్ తెలిపిన వివరాల ప్రకారం. సిద్దిపేట పట్టణంలోని సాయి విద్యానగర్ కు చెందిన శిరోద్కర్ లక్ష్మి (55) , రంగారెడ్డి జిల్లా , ఘట్కేసర్ ఆదర్శనగర్ కు చెందిన టింగ్లేకర్ శ్రీధర్ (45) శనివారం అర్ధరాత్రి తిమ్మారెడ్డిపల్లి గ్రామ శివారులోని హెూటళ్ళ వద్ద రాజీవ్ రహదారి పక్కన ఒంటిపై కిరోసిన్ పోసుకొని నిప్పు అంటించుకుని ఆత్మహత్యకు పాల్పడ్డారు. ఇది గమనించిన స్థానికులు మంటలు ఆర్పి వారిని కాపాడే ప్రయత్నం చేసినప్పటికీ లక్ష్మి సంఘటన స్థలంలోని మృతిచెందగా 80 శాతం కాలిన గాయాలతో ఉన్న శ్రీధర్ ను టోల్గేట్ అంబులెన్స్ సిబ్బంది సిద్దిపేట ప్రభుత్వ దవాఖానకు తరలించగా చికిత్స పొందుతూ మృతి చెందాడు. మృతురాలు లక్ష్మికి భర్త మరణించగా శ్రీధర్ తో పాటు సిద్దిపేట లో కొంతకాలం ఓ ఇంటిలో కిరాయికి ఉండి అక్కడి నుంచి చేర్యాలకు వెళ్లారు. అయితే శ్రీధర్ అనారోగ్యంతో బాధపడుతూ పలు దవాఖానాల్లో వైద్యం తీసుకుంటున్న మెడికల్ రిపోర్టులు సంఘటన స్థలంలో లభ్యమయ్యాయని పోలీసులు తెలిపారు. అనారోగ్య కారణాలవల్లనే లక్ష్మి, శ్రీధర్ ఆత్మహత్యకు పాల్పడి ఉంటారని పోలీసులు అభిప్రాయపడుతున్నారు. ఇదివరకు కిరాయికి ఉన్నచోట శ్రీధర్ తన అక్క కొడుకు అని లక్ష్మి ఇంటి యజమానులతో చెప్పిందని పోలీసుల విచారణలో తెలిసింది. ఇద్దరూ ఒకేసారి ఆత్మహత్యకు పాల్పడడానికి గల కారణాలను గురించి పోలీసులు విచారణ చేస్తున్నారు. ఈ మేరకు కుకునూరు పల్లి ఎస్ఐ శ్రీనివాస్ కేసు నమోదు చేసుకొని విచారణ చేస్తున్నారు. మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం సిద్దిపేట ప్రభుత్వ దవాఖానకు తరలించారు.

## మంగళవారం నాడు కావ్యావిష్కరణ



కొండపాక, ఫిబ్రవరి 23, (తెలంగాణ పత్రిక): కొండపాక మండలం మర్పడగలోని శ్రీ విజయదుర్గా సమేత సంతాన మల్లికార్జున స్వామి క్షేత్రంలో ఈ నెల 25 వ తేదీ మధ్యాహ్నం మూడున్నర గంటలకు విబుధ సంసర్గ మర్పడ్గ విజయదుర్గ పద్య కదంబం ఆవిష్కరణ మహోత్సవం జరుగుతుందని కృష్ణం వందే జగద్గురుం సాహితీ పరిషత్ అధ్యక్షులు ప్రముఖ కవయిత్రి సరస్వతీ రామశర్మ, రామం భజే శ్యామలం అధ్యక్షుడు సింగీతం నరసింహారావు తెలిపారు. కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొనన్ను సిద్ధిపేట జిల్లా విద్యాశాఖాధికారి శ్రీనివాస రెడ్డికి, మున్సిపల్ కమిషనర్ అశ్విత్ కుమార్ లకు ఆహ్వాన పత్రిక అందజేసినట్లు వారు తెలిపారు. వివిధ ప్రాంతాలకు చెందిన అరవై నాలుగు మంది కవులు విబుధ సంసర్గ మర్పడ్గ విజయదుర్గ అన్న మకుటంతో రచించిన పద్యాలను పద్యకదంబంగా ప్రచురించామని వారు తెలిపారు. మర్పడగ క్షేత్రంలో జరుగనున్న శివరాత్రి ఉత్సవాల్లో భాగంగా విజయదుర్గా మాత చారిటబుల్ ట్రస్ట్ సహకారంతో ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నామని సాహితీ ప్రియులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

## బంగారం చోరీకి పాల్పడిన కేసులో ముగ్గురు రిమాండ్



హుజూర్ నగర్ నియోజక వర్గ ఇన్చార్జి, ఫిబ్రవరి 23 (తెలంగాణ పత్రిక) సూర్యాపేట జిల్లా హుజూర్ నగర్ నియోజకవర్గ పరిధిలోనీ మఠంపల్లి మండలంలో తాళం వేసి ఉన్న ఇండ్లనే టార్గెట్ చేసి ఇంటితాళం పలుగలగొట్టి దొంగతనానికి పాల్పడిన ముగ్గురు వ్యక్తులను పోలీసులు అరెస్టు చేసి ఆదివారం రిమాండ్‌కు తరలించారు. హుజూర్ నగర్ పోలీసుస్టేషన్ ప్రాంగణంలో సీఐ చరమంద రాజు తెలిపిన వివరాల ప్రకారం మఠంపల్లి మండలంలో చోరీకి పాల్పడిన నిందితుల దగ్గర వారి వద్ద నుండి రెండు లక్షల 30 వేల రూపాయల బంగారం స్వాధీన పరుచుకొని మఠంపల్లి ఎస్సై బాబు సమక్షంలో రిమాండ్ కు తరలించారు.

## బ్రహ్మోత్సవం..! అంతా సిద్ధం..!



**- రుద్రేశ్వరాలయంలో వార్షిక బ్రహ్మోత్సవాలు**
**- ఉత్సవాలకు ముస్తాబైన ఆలయం**

కొండపాక, ఫిబ్రవరి 23,(తెలంగాణ పత్రిక):గజ్వేల్ నియోజకవర్గంలోని కొండపాక మండల కేంద్రంలో రుద్రేశ్వర ఆలయ వార్షికోత్సవానికి అంతా సిద్ధం అయింది. వందల సంవత్సరాల చరిత్ర కలిగిన రుద్రేశ్వరాలయంలో వార్షిక బ్రహ్మోత్సవాలు ఈనెల 25 నుంచి 27 వరకు మూడు రోజుల పాటు ఉత్సవాలు వైభవోపేతంగా జరుగనున్నాయి. మంగళవారం వార్షిక బ్రహ్మోత్సవాలు గురు మదనానంద సరస్వతీ పీఠం పీఠాధిపతి మాధవానంద సరస్వతి స్వామి అంకురార్పణ చేసి ఉత్సవాలను ప్రారంభించనున్నారు. అలాగే మహాన్యాస పూర్వక శత రుద్రాభిషేకం జరుగుతుంది. శుక్రవారం మహా శివరాత్రి మహోత్సవం సందర్భంగా ఉదయం 6 గంటల నుంచి రుద్రేశ్వరుడికి సంతత ధార మహాభిషేకం, రుద్ర హవనం, సహస్ర లింగార్చన, సహస్ర దీపాలంకరణ, స్వామివారి సేవ రాత్రి లింగోద్భవ కాలంలో పార్వతీ పరమేశ్వరుల కల్యాణోత్సవం జరుగనున్నాయి. ఉత్సవాల ముగింపు రోజైన గురువారం ప్రత్యేక అభిషేకం, అర్చన, సహస్ర ఘటాభిషేకం, బ్రహ్మోత్సవాల సమాపనోత్సవం అనంతరం అన్నదాన కార్యక్రమాలు నిర్వహించనున్నారు. ఉత్సవాలకు అన్ని ఏర్పాట్లు చేసినట్లు నిర్వాహకులు తెలిపారు. ఉత్సవాల్లో పాల్గొని స్వామివారి కృపకు పాల్గొనాలని కోరారు.

# చాకలి మంగమ్మ పై పోలీస్ వేధింపులు అరికట్టాలి





పినపాక,, పిబ్రవరి 23,,(తెలంగాణ పత్రిక) అగ్రకుల చెందిన కోటేశ్వరావు 16 తులాల బంగారం పోయిందని తన ఇంట్లో చాకలి పని చేసే మంగమ్మ పై పోలీస్ కేసు పెడితే పోలీసు వారు,నెల రోజులు పాటు స్టేషన్లు చుట్టు తిప్పడం సరైన పద్ధతి కాదు నేరం జరిగితే 41 నోటీస్ ఇచ్చి కేసు కట్టి కోర్టుకు పంపాలి. జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ముదిగొండ రాంబాబు చిటికెన ముసలయ్య డిమాండ్ ఆదివారం పాల్వంచలో జరిగిన రజక వృత్తిదారుల సంఘం జిల్లా కమిటీ పాల్వంచ పట్టణ అధ్యక్ష కార్యదర్శులు నంద్యాల వెంకటేశ్వర్లు యాదగిరి అధ్యక్షతన జరిగింది ఈసమావేశంలో ముఖ్య అతిథులుగా రజక వృత్తిదారుల సంగం జిల్లా అధ్యక్షుడు కార్యదర్శులు ముదిగొండ రాంబాబు చిటికెన ముసలయ్య పాల్గొని మాట్లాడుతూఅశ్వాపురం గ్రామానికి చెందిన కొర్లకుంట కోటేశ్వరరావు (కులం)కమ్మ అగ్రకులానికి చెందిన వారి ఇంట్లో రజక పని చేసుకుంటున్న అశ్వాపురం గొల్లగూడెం గ్రామానికి చెందిన నిరుపేద రజక మహిళపై 16 తులాల బంగారం పోయిందని అనుమానంతో ఆమెపై వారు పోలీస్ కేసు పెడితే తమరు వారిపై కేసు కట్టక నిర్ధారణ చేయక, నెల రోజులు నుండి పోలీస్ స్టేషన్ చుట్టూ తిట్టు భయాందోళన గురి చేయటం అనేది సరైన పద్ధతి కాదన్నారు. అక్కనపల్లి మంగ %o%/0 వీరన్న 43 సం" అశ్వాపురం మండలం గొల్లగూడెం గ్రామ వాస్తవ్యరాలు గత నాలుగు సంవత్సరాల క్రితం నుండి అశ్వాపురం గ్రామానికి చెందిన కొర్లకుంట కోటేశ్వరరావు %o%/0 వెంకటప్పయ్య 55 సంవత్సరాలు కులం (కమ్మ) అనువారికి ఇంటి పని, బట్టలు ఉతకడం చేస్తుంది. 21-1-2025 న తన యజమాని భార్య ఊరు వెళ్లి వచ్చినాక మంగమను ఏమీ అనక రెండు రోజుల తర్వాత జనవరి 26 వ తారీకు మంగమ్మ తన కూతురి ఇంటికి వెళితే ఆరోజు ఆమెను రమ్మని పిలిపించి మా ఇంట్లో 16 తులాల బంగారం పోయిందని నువ్వే తీసావ్ అంటూ ఆమె మీద గొడవకు దిగగా నేను తీయలేదని నాకే పాపం తెలియనే తెలియదని తేల్చి చెప్పిన28 -1 -2025న తమరు పరిధిలో పోలీస్ కేసు అనుమానంగా ఇచ్చి ఉన్నారు ఆనాటి నుండి ఈనాటి వరకు తమరు పరిధిలో ఆ బంగారం నువ్వే దొంగలించావని ఒప్పుకుమని తమరు అంటున్నారని మా వద్దు తెలియపరిచింది. నేను ఎటువంటి దొంగతనం చేయలేదని ప్రాధేయపడుతున్నది. అయినా పోలీసు వారు జనవరి నెల 28 వ తారీకు నుండి ఉదయం 9 గంటలకు పోలీస్ స్టేషన్ రావాలని సాయంత్రం 9 గంటలకు జమానత్ మీద వెళ్లాలని ఈరోజు వరకు పంపిస్తున్నారని మా ఆఫీసు నందు తెలియపరిచినది..వాస్తవానికి 16 తులాల బంగారం అంటే సుమారు 20 లక్షల రూపాయలు బీరువాలో లాకర్లో పెట్టుకోవాల్సిన సొమ్మును ఇటువంటి సేఫ్టీ గాని అలమరులలో బట్టలలో పెట్టానని చెప్పడం అనేది సందేహంగా ఉన్న విషయం సుమారు 20 లక్షల బంగారాన్ని ఊరికి వెళ్లేటప్పుడు ఎటువంటి సేఫ్టీ లేకుండా భార్యాభర్తలు మాట్లాడుకోకుండా ఉండటం అనేది ఆలోచించే విషయం ,బంగారం నష్టపోయిన విషయం వస్తం అయ్యుండొచ్చు కానీ నిరుపేద రజక కుటుంబానికి చెందిన మహిళలు బట్టలు ఉతకడం ఇంటి పని చేసుకోవటం అనేది జీవనోపాధిగా బ్రతుకుతుంటారు ఇది తరతరాల నుంచి వస్తున్న ఆచారం చాకలి అంటేనే ప్రతి ఇంటికి ఆడబిడ్డగా కొలవబడతారు నీతిగా ప్రతి ఇంట్లో నిజాయితీగా తిరుగుతుంటారు అర్థం చేసుకోవాలి కోరుతున్నాం, వేధించటం కరెక్ట్ కాదు ఆమె నిజంగా దొంగతనం చేసి ఉంటే అన్ని కోణాల్లో ఎంక్వయిరీ చేసి నిజాలు నిగ్గు తేల్చండి కేసు కోర్టుకు పంపండి ఎటువంటి నోటీసులు ఇవ్వకుండా ఒక నిరుపేద రజక మహిళను నెల రోజులు పాటు ఈ విధంగా హింసించటం సరైన పద్ధతి కాదు ఆమె కరుడుగట్టిన తీవ్రవాది కాదు సామాన్య రజక కుటుంబానికి చెందిన మన ఇళ్లలో ఇళ్లల్లో బట్టలు ఉతికే సాకలి పనిమనిషి ఈ వృత్తి 20 సంవత్సరాల నుండి అదే గ్రామంలో రజక పని చేసుకొని జీవిస్తున్న మహిళ కావునఆమెపై కేసు అయినా కట్టి కోర్టుకు పంపండిలేదా పోలీస్ స్టేషన్ కి పిలిపించటం ఆపండి నెల రోజులు ఒక కుటుంబం ఎటువంటి పని చేయకుండా బ్రతకడం అంటే ఈ రోజుల్లో ఎంత కష్టమో అర్థం చేసుకోవాలని కోరుకుంటున్నాము ఈ విషయంపై పోలీసు వారు స్పందించకపోతే ఉన్నత అధికారు దృష్టికి ఈ విషయాన్ని తెలియపరుస్తామని అన్నారు- ఆమె, ఆమె కుటుంబ సభ్యులు ఏ విషయంపై మనస్థాపకు గురై ఆ కుటుంబంలో ఎవరైనా ఆత్మహత్య చేసుకుంటే దానికి బాధ్యులు మీరే అవుతారని తెలియపరుస్తున్నాము. అన్నారు ఈ కార్యక్రమంలో,నాగయ్య నాగేశ్వరరావు రామ తులసి, రాజు,గణేష్ హరినాథ్ బాబు రమేష్,శ్రావణి తదితరులు పాల్గొన్నారు

# కేంద్రం బడ్జెట్... కార్పొరేట్ శక్తులకే అనుకూలంగా ఉంది

**- సిఐటియు రాష్ట్ర కార్యదర్శి పద్మశ్రీ.**
**- సిఐటియు, వ్యవసాయ కార్మిక సంఘం, రైతు సంఘం ఆధ్వర్యంలో జిల్లా సెమినార్.**




సిద్దిపేట జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 23 (తెలంగాణ పత్రిక): కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ కార్మిక, ప్రజావ్యతిరేక బడ్జెట్ అని బిజెపి ప్రభుత్వం కార్పొరేట్ శక్తులకు అనుకూలంగా బడ్జెట్ రూపొందించారని సిఐటియు రాష్ట్ర కార్యదర్శి పద్మశ్రీ ఆవేదన వ్యక్తం చేశారు. ఏందో విధివిధానాల విధానాల వలన కార్మికుల, రైతుల, కూలీలతో పాటు సాధారణ ప్రజానీకంపై మోయలేని భారాలు పడతాయని ఆమె అన్నారు. కేంద్ర బడ్జెట్ కార్మికుల, కర్షకులపై ప్రభావం అనే అంశంపై సిఐటియు,రైతు, వ్యవసాయ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో కార్మిక కర్షక భవన్ సిద్దిపేటలో జిల్లా సెమినార్ ఆదివారం నిర్వహించారు. ఈ సెమినార్ లో ముఖ్య అతిథిగా పద్మశ్రీ పాల్గొని మాట్లాడారు. 2025 ఫిబ్రవరి ఒకటిన కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ప్రవేశపెట్టిన బడ్జెట్ తో బిజెపి ప్రభుత్వ కార్మిక కర్షక ప్రజా వ్యతిరేక వైఖరి మరోసారి వెల్లడైందని అన్నారు. దేశంలో సామాన్య ప్రజలపై భారాలను మోపుతూ కార్పొరేట్ సంస్థలకు వూడిగం చేసే మోడీ సర్కార్ కార్మిక రైతు ప్రజా వ్యతిరేక బడ్జెట్ను ప్రజలంతా నిరసించాలని పిలుపునిచ్చారు. 50 లక్షల 65 వేల 345 కోట్లతో కేంద్ర బడ్జెట్ను ప్రవేశపెట్టారని, ఇందులో 12 లక్షల 76 వేల 338 కోట్లు 25. 2 శాతం ప్రభుత్వం చేసిన అప్పులకు వడ్డీలకే చెల్లింపులకు కేటాయించారని విమర్శించారు. బడ్జెట్ లోటును పోల్చుకునేందుకు ప్రభుత్వ రంగ సంస్థల్లోని 47 వేల కోట్ల విలువచేసే వాటాలను విక్రయించాలని ప్రతిపాదించారన్నారు. ప్రభుత్వ రంగాన్ని పూర్తిగా కార్పోరేట్ మయం చేసే విధంగా బడ్జెట్ లోటును పోల్చుకునే పేరుతో ప్రైవేటీకరణకు తెరలేపారని ఆందోళన వ్యక్తం చేశారు. భీమా రంగంలో 74 శాతం నుండి 100 శాతం వరకు విదేశీ పెట్టుబడులను అనుమతిస్తూ దేశీయ భీమారంగాన్ని ప్రమాదంలో పడేశారని అన్నారు. కేంద్ర బడ్జెట్ లో పారిశ్రామిక రంగానికి 5300 కోట్లు మాత్రమే కేటాయించడం అన్యాయమని 202425 బడ్జెట్లో 5624 కోట్లు కేటాయించగా ఈసారి 324 కోట్లు భారీ కోత విధించిందని అదే సమయంలో పారిశ్రామికవేత్తల రాయితీల కోసం మాత్రం 13.145 కోట్లు కేటాయించారని... దీంతో ఇది కార్పొరేట్ల ప్రభుత్వమా ప్రజా ప్రభుత్వమా అని ప్రశ్నించారు. వ్యవసాయ రంగం బడ్జెట్ అంటూనే మోడీ ప్రభుత్వం గతంలో కంటే వ్యవసాయ రంగానికి గతం కన్నా పదివేల కోట్లు తగ్గించారని ఎరువుల సబ్సిడీకి 11 వేల కోట్లు తగ్గించారని పెండింగ్ ప్రాజెక్టుల కోసం ఏమాత్రం నిధులు కేటాయించలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. మోడీ ప్రభుత్వం దారిద్రరేఖ దిగువ నుండి 25 కోట్ల మందిని పైకి తీసుకువచ్చామని పేదరికం నుంచి బయటపడేసామని చెబుతూనే 2029 సంవత్సరం వరకు 80 కోట్ల మందికి ఐదు కిలోల చొప్పున బియ్యం పంపిణీ చేస్తామని చెప్పడం పేదరిక నిర్మూలన కోసం కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ఏ మేరకు చిత్తశుద్ధితో పనిచేస్తుందో ఈ గణాంకాల ద్వారా అర్థమవుతుందని పేరుకు దేశం వెలిగిపోతుందని చెప్పడం తప్ప రోజురోజుకు పేదరికం పెరిగిపోతుందని, నిత్యవసర వస్తువుల ధరలు విపరీతంగా పెంచి పేదలపై భారాలు వేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఉపాధి హామీ చట్టానికి గత సంవత్సరం మాదిరిగానే ఈ సంవత్సరము కూడా 86 వేల కోట్ల రూపాయలు మాత్రమే కేటాయించి ఉపాధి హామీ చట్టాన్ని నిర్వీర్యం చేసే విధంగా కుట్రలు చేస్తున్నారని గ్రామీణ పేదలకు ఉపాధి గ్యారెంటీ అనిపిస్తున్న జాతీయ గ్రామీణ ఉపాధి పథకాన్ని రోజురోజుకు నీరుగారుస్తున్నారని అన్నారు. ఇది ముమ్మాటికి ప్రజాభిక్ష బడ్జెట్ అని తెలియజేశారు. విద్య వైద్య రంగాలను పూర్తిగా నిర్లక్ష్యం చేశారని గ్రామీణ అభివృద్ధికి నిరుద్యోగ సమస్య పరిష్కారానికి సేవా రంగాలకు భారీ కోత విధించి సంక్షేమ పథకాలను క్రమక్రమంగా కత్తిరించే విధంగా బడ్జెట్ రూపొందించారని కార్పొరేట్లకు అనుకూలమైన విధానాలను బడ్జెట్లో రూపొందించారని ఈ విధానాలకు వ్యతిరేకంగా కార్మికులు కర్శకులు కూలీలు ఈ విధానాలపై పోరాటాలకు సిద్ధం కావాలని బడ్జెట్ ను ప్రజలకు అనుకూలంగా సవరించి అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ సెమినార్ కు సిఐటియు జిల్లా అధ్యక్షులు సందబోయిన ఎల్లయ్య, రైతు సంఘం రాష్ట్ర నాయకులు నక్కల యాదవ రెడ్డి, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు కొంగరి వెంకట మావో లు అధ్యక్ష వర్గంగా వ్యవహరించారు. సెమినార్ లో సిఐటియు జిల్లా కార్యదర్శి కాముని గోపాలస్వామి, తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి రాళ్ల బండి శశిధర్, తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి శెట్టిపల్లి సత్తిరెడ్డి, సిఐటియు, రైతు, వ్యవసాయ కార్మిక సంఘాల నాయకులు గోడ్డుబర్ల భాస్కర్, చల్లారపు తిరుపతిరెడ్డి, తాడూరి రవీందర్, నాచగోని వేణుగోపాల్, మూడోజు కనక చారి, సంధింటి రంగారెడ్డి, మామిడాల కనకయ్య, గౌరై శ్రీనివాస్, లింగంపేట ఎల్లయ్య, ఆముదాల నర్సిరెడ్డి, గుండ్ర రవీందర్, ఆరుట్ల రవీందర్, రేపాక కుమార్, ప్రభాకర్, అంజయ్య, సుమన్, దాసరి బాలస్వామి తదితరులు పాల్గొన్నారు.

# నవాబుపేటలో పూర్వ విద్యార్థుల 25వ సిల్వర్ జూబ్లీ వేడుకలు

**- 25ఏండ్లకు ఒకే వేదికపై కలుసుకున్న 2000-01వ 10వ తరగతి విద్యార్థులు..**
**- నాడు చదువు చెప్పిన గురువులకు ఆత్మీయ సత్కారం...**
**- ఆడుతూ పాడుతూ చిన్ననాటి జ్ఞాపకాలను గుర్తు చెసుకున్న పూర్వవిద్యార్థులు..**



చిగురుమామిడి,ఫిబ్రవరి23 (తెలంగాణ పత్రిక):కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలం నవాబుపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 2000-2001వ 10వ తరగతికి చెందిన దాదాపు 50మంది పూర్వ విద్యార్థులు ఒకే వేదికపై ఆదివారం కలిశారు.చిన్ననాటి స్నేహితులతో కలిసి చదువుకున్న అదే ప్రభుత్వ పాఠశాలలో సోషల్ మీడియాను వేదికగా కలుసుకొని ఆత్మీయ సమ్మేళనం ఏర్పాటు చేసుకున్నారు.గత జ్ఞాపకాలను గుర్తు చేసుకొని రోజంతా సంతోషంగా ఆడుతు పాడుతు గడిపారు.చిన్ననాడు చేసిన అల్లరి పనులు,గడచిన రోజులను,ప్రస్తుతంచేస్తున్నఉద్యోగాలు,కుటుంబపరిస్థితులు,జీవనోపాధిగురించిఒకరినొకరుపలకరించుకున్నారు.కుటుంబ సమస్యలు,ఉద్యోగాలు,బిజీబిజీ జీవితంలోను అందరూ ఒకే చోట కలవడంతో పండగ వాతావరణం నెలకొంది.నాడు చదువు చెప్పిన గురువులను పిలిపించుకొని శాలువాలు కప్పి మెమెంటోలు అందజేసి గురువుల ఆశీర్వాదం తీసుకున్నారు.అందరూ కలిసి సహపంక్తి భోజనాలు చేసి ఉత్సాహంగా ఉల్లాసంగా గడిపారు.సంతోషంలోనే కాకుండా ఎవరికిఎలాంటిఆపదవచ్చినతోచినసహాయంచేద్దాంఅనిచెప్పారు. ఈకార్యక్రమంలోగురువులురాజిరెడ్డి,సురేందర్,రాజిరెడ్డి,హరికిషన్,శ్రీవాణి,గట్టు వెంకటస్వామి, పూర్వపు విద్యార్థులు కుమ్మం తిరుపతి,కొక్కిస సత్యనారాయణ,కొత్తపల్లి సంతోష్,పిల్లి సంపత్,కశపాక బాబు,కేసిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి,కూరెళ్ళ వేణు,శ్రీమతి,శ్యామల,శ్రీలత,సరిత,రమాదేవి,జ్యోతి,సరోజన,రేణుక,యాద,జ్యోతి,నాంపల్లి రమేష్,తదితరులు పాల్గొన్నారు.

# నెల్లికుదురు లో"వి.బి"ఫంక్షన్ హాల్ ప్రారంభం..

నెల్లికుదురు,విశ్వంభర: మండల కేంద్రం నెల్లికుదురు పట్టణంలో ప్రముఖ ఆర్యవైశ్య సంఘం నాయకులు వేముల బాబ్జి కి చెందిన నూతన హంగులతో ఏర్పాటైన 'వి.బి'ఫంక్షన్ హాల్ ఆదివారం ప్రారంభించారు.బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు మాజీ ఎంపీ మాలోతు కవిత, మాజీ ఎమ్మెల్యే బానోతు శంకర్ నాయక్ తదితరులు వేర్వేరుగా హాజరయ్యారు.ఈ సందర్భంగా ప్రొప్రైటర్ బాబ్జి-సుజాత దంపతులు కుటుంబం నిర్వహించిన సత్యనారాయణ వ్రతకల్పంలో పాల్గొని స్వామి ఆశీస్సులు పొందారు. అనంతరం వారు మాట్లాడుతూ..పలు గ్రామాలకు కేంద్రంగా ఉన్న నెల్లికుదురులో ప్రజావసరాల ను గుర్తించి ఫంక్షన్ హాల్ అందుబాటులోకి తేవడం తేవడం పట్ల బాబ్జిని అభినందించారు. ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల



అధ్యక్షులు వెంకటరెడ్డి మాజీ జెడ్పిటిసి శ్రీనివాస్ రెడ్డి, ఆర్యవైశ్య సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# దేవాలయ న్యూస్ కవరేజ్ కి వచ్చేవారు మీడియా పాసులు చూపిస్తే చాలు

## - ఆలయ ఈ ఓ కొండారెడ్డి

హుజూర్ నగర్, నియోజక ఇన్చార్జి,ఫిబ్రవరి 23, (తెలంగాణ పత్రిక)మేళ్లచెరువు మండల కేంద్రములో వేంచేసియున్న శ్రీ స్వయంభు శంభులింగేశ్వర స్వామి దేవస్థానము నందు తేదీ: 08-03-2024 నుండి 12-03-2024 వరకు జరుగు మహాశివరాత్రి జాతరలో ఆలయం లోపలకు న్యూస్ కవరేజి కొరకు వచ్చే ఎలక్ట్రానిక్ అండ్ ప్రింట్ మీడియా విలేకరులు



వారి వెంట అక్రిడిటేషన్ కార్డు గాని, లేదా పత్రికా/ మీడియా సంస్థ జారీచేసిన గుర్తిపు కార్డు ఆలయ ప్రాంగణంలో డ్యూటీలోయున్న సిబ్బందికి చూపితే ఆలయం లోపలికి అనుమతించబడుననీ. ప్రెస్ కు ప్రత్యేకముగా జారీచేసే పాసులను నిలిపివేసి మిత్రుల సౌలభ్యము కోసం ఈ రకమైన మార్పులు చేయబడినవి ఆలయ ఈ ఓ కొండారెడ్డి తెలిపారు.

# చిన్నారులను ఆశీర్వదించిన మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి...

నల్లబెల్లి ఫీబ్రవరి 23 (తెలంగాణ పత్రిక) నల్లబెల్లి మండల%శీ% వేదనగర్ బిఆర్ ఎస్ పార్టీ నాయకులు పెల్లి రాజు- సుమలత గార్ల కుమారులు పెల్లి అభిలాష్, రామ్ లక్ష్మణ్, గార్ల దోతీ ఫంక్షన్ కార్యక్రమానికి హాజరై చిన్నారులను ఆశీర్వదించిన నర్సంపేట మాజీ శాసన సభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి రుద్రగూడెం గ్రామ పార్టీ నాయకులు అంబి రాజు - రజిత గార్ల కుమార్తె దివ్య - అరుణ్ వివాహానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన నర్సంపేట మాజీ శాసన సభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి ఈ కార్యక్రమంలో మండల పార్టీ అద్యక్షులు, మాజీ ఎంపీపీ, పిఎసిఎస్ చైర్మన్,మాజీ వైస్ ఎంపీపీ,క్లస్టర్ బాధ్యులు, గ్రామ పార్టీ ముఖ్య నాయకులూ పాల్గొన్నారు.




# పట్టభద్రులు, ఉపాధ్యాయులు ఎమ్మెల్సీ ఓటును సద్వినియోగం చేసుకోవాలి...

## - రాయపోల్ తహసిల్దార్ దివ్య.

దుబ్బాక ప్రతినిధి, ఫిబ్రవరి23(తెలంగాణ పత్రిక):పట్టభద్రులు, ఉపాధ్యాయలు ఎమ్మెల్సీ ఓటర్ జాబితాలో పేరు నమోదు చేసుకున్న ఓటరులందరికి బిఎల్ఓ ల ఆధ్వర్యంలో ఓటర్ స్లిప్పులు పంపిణీ చేయడం జరుగుతుందని ఆదివారం రాయపోల్ తహసిల్దార్ దివ్య తెలిపారు.మండల పరిధిలో ఓటర్ స్లిప్పుల పంపిణీని పరిశీలించారు.ఈ సందర్భంగా తహసిల్దార్ మాట్లాడుతూ మండలంలోని అన్ని గ్రామాలలో, ఎమ్మెల్సీ, ఓటర్ స్లిప్పులు వచ్చిన వారికి ఇంటింటికి తిరిగి బిఎల్వోలు, ఓటర్ స్లిప్పులను పంపిణీ చేయడం జరుగుతుంద న్నారు.మండలవ్యాప్తంగా పట్టభద్రుల ఎమ్మెల్సీ ఓటర్లు 506, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఓటర్లు 19 మంది ఉన్నారు.ఫిబ్రవరి 27న ఉదయం 8 గంటల నుంచి సాయంత్రం 4గంటల వరకు పోలింగ్ నిర్వహించడం జరుగుతుందన్నారు. పట్టభద్రులు, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఓటర్ జాబితాలో పేరు నమోదు చేసుకున్న ఓటర్లందరూ తప్పనిసరిగా తమ ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవలన్నారు. ఎన్నికల కమిషన్ సూచించిన ధృవీకరణ పత్రాలను, ఓటర్ స్లిప్ తో పాటు పోలింగ్ రోజున తీసుకువెళ్ళి ఓటు వెయ్యాలన్నారు.

# నానో" యూరియాను సరఫరా చేయాలి



## - మాజీ వ్యవసాయ వర్సిటీ సభ్యులు వెల్ముల రాంరెడ్డి

కొడిమ్యాల ఫిబ్రవరి 23. తెలంగాణ పత్రిక. .యూరియా కొరతగా ఉందని వార్తలువస్తున్నందున, కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు యూరియాను ఉత్పత్తి చేస్తున్న అన్నికంపనీలను, నానో (లిక్విడ్) ద్రవరూప యూరియాను ఉత్తత్నిచేయాలని ఆదేశించి,వీలైనంత తొందరగా,500 మిల్లీలీటర్ల డబ్బాలద్వారా రైతులకు అందించినట్లైతే ముఖ్యంగా కీలకదశలోనున్న'వరి'వంట లో దిగుబడి తగ్గకుండా ఉంటుందని,పైగా రవాణాపరంగా ఇటు రైతులకు అటు కంపనీలకు




సులువైతుందని,ద్రవరూప యూరియాను 'పిచికారీ" చేసినా, చిన్న గుళికల రూపంలోఉండే యూరియాను వేర్లుకు అందేలా రైతులు పంటలో చల్లుకున్నా,పంట దిగుబడిలో తేడాఉండదని,శాస్త్రవేత్తలు సూచించడం రైతులు గమవించాలని మాజీ వ్యవసాయ వర్సిటీ సభ్యులు వెల్ముల రాంరెడ్డి వివరించారు.

# టీజీ సెట్ పరిక్షా కేంద్రంను ఆకస్మికంగా తనిఖీ

## - జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్.

భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి ఫిబ్రవరి 23 (తెలంగాణ పత్రిక)కొత్తగూడెం: భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నవభారత్ తెలంగాణ సోషల్ వెల్ఫేర్ పాఠశాలలో నిర్వహించిన టీ జీ సెట్ పరీక్ష కేంద్రాన్ని ఆదివారం జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ ఆకస్మికంగా తనిఖీ చేశారు.తెలంగాణ గురుకుల విద్యాలయాల్లో 5వ తరగతి ప్రవేశాలకు సంబంధించి మరియు 6 7 8 9 తరగతులకు సంబంధించి బ్యాక్ లాక్స్ కొరకు ఆదివారం పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ పాఠశాలలో విద్యార్థులకు అందిస్తున్న సౌకర్యాలను పరిశీలించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయాల సంస్థ ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహిస్తోన్న సోషల్ వెల్ఫేర్, ట్రైబల్ వెల్ఫేర్, బీసీ వెల్ఫేర్, గురుకుల విద్యాలయ సంస్థల్లో ప్రవేశాల కోసం 2025-26 విద్యా సంవత్సరానికి సంబంధించి పరీక్ష నిర్వహించడం జరిగిందని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ పరీక్ష కేంద్రంలోని అన్ని తరగతులకు పరిశీలించి, విద్యార్థులు పరీక్ష రాసే



విధానాన్ని గమనించారు.విద్యార్థులకు త్రాగునీరు అందుబాటులో ఉంచాలని పరీక్షకు హాజరయ్య విద్యార్థులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని అధికారులను ఆదేశించారు. పరీక్ష కేంద్రానికి 460 మంది విద్యార్థులు కేటాయించగా అందులో 444 మంది విద్యార్థులు హాజరయ్యారని అధికారులు కలెక్టర్ కు తెలిపారు.

# పోలీస్ కార్యాలయం సమీపంలో నడిగట్ల మహేష్ పై దాడి

కొడిమ్యాల ఫిబ్రవరి 23. తెలంగాణ పత్రిక. .కొడిమ్యాల మండల కేంద్రంలో తేదీ 23-02-2025 రోజున కొడిమ్యాల గ్రామానికి చెందిన నడిగట్ల మల్లేశం తండ్రి గంగారం యొక్క ఫిర్యాదు ఏమనగా అతని చిన్న కొడుకు అయినా నడిగట్ల హరీష్ శివరాత్రి మౌనికను ఐదు రోజుల క్రితం ప్రేమ వివాహం చేసుకున్నాడని కులాంతర వివాహం ఇష్టం లేని శివరాత్రి మౌనిక యొక్క కుటుంబ సభ్యులు మరియు బంధువులు స్థానిక పోలీస్ కార్యాలయం సమీపంలో నడిగట్ల హరీష్ యొక్క అన్న నడిగట్ల మహేష్ పై దాడి చేయగా మహేష్ కు స్వల్ప రక్త గాయాలు అయినవి అని దరఖాస్తు ఇవ్వగా కొడిమ్యాల ఎస్సై కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు.

# మూఢనమ్మకాలపై పోలీస్ కళాబృందాలచే ప్రజలకు అవగాహన

## - వెల్దుర్తి ఎస్ఐ రాజు

వెల్దుర్తి మండల ప్రతినిధి ఫిబ్రవరి23 తెలంగాణ పత్రికమెదక్ జిల్లా వెల్దుర్తి మండలం శేరిల్లా గ్రామంలో శనివారం పోలీసు కళాబృందం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. జిల్లా ఎస్పీ ఉదయ్ కుమార్ రెడ్డి ఆదేశాల మేరకు స్థానిక ఎస్సై రాజు, పోలీసు కళాబృందం చే మత్తు పదార్థాల నివారణ, సైబర్ నేరాలు, ట్రాఫిక్ నిబంధనలు, బాణామతి, మూఢనమ్మకాలపై పాటల రూపంలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. అపరిచిత వ్యక్తులు గ్రామాల్లో సంచరిస్తే పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు.



# పట్టభద్రులు నరేందర్ రెడ్డిని గెలిపించి కాంగ్రెస్ ను ఆశీర్వదించండి

## - బీ సీ, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్

చొప్పదండి, తెలంగాణ పత్రిక, ఫిబ్రవరి 23.పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి నరేందర్ రెడ్డికి మద్దతుగా చొప్పదండి మండల కేంద్రంలో శాసనసభ్యులు మేడిపల్లి సత్యంతో కలిసి రాష్ట్ర బిసి రవాణా మంత్రివర్యులు పొన్నం ప్రభాకర్ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తెలంగాణ ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత అన్ని వర్గాల సంక్షేమమే ధ్యేయంగా పని చేస్తున్నామని, హామీ ఇచ్చిన ప్రకారం ఆరు గ్యారంటీలను అమలు చేసి చూపిస్తామన్నారు. పట్టభద్రుల ఎన్నికల్లో నరేందర్ రెడ్డిని గెలిపించి కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఆశీర్వదిస్తే మరింత ఉత్సాహంగా ముందుకెళ్తామని, ప్రతిపక్షాల తప్పుడు ప్రచారాలను నమ్మొద్దని ప్రభుత్వాన్ని బదనాం చేయడానికి బి ఆర్ ఎస్ , బీజేపీ పార్టీలు ఏకమయ్యాయని అన్నారు. ఎమ్మెల్యే సత్యం మాట్లాడుతూ నరేందర్



రెడ్డిని గెలిపిస్తే ప్రభుత్వానికి, పట్టభద్రులకు వారధిగా పని చేస్తారని తెలిపారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# బైక్ అదుపుతప్పి మందమర్రి వాసి మృతి

మందమర్రి టౌన్ ఫిబ్రవరి 23 (తెలంగాణ పత్రిక) మందమర్రి పట్టణంలోని ఫ్లైఓవర్ పై బైకు అదుపుతప్పి నా ప్రమాదంలోషేక్ ముగ్ధం, షేక్ జిలాని ఇద్దరు అన్నదమ్ములు కేకేఓసీలో లారీ డ్రైవర్లుగా పనిచేస్తారు, ఇద్దరు తమ ద్విచక్ర వాహనంపై (%ూూ01ు%8743) పని నిమిత్తం మంచిర్యాల వెళ్లి తిరిగి, వల్ల మేనమామ అయిన ఇంటికి బెల్లంపల్లికి వెళ్తుండగా మందమర్రి ఫ్లైఓవర్ పైన షేక్ జిలాని డ్రైవింగ్ చేస్తున్న బైక్ అదుపుతప్పి కుడివైపు ఉన్న డివైడర్ను ఢీకొట్టడంతో, బండి నడుపుతున్న షేక్ జిలాని అక్కడికక్కడే మృతి చెందాడు, వెనకాల కూర్చున్న షేక్ ముగ్దాం కి తీవ్ర గాయాలు కాగా అతనిని బెల్లంపల్లిలోని ప్రభుత్వాసుపత్రికి తరలించారు.(మృతునికి వివాహం కాలేదు)



# యూత్ కాంగ్రెస్ నాయకుడు కోలుగురి సుమంత్ కుటుంబాన్ని పరామర్శించినా ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి

నర్సంపేట ఫిబ్రవరి 23 (తెలంగాణ పత్రిక) ఇటీవల మరణించిన కొలుగూరి సుమంత్ తండ్రి కోలుగురి శ్రీనివాస్ గత కొన్ని రోజుల క్రింద మరణించడం జరిగింది యూత్ కాంగ్రెస్ నాయకుడు సుమంత్ కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు భవిష్యత్తులో సుమంత్ కుటుంబాన్ని అన్ని రకాలుగా ఆదుకుంటామని భరోసా ఇచ్చారు.ఈ కార్యక్రమంలో పీసీసీ సభ్యులు పెండెం రమానంద్ నర్సంపేట బ్లాక్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ తోకల శ్రీనివాస్ రెడ్డి దుగ్గొండి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎర్రల బాబు నర్సంపేట మండల పార్టీ అధ్యక్షుడు లక్ష్మణ్ నాయక్ దుగ్గొండి మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ ఓలిగే నర్సింగరావు మాజీ సర్పంచ్ పొన్నం జనార్ధన్ గ్రామ వర్కింగ్ ప్రెసిడెంట్ గటికప్పుల



నరసింహస్వామి ఆశల అశోక్ బొమ్మరబోయిన రాజేందర్ పింగిలి రవి కొలుగూరి ప్రవీణ్ మట్టేవాడ అనిల్ సుమన్ పాల్సన్ దిలీప్ మంద కుమారస్వామి కొలువురు మొగిలి మహబూబ్ తదితరులు పాల్గొన్నారు

# స్ఎల్బీసీ టన్నెల్ ప్రమాదం... ఇంకా బయటపడని ఆ ఎనిమిది మంది

నాగర్ కర్నూల్ జిల్లా దోమలపెంట వద్ద శ్రీశైలం ఎడమ గట్టు కాలువ టన్నెల్ పనుల్లో నిన్న ప్రమాదం జరిగిన సంగతి తెలిసిందే. టన్నెల్ లోని 14వ కిలోమీటరు వద్ద పైకప్పు కూలిపోవడంతో 8 మంది చిక్కుకుపోయారు. వారిలో ఇద్దరు ఇంజినీర్లు, ఇద్దరు మెషీన్ ఆపరేటర్లు, నలుగురు కార్మికులు ఉండగా... వారిని కాపాడేందుకు సహాయక చర్యలు ముమ్మరంగా సాగుతున్నాయి. ఈ సాయంత్రానికి కూడా, టన్నెల్ లో వారి పరిస్థితి ఏమిటన్నది తెలియరాలేదు. వారు సజీవంగానే ఉన్నారా? అనే సందేహాలు కూడా వెలువడుతున్నాయి. కాగా, టన్నెల్ లో 14వ కిలోమీటరు వద్ద 100 మీటర్ల మేర భారీగా బురద ఉన్నట్టు గుర్తించారు. టన్నెల్ లో బురదను దాటి వెళ్లేందుకు సహాయక బృందాలు ప్రయత్నిస్తున్నాయి. ఫిషింగ్ బోటు, టైర్లు, చెక్కబల్లలు వేసి... వాటి మీదుగా బురదను దాటి వెళ్లేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయి. 100 మీటర్ల మేర ఉన్న బురదను దాటి వెళితేనే ప్రమాద స్థలికి చేరుకుంటారు.ఇప్పటివరకు సొరంగ మార్గంలో 13.5వ కిలోమీటరు వరకు రెస్క్యూ టీమ్ లు వెళ్లగలిగాయి. మరో అర కిలోమీటరు వెళ్లేందుకు మట్టి, నీరు, బురద అడ్డంకిగా మారాయి.

# మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ వ్యాఖ్యలను ఖండించిన

### -తెలుగుదేశం పార్టీ నర్సంపేట నియోజకవర్గం అడహక్ కమిటీ మెంబర్ అడప నర్సింగరావు



నర్సంపేట ఫిబ్రవరి (తెలంగాణ పత్రిక) తెలుగు దేశం పార్టీ జాతీయ అధ్యక్షులు , ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఎన్డీఏ రూపంలో తెలంగాణ రాజకీయాల్లో కి వస్తూన్నారని తెలంగాణ మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ఇటీవల వ్యాఖ్యలు చేయడాన్ని తెలుగుదేశం పార్టీ నర్సంపేట నియోజకవర్గ అడహాక్ కమిటీ మెంబర్ అడుప నర్సింగరావుతీవ్రంగాహెచ్చరించారు.నర్సంపేట నియోజక వర్గతెలుగుదేశంకార్యాలయంలోమాట్లాడుతూనారాచంద్రబాబునాయుడుగారంటేకెసిఆర్కుఎందుకింతభయం,ప్రాంతాలపేరిటవైషమ్యాలను రెచ్చగొట్టి రాజకీయాల్లో స్వార్థబుద్ధితోవ్యవహరించిన "కేసీఆర్" చంద్రబాబును విమర్శించడం ఆయన అవివేకానికి నిదర్శనం అని అన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దూరదృష్టి గల ఓ విజన్ కలిగిన నాయకుడని అన్నారు.ఆనాడు కేంద్రప్రభుత్వంతెలంగాణఎర్పాటుకుతెలుగుదేశంవైకరితెలుపాలంటే ,తెలంగాణ కు అనుకూలంగా టిడిపి లేఖ ఇవ్వలేదా?రాష్ట్రం విడిపోయిన అన్నదమ్ముల వలె రెండు రాష్ట్రాలు ఉండాలని చెప్పిన కేసీఆర్ తను ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్ ను ప్రగతి భవన్ కు ఆహ్వానించలేదా? కేసీఆర్ తాను టీఆరెస్ ను బీఆరెస్ గా మార్చి ఇతర రాష్ట్రాల్లో తిరగొచ్చు , తెలంగాణ గడ్డ పై పుట్టిన తెలుగు దేశం ను చంద్రబాబు నాయుడు ని విమర్శించడం మానుకోవాలిని హెచ్చరించారు . మరల సెంటిమెంట్ రగిలించి లబ్ధి పొందాలని చూస్తున్నారు.తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో బడుగు బలహీన వర్గాలకు ఎంత మేలు జరిగిందో ఏ గ్రామానికి వెళ్ళిన ప్రజలు చెబుతారని అన్నారు. బీఆరెస్ విద్యుత్ శాఖ మాజీ మంత్రి జగదీశ్వర్ రెడ్డి నోరు అదుపులో పెట్టుకోవడం మంచిది. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ రాజకీయ కుట్రపూరిత విద్వేషాలతో మాట్లాడడం మానేయాలని అలా మాట్లాడితే తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు చూస్తూ ఊరుకోరని హెచ్చరించారు.

# కులాంతర వివాహం చేసుకున్న గృహిణి ఆత్మహత్య



మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ఫిబ్రవరి 23 (తెలంగాణ పత్రిక)వివాహిత ఆత్మహత్య చేసుకున్న ఘటన ఉప్పల్ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది, వివరాల్లోకెళితే సూర్యాపేట జిల్లాకు చెందిన మనీషా (24) సంపత్ (26) గత సంవత్సరం ఉప్పల్లోని ఆర్య సమాజంలో కులాంతర వివాహం చేసుకున్నాడు, సంపత్ నిలోఫర్ హాస్పిటల్ లో ల్యాబ్ టెక్నీషియన్ గా పనిచేస్తున్నాడు, ఆ తర్వాత భార్యాభర్తలు ఇద్దరు రామంతపూర్ లో నివాసం ఉండేవాళ్ళు పెళ్లి జరిగిన కొద్ది రోజుల తర్వాత సంపత్ మనిషాలు ఆమె తల్లిదండ్రుల దగ్గర నుండి తీసుకురావాలని మానసికంగా శారీరకంగా వేధింపులకు గురి చేసేవాడు అతనితోపాటు సంపత్ దగ్గర బంధువైన భాషా బోయిన గుండిత అనే మహిళ కూడా వరుసకు తమ్ముడు అయ్యే సంపత్ తరపున మాట్లాడుతూ మనిషాలు వాళ్ళ ఇంటి నుండి వరకట్నం డబుల్ తీసుకురావలసిందిగా పరిపాలన వేధింపులకు గురిచేసింది ఇట్టి బాధలు భరించలేక పరీక్ష ఆమె తల్లిదండ్రులకు సంపత్ మొండిత పెట్టే వేధింపులను గురించి చెప్పుకొని బాధపడింది అప్పటికి మనిషా తల్లిదండ్రులు ఆమెను వాళ్ళ ఇంటికి రమ్మని చెప్పినప్పటికీ కులాంతర విగ్రహం చేసుకున్నందువల్ల తన పుట్టింటికి వెళ్ళలేదు ఈ క్రమంలో సంపత్ మునిత యొక్క వేధింపులు భరించలేక 22 శనివారం సుమారు రాత్రి 11 గంటలకు సమయంలో రామంతపూర్ లోని తన ఉంటున్న రూమ్లో సీలింగ్ ఉరివేసుకొని చనిపోయింది, మృతురాలి తల్లిదండ్రుల ఫిర్యాదు మేరకు పులిగుండు సంపత్ మరియు భాష బోయిన మంది తలపై కేసు నమోదు చేసి ఉప్పల్ పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు

# శివరాత్రి ఉత్సవాలకు ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డికి ఆహ్వానం



యాచారం ఫిబ్రవరి 23 (తెలంగాణ పత్రిక):-నందివనపర్తి గ్రామంలోని నందీశ్వర ఆలయం,సిద్దేశ్వర ఆలయంలో ఎంతో వైభవంగా నిర్వహించే మహాశివరాత్రి ఉత్సవాలకు రావాలని ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి ని ఆహ్వానించడం జరిగింది.ఈ యొక్క కార్యక్రమంలో మాజీ ఎంపీపీ రాచర్ల వెంకటేశ్వర్లు,బిఎన్ రెడ్డి ట్రస్ట్ ఛైర్మెన్ శేఖర్ రెడ్డి,కాంగ్రెస్ పార్టీ నాయకులు మూడేడ్ల వెంకట్ రెడ్డి,మాజీ ఉపసర్పంచ్ నర్రె భాష,ఆలయ కమిటీ సభ్యులు కాళ్ళ జంగయ్య,పోచారం మహేందర్ రెడ్డి,కొండాపురం పాండు,బర్ల మల్లేష్,పంది సుధాకర్,యంజాల అంజయ్య,ముచర్ల వెంకట రమణ,ముక్తాల శివ రాజు,నూకం మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

# కమనీయం వేణుగోపాలుని కళ్యాణం...





### -కళ్యాణ మండపానికి కృషి చేస్తా.
### - జాతీయ ఎస్టీ కమిషన్..హుస్సేన్ నాయక్
### -రాజుల కొత్తపల్లిలో ఉత్సవాలు పరిసమాప్తం.

(తెలంగాణ పత్రిక)నెల్లికుదురు ఫిబ్రవరి 23: మండలంలోని రాజుల కొత్తపల్లిలో చారిత్రక వేణుగోపాలస్వామి ఆలయంలో విగ్రహాల ప్రతిష్టాపన అనంతరం రుక్మిణి సత్యభామ సమేత వేణుగోపాలస్వామి కళ్యాణం వైభవోపేతంగా కమనీయంగా జరిగింది.జాతీయ ఎస్టీ కమిషన్ సభ్యులు జాటోత్ హుస్సేన్ నాయక్ వేడుకలలో పాల్గొని స్వామివారికి పూజలు చేశారు. అనంతరం భక్తుల కోరిక మేరకు ఆయన మాట్లాడుతూ.. కళ్యాణ మండపం నిర్మాణానికి కృషి చేయనున్నట్లు తెలిపారు. కాగా గతంలోనే హుస్సేన్ నాయక్ ఆలయ అభివృద్ధికి రూ.50,000 సహాయం అందించారు. అంతకుముందు ఆలయంలో రుక్మిణి సత్యభామ సమేత వేణుగోపాల స్వామి నూతన విగ్రహ ప్రతిష్టాపన అత్యంత భక్తి శ్రద్ధలతో రుత్వికుల వేదమంత్రోచ్ఛరణల మధ్య నిర్వహించారు. హెూమం వాస్తు పూజ పర్యజ్ఞీకరణ రత్నాన్యాసం యంత్రస్థాపన ధా తున్యాసం విగ్రహ ప్రతిష్టాపన బీజన్యాసం కలాన్యాసం కళ్యాణం పూర్ణాహుతి మహాశిర్వ చనం మహాన్న ప్రసాద వితరణ తో గత మూడు రోజులుగా వైభవోపేతంగా జరుగుతున్న ప్రతిష్టాపనోత్సవాలు పరిసమాప్తమయ్యాయి. హుస్సేన్ నాయక్ వెంట బిజెపి జిల్లా అధ్యక్షులు వల్లపు వెంకటేశ్వర్లు, మాజీ అధ్యక్షులు రామచంద్ర రావు,మండల అధ్యక్షులు చందు రాజు యాదవ్,విజేందర్,పాల బిందెల మహేష్,తోట రమేష్,రామచంద్రు తదితరులు పాల్గొన్నారు. ఉత్సవాలలో గ్రామస్తులు యువకులు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి కృపకు పాత్రులు అయ్యారు.

# పరీక్ష కేంద్రాలను తనిఖీ చేసిన కలెక్టర్

### -జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద



వరంగల్ జిల్లా ఫిబ్రవరి 23 (తెలంగాణ పత్రిక)వరంగల్ జిల్లా పర్వతగిరి మండలం కేంద్రంలోనితెలంగాణ సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ పాఠశాల, కళాశాలలో నిర్వహిస్తున్న ఎస్సీ, ఎస్టీ, బీసీ, సాధారణ గురుకులాల్లో ఐదవ తరగతి నుండి తొమ్మిదవ తరగతి వరకు నిర్వహిస్తున్న ప్రవేశ పరీక్ష కేంద్రాలను ఆదివారం జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద తనిఖీ చేశారు. పరీక్ష నిర్వహణ తీరు, విద్యార్థుల హాజరు వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. ప్రశ్న పత్రాల రికార్డులను పరిశీలించారు. కేంద్రాల్లో ఏర్పాటు చేసిన మౌలిక వసతులను పరిశీలించారు. పరీక్షలు పకడ్బందీగా నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. పరీక్షల నిర్వహణ తీరుపై కలెక్టర్ సంతృప్తి వ్యక్తం చేశారు.గురుకులాల్లో ఐదో తరగతి రెగ్యులర్ ప్రవేశాలతో పాటు 6, 7, 8, 9 తరగతుల్లో బ్యాక్లాగ్ సీట్ల భర్తీ కోసం జిల్లాలోని 10 పరీక్ష కేంద్రాల్లో 4200 మంది విద్యార్థులకు గాను 89.97 % మంది విద్యార్థులు హాజరయ్యారని పరీక్షల జిల్లా సమన్వయకర్త అపర్ణ తెలిపారు.అనంతరం పరీక్ష కేంద్రం ప్రాంగణంలో గల తెలంగాణ సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ పాఠశాలను జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద సందర్శించి 10వ తరగతి విద్యార్థులతో ముచ్చటించారు. విద్యార్థులకు వసతి గృహంలో అందుతున్న సౌకర్యాలు, మెనూ ప్రకారం అందుతున్న ఆహారం తదితర వివరాలపై ఆరా తీశారు. ఈ సందర్భంగా కలెక్టర్ విద్యార్థులను ప్రోత్సహిస్తూభయం వీడితే ఏదైనా సాధించగలరని, ఆత్మస్థైర్యాన్ని పెంపొందించుకొని, నిర్దిష్ట లక్ష్యాన్ని ఎంచుకొని దానికనుగుణంగా క్రమశిక్షణతో ఇష్టపడి చదివి పదవ తరగతిలో పదికి పది జీపీఏ సాధించాలని ఆకాంక్షించారు.కలెక్టర్ వెంట పర్వతగిరి తాసిల్దార్ వెంకటస్వామి, వైస్ ప్రిన్సిపల్ జోత్స్న తదితరులు ఉన్నారు.

# సుందరగిరి శివాలయంలో వైభవంగా ధ్వజస్తంభ ప్రతిష్ట

### -భక్తులకు మహా అన్నప్రసాదం ఏర్పాటు.
### - ఆలయ అభివృద్ధిలో భాగస్వామ్యమైన భక్తులకు ఘన సన్మానం.



చిగురుమామిడి,ఫిబ్రవరి23 (తెలంగాణ పత్రిక):కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలం సుందరగిరి గ్రామంలోని ఎంతో ప్రాముఖ్యత కలిగిన పురాతన శివాలయంలో ఆదివారం ధ్వజస్తంభ ప్రతిష్ట కార్యక్రమాన్ని వైభవంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఆలయంలో ఉదయం నుండి అర్చకులు ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు.ప్రముఖ సామాజికవేత్త రిటైర్డ్ సివిల్ ఇంజనీర్ జేరిపోతుల బాలచందర్ జయశ్రీ కుటుంబ సభ్యులు వితరణ చేసిన ధ్వజస్తంభాన్ని వైభవంగా ప్రతిష్టించారు.రిటైర్డ్ టీచర్ చీకోటి రమణయ్య కుమారుడు ప్రముఖ సీనియర్ జర్నలిస్ట్ చీకోటి శ్రీనివాస్ దాదాపు 25వేల రూపాయల విలువచేసే శివ పార్వతుల ఉత్సవ విగ్రహాలను అందజేశారు.బెడిగం రమేష్,శ్రీమూర్తి సమ్మయ్యలు అందజేసిన విగ్రహాలను ప్రతిష్టించారు.ఆలయ అభివృద్ధిలో భాగస్వామ్యులైన వారిని ఆలయ నిర్వాహకులు శాలువాలు కప్పి ఘనంగా సత్కరించారు.రాబోయే మహాశివరాత్రి వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాటు చేస్తున్నట్లు వారు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో హుస్నాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటీ ఛైర్మన్ కంది తిరుపతిరెడ్డి,చిగురుమామిడి సింగిల్ విండో ఛైర్మన్ జంగా వెంకటరమణారెడ్డి,తాజా మాజీ సర్పంచ్ శ్రీమూర్తి రమేష్,చికోటి రమణయ్యసత్యవతి,మాజీఉపసర్పంచ్ జంగ శ్రీనివాస్ రెడ్డి,పత్కెం రాయమల్లు,తులాయిల కనకయ్య,బాకంపెద్ద అంజయ్య, బాకం చిన్నఅంజయ్య,శ్రీమూర్తి సమ్మయ్య,పత్రి రాజు,రామోజు కృష్ణమాచారి,శ్రీరామోజు రాజ్ కుమార్,గందే సంపత్,మాడిశెట్టి అంజనేయులు,కాపటి రాజయ్య,భద్రయ్య,పత్తెం శ్రీనివాస్,బాకం సంతోష్,బాకం అథర్వ్,కేంశంట్టి శంకరయ్య,కక్కెర్ల రాజయ్య గౌడ్,లక్ష్మి,కేంశెట్టి సమ్మయ్య,మేస్త్రి గంగు కుమార్,జెరుపోతుల శీనువాస్,పెద్దఎత్తున భక్తులు పాల్గొన్నారు.

# రాణి రుద్రమ రెడ్డి ని రాణా ప్రతాప్ రెడ్డి ని పరామర్శించిన






### -బిజెపి జాతీయ ప్రధాన కార్యదర్శి, కేంద్ర హెూం శాఖ సహాయక మంత్రి బండి సంజయ్ కుమార్

నర్సంపేట ఫిబ్రవరి 23 (తెలంగాణ పత్రిక)భారతీయ జనతా పార్టీరాష్ట్ర అధికార ప్రతినిధి రాణి రుద్రమరెడ్డి , వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ గోగుల రాణా ప్రతాప్ రెడ్డి తల్లి గారైన గోగుల జయశ్రీ ఇటీవల మరణించిన విషయం తెలుసుకొని నేడు నర్సంపేటలోని వారి స్వగృహం నందు వారి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించి అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించిన భారతీయ జనతా పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి, కంద్రహూంశాఖసహాయకమంత్రివర్యులుబండిసంజయ్కుమార్వారి వెంటవరంగల్జిల్లాఅధ్యక్షులుగంటరవికుమార్,బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డాక్టర్ పెసరు విజయ చందర్ రెడ్డి, రత్నం సతీష్ షా ఇతర రాష్ట్ర జిల్లా నాయకులు తదితరులు పాల్గొన్నారు

# చారకొండ యువకుడి ఆధ్యాత్మిక బైక్ యాత్ర


### -3176 కిలో మీటర్ల బైకుపై కుంభమేళా యాత్ర విజయవంతం



తెలంగాణ పత్రిక నాగర్కర్నూల్ జిల్లా చారకొండ మండలానికి చెందిన పగడాల జగదీష్ , పగడాల నందం 3,176 కిలోమీటర్ల బైక్ యాత్రను విజయవంతంగా పూర్తి చేశారు. పగడాల జగదీష్, నందం స్వగ్రామం నుంచి బయల్దేరి ప్రయాగ్రాజ్, అయోధ్య, కాశీ వంటి పవిత్ర క్షేత్రాలను దర్శించుకుని తిరిగి చారకొండ గ్రామానికి చేరుకున్నారు. వారు మాట్లాడుతూ మేము కుంభమేళకు బైకుపై ప్రయాణించి కుంభమేళలో పాల్గొని విజయవంతంగా తిరిగి వచ్చినందుకు సంతోషంగా ఉందని అన్నారు. ఈ యాత్రలో ఆయన అనేక ఆధ్యాత్మిక అనుభవాలు పొందారు. మార్గమధ్యంలో జరిగిన సవాళ్లను అధిగమించి, ఎంతో పట్టుదలతో గమ్యాన్ని చేరుకున్నారు. ఈ ఆధ్యాత్మిక ప్రయాణం ద్వారా భక్తి మార్గంలో ఉన్న యువతకు స్ఫూర్తిగా నిలవాలని పగడాల జగదీష్, నందం ఆకాంక్షించారు.గ్రామస్తులు, కుటుంబసభ్యులు ఆయనను ఘనంగా సన్మానించారు. బైక్ ద్వారా ఇంతదూరం ప్రయాణించి పవిత్ర క్షేత్రాలను సందర్శించడం ఒక గొప్ప కార్యమని, ఈ యాత్ర ద్వారా గ్రామానికి గర్వకారణంగా నిలిచారని పలువురు ప్రశంసిస్తున్నారు.

# సీతానగర్ (బసవతారకం) కాలనీలో ఘనంగా బొడ్రాయి, ముత్యాలమ్మ, పోతురాజు విగ్రహప్రతిష్ట మహెూత్సవం

### -ప్రత్యేక పూజల్లో పాల్గొన్న రాష్ట్ర మార్కెఫెడ్ డైరెక్టర్, డీసీఎంఎస్ చైర్మన్ కొత్వాల.



కొత్తగూడెం ఆర్సి ఫిబ్రవరి 23 (తెలంగాణ పత్రిక)భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచ మండలపరిధిలోని. బసవతారకం కాలనీ పంచాయతీ సీతానగర్ కాలనీలో,ఆదివారం బొడ్రాయి, ముత్యాలమ్మ, పోతురాజు విగ్రహప్రతిష్ట మహెూత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ మహెూత్సవాలు ఈ నెల 21, 22, 23 తేదీల్లో జరిగాయి. చివరోజు ఆదివారం ప్రతిష్టాంగ హెూమము, నిత్య పూజ, రత్నన్యాసం, యంత్ర మరియు విగ్రహప్రతిష్ఠ, ప్రాణ ప్రతిష్ట వంటి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రత్యేక పూజల్లో పాల్గొన్న కొత్వాల,విగ్రహప్రతిష్ట పూజల్లో రాష్ట్ర మార్కెఫెడ్ డైరెక్టర్, డీసీఎంఎస్, చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు, పాల్గొని, పూజలు చేశారు. వందలాది మంది మహిళలు, భక్తులు పూజల్లో పాల్గొన్నారు. 2 వేల మందికి అన్నదానం ఈ సందర్భంగా సుమారు 2 వేల మంది భక్తులకు అన్నప్రసాద వితరణ జరిపారు. ఈ కార్యక్రమాల్లో,విగ్రహప్రతిష్ట ఉత్సవ కమిటీ సభ్యులు నామేపల్లి వెంకటేశ్వరరావు, మాలోత్ కృష్ణ, సిరికొండ రవి, కెలోత్ ప్రేమ్ కుమార్, బిమానపల్లి జయమ్మ, గుగులోత్ శంకర్, చల్లు వెంకన్న, మహేష్, రౌతు రామారావు, పాల్వంచ మండల కాంగ్రెస్ అధ్యక్షులు కోండం వెంకన్న, ఏ డి ఈ వెంకటేశ్వరరావు, గంధం నర్సింహారావు, శ్రీకాంత్, చిన్న పండు, ఉండేటి శాంతివర్ధన్, బండి ఉదయ్, తదితరులు పాల్గొన్నారు.

# నేడు వైరాలో రైతు సంఘం సమావేశం

తెలంగాణ పత్రిక ఖమ్మం /వైరా ఫిబ్రవరి 23తెలంగాణ రైతు సంఘం జిల్లా మహాసభలు వైరాలో జరగనున్నాయి .ఈ నేపథ్యంలో సన్నాహక సమావేశం సోమవారం ఉదయం తొమ్మిది గంటలకు కమ్మవారి కల్యాణ మండపంలో జరుగుతుందని తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు దొండపాటి రమేష్ కొండపర్తి గోవిందరావు తెలిపారు. ఈ సమావేశంలో ఆహ్వాన సంఘాన్ని ఏర్పాటు చేయనున్నట్లు వారు తెలిపారు .ఈ సమావేశంలో రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షులు భాగం హేమంతరావు ,సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి దండి సురేష్ తదితరులు పాల్గొంటారు అని తెలిపారు

Editor, Printer,Publisher and Owned by B.VENKATESHAM, Printed at RAMANI WEB OFFSET PRINTERS, H.No. 8-82/11/1,Auto Nagar, Village: Bommakal, Mdl and District: Karimnagar - 505001, Telangana State. Published at H No.9-10/7A, Krishna Nagar, Bommakal Vill, Mdl and Dist : Karimnagar - 505001,Telangana State. Editor : B.VENKATESHAM, Cell : 8941110143

# రాయలసీమ వైస్ ఛాన్సలర్ను సన్మానించిన ఎమ్మెల్యే బండారి కార్పొరేటర్ జేరిపోతుల ప్రభుదాస్



మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ ఫిబ్రవరి 23 ( తెలంగాణ పత్రిక)మూడు దశాబ్దాల కాలంగా ఉస్మానియా యూనివర్సిటీలో ఎందరో విద్యార్థులకు విద్యాబుద్ధులు బోధించిన ప్రొఫెసర్ వెంకట బసవరావు కర్నూల్ లోని రాయలసీమ యూనివర్సిటీకి వైస్ ఛాన్సలర్ గా నియమించడంతో సంతోషం వ్యక్తం చేస్తూ శాలువాతో సత్కరించిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, కార్పొరేటర్ జెరిపోతుల ప్రభుదాస్, మాజీ కార్పొరేటర్ గుండారపు శ్రీనివాస్ రెడ్డి. కాప్రా సర్కిల్ మీర్పేట్ హౌసింగ్ బోర్డు పరిధిలోని తిరుమల నగర్ లోని ఆయన నివాసంలో ఆదివారం ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ప్రొఫెసర్ బసవరావును మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తాను సారథ్యం వహించే ఉప్పల్ నియోజకవర్గం లో నివాసముండే ప్రొఫెసర్ బసవరావు రాయలసీమ యూనివర్సిటీకి వైస్ ఛాన్సలర్ బాధ్యతలు నిర్వహించడం తనకెంతో గర్వంగా ఉందన్నారు. మీర్పేట్ హౌసింగ్ బోర్డ్ కార్పొరేటర్, మాజీ కార్పొరేటర్ లు జెర్రిపోతుల ప్రభుదాస్, గుండారపు శ్రీనివాస్ రెడ్డిలు మాట్లాడుతూ డివిజన్ పరిధిలోని కాలనీల అభివృద్ధిలో ప్రొఫెసర్ బసవరావు సూచనలు సలహాలతో ముందుకు వెళ్లే వారమని గుర్తు చేసుకున్నారు. తిరుమల నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ కార్యవర్గం సభ్యులు వైస్ ఛాన్సలర్ బసవరావును శాలువాలు కప్పి ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో చర్లపల్లి కాలనీల సమాఖ్య సిసిఎస్ అధ్యక్షులు ఎంపల్లి పద్మారెడ్డి, అసిస్టెంట్ ప్రొఫెసర్ భాస్కర్, తిరుమలానగర్ సంక్షేమ సంఘం అధ్యక్ష కార్యదర్శులు మల్లేష్, అమర్, శేఖర్, వేణు, బాలయ్య గౌడ్, దాస్ తదితరులు పాల్గొన్నారు.

# ఇచ్చిన హామీలు నెరవేర్చని కాంగ్రెస్ ఎమ్మెల్సీ అభ్యర్థులను ఓడించండి



**-ప్రభుత్వాన్ని నిలదీసే బిజెపి ఎమ్మెల్సీ అభ్యర్థులను గెలిపించండి**

వెల్దుర్తి మండల ఎమ్మెల్సీ ఇంచార్జ్ చెంది నర్సింలువెల్దుర్తి మండల ప్రతినిధి ఫిబ్రవరి23 తెలంగాణ పత్రిక

కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాది పూర్తయిన ఇచ్చిన హామీలు నెరవేర్చడంలో పూర్తిగా విఫలమైందని వెల్దుర్తి భారతీయ జనతా పార్టీ టీచర్స్ ఎమ్మెల్సీ ఎన్నికల ఇంచార్జ్ చెంది నర్సింలు అన్నారు. వెల్దుర్తిలో ఆయన మీడియా సమావేశం నిర్వహించారు. నిరుద్యోగ భృతి ఇవ్వకుండా, ఉద్యోగాలు కల్పించకుండా, యువతను ప్రభుత్వం మోసం చేసిందని, ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని ఆయన విమర్శించారు. ఉద్యోగాలు కావాలంటే ఇంతకుముందు చార్మినార్ జోన్ లో ఉన్నప్పుడు ఇబ్బంది లేకుండా ఉద్యోగులు వచ్చి వాళ్ళు చాలామంది ఉద్యోగులు ఉన్నారని అన్నారు నర్సాపూర్ సభలో రాష్ట్ర ముఖ్యమంత్రి చార్మినార్ జోన్ లో కలుపుతా అని చెప్పి సిరిసిల్ల జోన్ నుండి తీసివేస్తామని హామీ ఇవ్వడం జరిగిందన్నారు బిజెపి ఎమ్మెల్సీ అభ్యర్థులను మల్కా కొమురయ్య అంజిరెడ్డి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని విజ్ఞప్తి చేశారు.

# మానవుని దంతములో పూర్తి ఆయుషు



నర్సంపేట ఫిబ్రవరి 23 (తెలంగాణ పత్రిక)నర్సంపేట పట్టణ యందు ఆదివారం రోజున సిరి డెంటల్ ఆసుపత్రి ప్రారంభం చేయడం జరిగింది. కార్యక్రమం డాక్టర్ సీతల్ ఆధ్వర్యంలో ముఖ్య అతిథులుగా శ్రీ శ్రీ ధర్మశాస్త్ర అయ్యప్ప సేవ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ శింగిరికొండ మాధవశంకర్ గుప్తా పాల్గొని పూజారి కృష్ణమా కృష్ణమూర్తి పండితుల వేదమంత్రాలు గుమ్మడికాయ టెంకాయ పుష్పాలు సమర్పించగా నర్సంపేట గ్రామ ప్రజలు బంధుమిత్రులు తదితర యాజమాన్య వ్యాపారస్తులు పాల్గొనగా చైర్మన్ మాట్లాడుతూ మానవుని జీవన శైలి విధానంలో అనేక పలు పోషక పదార్థాలలో అనేక లోపాలతో కాలుష్యంతో మానవుని అవయవాల్లో అతి ముఖ్యమైన అవయవం దంతములు ఇట్టి దంతాలు ఆరోగ్యంగా ఉంచుకోవాలని కోరారు తదుపరి సిరి ఫ్యాషన్ డిజైనర్ బొటానిక్ వస్త్ర నిలయం ప్రారంభోత్సవం చేయడం జరిగింది ఇందు వస్త్రాలు పలు అందమైన చిత్రం లో పలు రకాల చంకీలు చేతి వృత్తి డిజైన్తో నాణ్యతతో కూడిన వస్త్రాన్ని అమ్మకానికి వారు ప్రజలకు అనుకూలమైన నాణ్యమైన ధరలో ప్రజలకు ముందు ఉంచాలని కోరారు ఇట్టి కార్యక్రమంలో పాల్గొన్నారు కలకోట పణీ కుమార్, స్కైఫా సురేష్ దొడ్డ రవీందర్ రాధిక గుప్తా వజినే పెల్లి వెంకటేశ్వర్లు శారద, వంగేటి గోవర్ధన్ గుప్తా శ్రీనివాస్ పాలకుర్తి శ్రీనివాస్ చకిలం కృష్ణమూర్తి శారద, బాల్నే సర్వే షం, దుబ్బ రమేష్ ఆంజనేయులు బాల భాస్కర్ గుప్తా శింగిరికొండ వేణుగోపాల్ గుప్తా తిరుపతి రెడ్డి పలు గ్రామాల నుండి ప్రజలు వ్యాపారులు తదితరులు పాల్గొన్నారు

# ఎమ్మెల్యే కూనంనేనిని సన్మానించిన రాష్ట్ర అథ్లెటిక్స్ అసోసియేషన్ సెక్రటరీ కె. సారంగపాణి



కొత్తగూడెం ఆర్సి ఫిబ్రవరి 23 (తెలంగాణ పత్రిక )కొత్తగూడెం ( ) భారత అథ్లెటిక్స్ సంఘం ఈసీ మెంబెర్, తెలంగాణ రాష్ట్ర అథ్లెటిక్స్ అసోసియేషన్ సెక్రటరీ కె.సారంగపాణి కొత్తగూడెం ఎమ్మెల్యే కామ్రేడ్ కూనంనేని సాంబశివరావు ని మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా కె. సారంగపాణి మాట్లాడుతూ భద్రాద్రి జిల్లా నుండి చాలా మంది క్రీడాకారులు అథ్లెటిక్స్ విభాగంలో జాతీయ, అంతర్జాతీయ పోటీలలో పతకాలు సాధించడం జరుగుతుందన్నారు. భద్రాద్రి జిల్లాలో సింథటిక్ ట్రాక్ తో కూడిన డిస్ట్రిక్ట్ గ్రౌండ్ ఏర్పాటుకై ఎమ్మెల్యేతో చర్చించారు. సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే జిల్లాలోని క్రీడాకారులకు ఎల్లప్పుడు తోడుండి తమ సహాయ సహకారాలు అందిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో భద్రాద్రి జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ సెక్రటరీ మహీధర్ రెడ్డి, జాయింట్ సెక్రటరీ డి మల్లికార్జున్, న్యూ స్టార్స్ అథ్లెటిక్స్ క్లబ్ ప్రెసిడెంట్ ఎండీ. బాబ్జి, సెక్రటరీ అమిత్ కుమార్, అంతర్జాతీయ అథ్లెటిక్స్ క్రీడాకారుడు ఎం నరేష్, కోచ్ లు నాగరాజు, వేణు, హనుమంతు మరియు క్రీడాకారులు పాల్గొన్నారు.

# చెట్ల కొమ్మల కత్తిరింపు వేసవి కార్యకలాపాల నిర్వహణ కారణంగా విద్యుత్ సరఫరాలో అంతరాయం

మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ ఫిబ్రవరి 23 ( తెలంగాణ పత్రిక )సోమవారము ఉదయం 10:30 నుండి మధ్యాహ్నం 13:30 వరకు 1.11 కేవీ హెచ్ఎంటి ఫీడర్ హెచ్ఎంటి నగర్ వీధి నం. 2 నుండి 12 వరకు, బాపూజీనగర్, సరస్వతి కాలనీ, సాయిదుర్గ. కాంప్లెక్స్, హైకోర్టు కాలనీ మొదలైన ఏరియాలలో 33/11 కేవీ ఎన్ జి ఆర్ ఐ ఎస్ ఎస్ నుండి 2,11కేవీ హెచ్ ఎం డబ్ల్యు ఎస్ ఎస్ బి పెదచెరువు ఫీడర్ విద్యుత్తు అంతరాయం ఉదయము. 10:30 గంటల నుండి మధ్యాహ్నం 1:30 గంటల వరకు 33/11కేవీ ఎన్ జి ఆర్ ఐ సబ్‌స్టేషన్ నుండి వెలువడే హెచ్ ఎం డబ్ల్యు ఎస్ ఎస్ బి సర్వీస్ మొదలైన ఫీడర్‌లు. 3,కళ్యాణ్‌పురి ఫీడర్ విద్యుత్తు అంతరాయం మధ్యాహ్నం 01:00 నుండి 02:00 గంటల వరకు జహీద్ నగర్, బ్యాంక్ కాలనీ, ఇందిరా నగర్, అంబేద్కర్ నగర్, సీతారాం కాలనీ, తూర్పు ఉత్తర కళ్యాణ్‌పురి, బాలాజీ ఎన్‌క్లేవ్, రాఘవేంద్ర కాలనీ, టీచర్స్ కాలనీ, అజ్మత్ నగర్, విస్తారా ఎన్‌క్లేవ్ ఏరియాలలో కొమ్మలను నరికి వేయడం సబ్ స్టేషన్ నిర్వహణ కారణంగా విద్యుత్తు సప్లై లో అంతరాయం కలగనిందని ఎం నిఖిల్సిస్టెంట్ ఇంజనీర్ తెలియజేశారు

# కొంపల్లిలో "చావా" సినిమా చూసిన మల్కాజ్గిరి పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్.





మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఉప్పల్ ఫిబ్రవరి 23 ( తెలంగాణ పత్రిక )తర్వాత మీడియాతో మాట్లాడుతూ: 400 సంవత్సరాల క్రితం భారతమాతను చెరపట్టాలని పరాయి పాలకులైన మొగల్ చక్రవర్తులు భారతదేశం మీద దాడి చేసినాడు, మన స్త్రీలను చెడగొట్టినాడు, మన దేవాలయాలను కొల్లగొట్టిన నాడు.. మన ఆనవాళ్లు లేకుండా కుట్రపన్నిన నాడు శివాజీ మహారాజ్ మన ధర్మాన్ని మన సంస్కృతిని సాంప్రదాయాన్ని కాపాడడం కోసం వీరోచితమైన పోరాటం చేశారు. లొంగిపోకపోతే అనేక రకాల హింసలు పెట్టారు. ఆయన ఆశయాలను భుజాన వేసుకున్న శివాజీ కుమారుడు శంభాజీ భరతమాత కాపాడని ప్రయత్నం చేశారు. ఆయన జీవిత చరిత్ర చావ సినిమా మొగల్ చక్రవర్తులు మనమీద చేసిన దాడులు, మన సంస్కృతిని ధ్వంసం చేసిన తీరు, మన భరతమాత ముద్దుబిడ్డలను చిత్రహింసలు పెట్టినతీరు ఎంత భయంకరంగా జుగుప్సాకరంగా ఉందో ప్రతిబింబించారు. ఇవి ప్రతి భారతీయ పౌరుడు రోమాలను నిక్కబడేసేలా ఉన్నాయి. ఆ మహనీయులు ఏ స్ఫూర్తిని ఇచ్చారో, ఏ బాధ్యతను ఇచ్చారో వాటిని గుండెల్లో పదిలంగా పెట్టుకుని.. రాబోయే కాలంలో భరతజాతి ఆత్మగౌరవని నిలబెట్టేలా ఉండాలి. ప్రపంచ చిత్రపటం మీద మన జాతి గౌరవ పతాక ఎగురవేయడంలో మోడీ గారు చేస్తున్న ప్రయత్నం సమున్నతంగా పెరగాలని మనసారా కోరుకుంటున్నాను. ఈ సినిమా తీసిన వారందరికీ నా హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తున్నాను అన్నారు

# ఘనంగా శ్రీమల్లికార్జున స్వామి జాతర..






**-ఆకట్టుకున్న మల్లన్న పట్నాలు,ఒగ్గు కథ..**
**- చుట్టుపక్కల గ్రామాల నుండి పెద్ద ఎత్తున తరలి వచ్చిన భక్తులు..**

చిగురుమామిడి,ఫిబ్రవరి23 (తెలంగాణ పత్రిక):చల్లగా చూడో మల్లన్న స్వామి అంటూ కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలం నవాబుపేట గ్రామంలో ఆదివారం జరిగిన శ్రీమల్లికార్జున స్వామి జాతరకు చుట్టుపక్కల గ్రామాల నుండి పెద్ద ఎత్తున భక్తులు తరలివచ్చారు. మల్లికార్జున స్వామి మేడల సమేత గొల్ల కేతమ్మ కళ్యాణ మహోత్సవంను,మల్లన్న గుడి వద్ద సుంకు పట్టుట,అగ్నిగుండాలు,శకటోత్సవం తదితర కార్యక్రమాలను యాదవులు వైభవంగా నిర్వహించారు. ఆలయం వద్ద మల్లన్న పట్నాలు,ఒగ్గు కథ భక్తులను ఎంతగానో ఆకట్టుకొని ఆలోచింపజేసింది. మార్కెట్ కమిటీ చైర్మన్ కంది తిరుపతిరెడ్డి, కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు ఇనుగాల శ్రీనివాస్ రెడ్డి,యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షుడు బోయిని వేణుగోపాల్ తోపాటు చుట్టుపక్కల గ్రామాల నుండి భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చి ప్రజలంతా సుఖ సంతోషాలతో ఉండాలని, వర్షాలు సమృద్ధి కురిసి పంటలు బాగా పండాలని స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి బోనాలు చేసి నైవేద్యం సమర్పించారు. గ్రామస్తుల సహకారంతో జాతరకు వచ్చిన భక్తులకు మహా అన్నప్రసాద కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. భవిష్యత్తులో కూడా మరింత పెద్ద ఎత్తున మల్లికార్జున స్వామి జాతర నిర్వహిస్తామని కుల పెద్దలు తెలిపారు. ఆలయం వద్ద త్రాగునీటికి ఇబ్బందులు పడుతున్నామని మంత్రి పొన్నం ప్రభాకర్ స్పందించి నీటి వసతితోపాటు మల్లికార్జున స్వామి ఆలయానికి కమాన్ ఏర్పాటు చేసేందుకు నిధులు మంజూరు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో శ్రీరాజరాజేశ్వర యాదవ సంఘం అధ్యక్షులు పోతరవేని నర్సయ్య,ఉపాధ్యక్షులు మర్రి రాజయ్య,ప్రధాన కార్యదర్శి ఆసర సంజీవ్,డైరెక్టర్స్ సీత రాజ కొమురయ్య, మర్రి ఐలేష్, పోతరవేని కనుకవ్వ, తొట్ల తిరుమల,సంఘ సభ్యులు పాల్గొన్నారు.

# మంత్రి గా మా బంజారా సామాజిక వర్గానికి అవకాశం ఇవ్వండి.,,



**-భారతీయ గోర్ బంజారా పోరాట సమితి. ఉమ్మడి ఖమ్మం జిల్లా అధ్యక్షులు బానోత్ దుర్గాప్రసాద్**

కొత్తగూడెం ఆర్సి ఫిబ్రవరి 23 (తెలంగాణ పత్రిక) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జూలూరుపాడు మండలం కేంద్రంలో. లంబాడి సామాజిక వర్గానికి,మంత్రిగా మా సామాజిక వర్గానికి ఒక అవకాశం ఇవ్వండి అంటూ ప్రభుత్వాన్ని కోరారు. అదేవిధంగా రాష్ట్రవ్యాప్తంగా కూలీనాలీ చేస్తూ మాకు ఉన్నదాంట్లో వ్యవసాయం చేస్తూ అడవిపై ఆధారపడుతూ బతికే మాలాంటి గిరిజనులకు మంత్రి పదవి ఇచ్చి మా సామాజిక వర్గానికి ఒక పెద్ద దిక్కుగా ఒకరిని అసెంబ్లీలో నిలబెట్టాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు ఉమ్మడి ఖమ్మం జిల్లాలో అత్యధికంగా బంజారా లు ఉన్నారు అదేవిధంగా ఉమ్మడి ఖమ్మం జిల్లాలో ఒకే ఒక్క ఎమ్మెల్యే మాలోత్ రామదాస్ నాయక్ మా సామాజిక వర్గం నుంచి ఉన్న ఆయనకు మంత్రి పదవి ఇస్తే మాకు అండగా ఉంటారు. మేము కూడా ఉమ్మడి ఖమ్మం జిల్లాలో ధైర్యంగా ఉండగలుగుతామని కావున మా బంజారాల ఏకైక ఎమ్మెల్యే అయిన మాలోత్ రామదాసు నాయక్ కి మంత్రి పదవి ఇవ్వాలని ఆయన ప్రభుత్వాన్ని వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో బీజీపీస్ ఖమ్మం జిల్లా ప్రధాన కార్యదర్శి నాగరాజు చౌహాన్, వీరన్న నాయక్, సేవ్య నాయక్, భావుసింగ్ నాయక్ తదిపరులు పాల్గొన్నారు.

# శివాలయంలో నూతనంగా విగ్రహ ప్రతిష్టాపన.

**- పాల్గొన్న స్థానిక ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి.**



తెలంగాణ పత్రిక వలిగొండ మండలం ఫిబ్రవరి 23. యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని ఆరూరు గ్రామంలో నూతనంగా శివాలయంలో విగ్రహ ప్రతిష్టాపన మరియు నవగ్రహాల ప్రతిష్టాపన, గణేశుని విగ్రహ ప్రతిష్టాపన, నూతన గజ స్థంభం ప్రతిష్టాపన, వేదమంత్రాల సమక్షంలోఘనంగా ప్రతిష్టాపించినారు,ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులు స్థానిక ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి హాజరైనారు. వారిని గ్రామ పెద్దలు సాధారణంగా ఆహ్వానించి ప్రత్యేక పూజలు నిర్వహించి శాలువాతో సన్మానం చేసినారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆరూరు గ్రామ ప్రజలు ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో అందరూ ఆర్థికంగా ఎదగాలని కోరుతూ గ్రామ ప్రజలకుశుభాకాంక్షలు తెలిపినారు,ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు చిట్టేడి జనార్దన్ రెడ్డి జయమ్మ, సోలిపురం శ్రీకాంత్ రెడ్డి,చిట్టేడి నరసింహారెడ్డి విజయ, తుమ్మల శ్రీనివాస్ జిల్లా నాయకులు, సింగిల్ విండో చైర్మన్ వెంకట్రామిరెడ్డి అంజలి, బిజెపి రాష్ట్ర నాయకులు అభితేజి రెడ్డి జిల్లా నాయకులు బండారు నరసింహారెడ్డి మాజీ సర్పంచి జినుకల దానయ్య, పలుసం సతీష్ గౌడ్ గరిసె రవి, పాశం సత్తిరెడ్డి బద్దం సంజీవరెడ్డి గుట్ట చైర్మన్ నరేష్ రెడ్డి, గుట్ట ధర్మకర్త బండి రవి, ఓబీసీ సెల్ మండల అధ్యక్షులు కనకాచారి, కసర బోయిన లింగయ్య, పిట్టల సుధాకర్, మర్రి, నాగరాజు, జిట్టా సురేందర్ రెడ్డి, దామోదర్ రెడ్డి, ఎల్లారెడ్డి,ఎలిమినేటి వెంకటేశం, ,ఆవులస్వామి సుధాకర్ గౌడ సంఘం అధ్యక్షులు కళ్లెం బాల శంకర్, మైసొల్ల సురేష్ మరియు గ్రామ పెద్దలు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామి వారి ఆశీస్సులు తీసుకొని మొక్కులు తీర్చుకున్నారు,ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసినారు,

# నూకల రంగారావు కుటుంబాన్ని పరామర్శించిన



వైరా నియోజవర్గ శాసనసభ్యులు మాలోతు రాందాస్ నాయక్.

కొత్తగూడెం ఆర్సి ఫిబ్రవరి 23 (తెలంగాణ పత్రిక)భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నూకల రంగారావు మాతృమూర్తి రాఘవమ్మ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించిన కాంగ్రెస్ పార్టీ వైరా ఎంఎల్ఏ రాందాస్ నాయక్ మరియు సీనియర్ నాయకులు , అనంతరం రంగారావు గారిని, మరియు అతని కుటుంబాని పరామర్శించినారు. ఆయనతో పాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి భారీ విజయం ఖాయం

**-కాంగ్రెస్ తోనే నిరుద్యోగులకు న్యాయం.**
**- కాంగ్రెస్ ఆరు గ్యారంటీలే ఎమ్మెల్సీని గెలిపిస్తాయి.**
**-చిన్నకోడూరు మండల పార్టీ అధ్యక్షులు మీసం మహేందర్ యాదవ్.**



చిన్న కోడూరు, ఫిబ్రవరి 23,(తెలంగాణ పత్రిక ):కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన ప్రజా పాలన విధానం, నిరుద్యోగుల పట్ల చిత్తశుద్ధి,ఆరు గ్యారంటీలే కాంగ్రెస్ ఎమ్మెల్సీ అభ్యర్థి ఉట్కూరి నరేందర్ రెడ్డి ని భారీ మెజార్టీతో గెలిపిస్తాయని మండల కాంగ్రెస్ అధ్యక్షులు మీసం మహేందర్ యాదవ్ జోష్యం చెప్పారు. ఈ సందర్భంగా చిన్నకోడూరు మండల కేంద్రంలో ఎమ్మెల్సీ ఎన్నికల సందర్భంగా మండలం పరిధిలోని అన్ని గ్రామాల గ్రామ శాఖ అధ్యక్షులతో కాంగ్రెస్ మండల అధ్యక్షులు మీసం మహేందర్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశనికి ముఖ్య అతిధిగా విచ్చేసినటువంటి సిద్దిపేట కౌన్సిలర్ సాకి ఆనంద్,జిల్లా ప్రధానకార్యదర్శి షాబోద్దీన్ తో కలిసి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం పాలన విధానం ఒక్కొక్కటిగా అమలవుతున్న ఆరుగ్యారంటీలు,ప్రభుత్వం ఏర్పడగానే నిరుద్యోగుల పట్ల కనబర్చిన ప్రభుత్వ చిత్తశుద్ధిలే నిజామాబాద్, మెదక్, ఆదిలాబాద్, కరీంనగర్ ఎమ్మెల్సీ పట్టభద్రుల కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న ఉట్కూరినరేందర్రెడ్డినిభారీమెజారిటితోగెలిపిస్తాయన్నారు. అందుకు ప్రతి కార్యకర్త పట్ట భద్రుల ఇంటి తలుపు తట్టి ప్రభుత్వం భావి తరాల కోసం చేస్తున్న కృషిని వారికి వివరించి,పోలింగ్ కేంద్రానికి సమయానికి చేరుకొని కాంగ్రెస్ బలపర్చిన అభ్యర్థి నరేందర్ రెడ్డి గారికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి భారీ మెజార్టీ తో గెలిపించే దిశగా పనిచేయాలన్నారు.భావి భారత ప్రధాని రాహుల్ గాంధీ,ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి కానుకగా ఇవ్వాలని కార్యకర్తలకు సూచించారు.అంతే కాకుండా ఈ బిఆర్ఎస్ నాయకులు హరీష్ రావు చెప్పే మాటలు నమ్మవద్దని వాళ్ళపై ఉన్న అవినీతి కేసులు మాఫీ చేసుకోవడానికే బిఆర్ఎస్ అభ్యర్థి ని పోటీలో ఉంచకుండా కేంద్రం లో వున్నా బీజేపీ కి సపోర్ట్ చేస్తున్నారని మండిపడ్డారు. ఈ కార్యక్రమం లో మండల ఉపాఅధ్యక్షులు సందబోయిన పర్షరాం , సెక్రటరీ కోరిమి రాజు, ఎస్సి సెల్ జిల్లా కన్వీనర్ పొన్నాల రాజేష్,మండల కన్వీనర్, కిసాన్ సెల్ జిల్లా కార్యదర్శి పాకాల భూపతి రెడ్డి, వికలాంగుల విభాగం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ సింగిరాల రాజు,యూత్ కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు ఉడుత జయంత్, మాజీ యూత్ వర్కింగ్ ప్రెసిడెంట్ బత్తిని గణేష్, మైనారిటీ సెల్ కార్యదర్శి మహమ్మద్ య్యూసుఫ్,యూత్ కాంగ్రెస్ కార్యదర్శి జెల్ల అజయ్, ఆయా గ్రామాల గ్రామ శాఖ అధ్యక్షులు నముండ్ల వినోద్,కొమ్ము ఎల్లయ్య,తాళ్లపల్లి రాజు, బర్ల స్వామి, దొంతరబోయిన సంపత్, గుడిమల్ల మల్లేశం, కొండి దామోదర్, కర్రే మధు , బత్తుల మల్లేశం, పుచ్చకాయల వెంకటరెడ్డి, కొలన్ గణేష్, బాబు మియా,లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల ముందు కుస్తీ వెనుక దోస్తీ




**-సీఎం, కేంద్ర మంత్రి వ్యాఖ్యలపై బి ఆర్ ఎస్ జిల్లా అధ్యక్షుడు తోట ఆగయ్య ధ్వజం**

సిరిసిల్ల టౌన్ ఫిబ్రవరి 23.( తెలంగాణ పత్రిక)సీఎం రేవంత్ రెడ్డి కేంద్రమంత్రి బండి సంజయ్ తమ పార్టీ నేత కేటీఆర్ పై చేసిన వ్యాఖ్యలు గర్హనీయమని బి.ఆర్.ఎస్ జిల్లా అధ్యక్షుడు తోట ఆగయ్య అన్నారు సిరిసిల్ల ప్రెస్ క్లబ్ లో ఈరోజు పాత్రికేయులతో ఇతర బి.ఆర్.ఎస్ నేతలతో కలిసి మాట్లాడారు. రేవంత్ సంజైలు ఇద్దరు చదువురాని వ్యక్తులని నీచమైన భాషను తమ ప్రెస్ మీట్ లో వినియోగిస్తున్నారని విమర్శించారు. కేసీఆర్ కేటీఆర్ నాయకత్వంలో తెలంగాణ రాష్ట్రం దేశంలోనే అగ్ర భాగా నిలిచిందన్నారు 420 హామీలతో రేవంత్ రెడ్డి సీఎం అయ్యాడు అన్నారు. పావలా వంతు కూడా రైతులకు రైతు భరోసా ఇవ్వలేదని రైతులే కాంగ్రెస్ పార్టీకి సమాధి కడతారని పేర్కొన్నారు. కుల గణన పేరుతో బీసీలను సీఎం చీటింగ్ చేశారని ఆరోపించారు. అగ్రవర్ణ కులాల జనాభాను పెంచి బీసీల సంఖ్యను తగ్గించాలన్నారు. డిసెంబర్ 9న అన్ని ఇస్తామని అన్నారని ఒక్కటి ఇవ్వలేదని, చివరికి రేవంత్ ప్రభుత్వం డిసెంబర్ 9న మునుగుతుందని అన్నారు. బండి సంజయ్ కాంగ్రెస్ ప్రభుత్వం మీద పోరాడాలి కానీ వారాలు చెప్పుకుంటూ కడిపేస్తున్నాడని విమర్శించారు. బండి వల్ల రాష్ట్రానికి ఒరిగింది ఏమి లేదన్నారు. ఎంతమందిని జైలులో పెడతారని ప్రశ్నించారు. రాజకీయ నాయకులు అధికారుల ద చాలా చాలా రోజుల క్రితమే ఉందని, ఇప్పుడు సిరిసిల్లలో ఏదో జరుగుతుంది అనుకునేలా రైతులు లీడర్లను జైలుకు పంపిస్తున్నారని ఆరోపించారు.

# దాడికి కారణం అయిన అటవీ శాఖ అధికారుల పైన ఎస్సి ఎస్టీ అట్రాసిటీ కేసు పెట్టాలి....

**-చర్ల రేంజ్ కార్యాలయాన్ని ముట్టడి చేస్తాం..**
**-మానవ హక్కుల కమిషన్ కు ఫిర్యాదు చేస్తాం..**
**-ఆదివాసీ సంఘాల జాయింట్ యాక్షన్ కమిటీ..**
**-చర్ల రేంజర్ని సస్పెండ్ చేయాలి..**





వెంకటాపురం( తెలంగాణ పత్రిక) ఫిబ్రవరి 23 అటవీ శాఖా అధికారులు ఆదివాసీల పైన వరస దాడులకు పాల్పడుతూ ఉన్నారని ఆదివాసీ నాయకులు కొర్స నర్సింహా మూర్తి,ఉయిక శంకర్, పూనెం సాయి ఆరోపించారు. ఆదివారం అటవీ శాఖా అధికారుల చేత దాడికి గురై గాయాల పాలైన ఏకన్న గూడెం గ్రామానికి చెందిన కోరం సమ్మయ్య ను పరామర్శించారు. సమ్మయ్య ను, కుటుంబ సభ్యులను పూర్తి వివరాలు అడికి తెలుసుకున్నామని ఆదివాసీ సంఘాల నాయకులు తెలిపారు. అడవికి వెళ్లిన ఆదివాసీ పైన అటవీ శాఖా అధికారులు మూడు ప్రక్కఎముకలు విరిగేలా అత్యంత పాశవికంగా దాడి చేయడం హేయమైన దుశ్చర్య అని మండిపడ్డారు. ఒకవేళ సమ్మయ్య తప్పు చేస్తే శిక్షించడానికి న్యాయ వ్యవస్థలు ఉన్నాయని, కొట్టడానికి అధికారులకు అధికారం ఎవరిచ్చారు అని ప్రశ్నించారు. చట్టాన్ని చేతిలోకి తీసుకునే అధికారం ఎవరిచ్చారు అని నిలదీశారు. తనని వదిలేయమని ఎంత ప్రాదేయ పడిన కనికరం చూపకుండా దాడి చేయడం అమానవీయ చర్య అన్నారు. బాధితుడి లుంగీ విప్పి తన మెడకు, మొఖానికి ముసుకు వేసి, చేతులు వెనక్కి కట్టేసి విచక్షణ రహితంగా దాడి చేసినట్టు బాధితుడు సమ్మయ్య చెప్పినట్టు తెలియజేసారు. ఆదివాసీలు శతా బ్దాలు గా అడవిని కాపాడితే అటవీ శాఖా ఉద్యోగులు కంచే చేను మేసినట్టు అడవిని అమ్ముకుంటున్నారు అని విమర్శించారు. ఈ అమానవీయ ఘటన పైన జాతీయ మానవ హక్కుల కమిషన్ ని, ఎస్సి ఎస్టీ కమిష్ ను కలిసి ఫిర్యాదు చేయనున్నట్లు నాయకులు నర్సింహా మూర్తి, శంకర్, సాయి తెలిపారు. సమ్మయ్య కుటుంబం రోడ్డు పడిందని, నష్టపరిహారం గా 10 లక్షలు ఇవ్వాలని ప్రభత్వాన్ని డిమాండ్ చేశారు... కోరం సమ్మయ్య కు న్యాయం జరగక పోతే చర్ల రేంజ్ ఆఫీస్ ని ముట్టడి చేస్తామని హెచ్చరించారు..జి ఎస్పీ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ పూనెం ప్రతాప్, ఏ ఎన్ ఎస్ మండల అధ్యక్షులు కుంజ మహేష్, వాసం నారాయణ తదితరులు పాల్గొన్నారు..

# రేవంత్ రెడ్డికి ఫోన్ చేసిన రాహుల్ గాంధీ..

**- ఎస్ఎల్బీసీ ప్రమాదంపై ఆరా తీసిన రాహుల్ గాంధీ**
**- సహాయక చర్యల గురించి రాహుల్ కు వివరించిన రేవంత్**
**- దాదాపు 20 నిమిషాల పాటు మాట్లాడుకున్న నేతలు**

తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ ఫోన్ చేశారు. ఎస్ఎల్బీసీ సొరంగ మార్గంలో చోటు చేసుకున్న ప్రమాదంపై ఆయన ఆరా తీశారు. ఈ ప్రమాదంలో ఇద్దరు ఇంజినీర్లు, ఇద్దరు ఆపరేటర్లు, నలుగురు కూలీలు ఇరుక్కుపోయిన సంగతి తెలిసిందే. ఈ క్రమంలో బాధితులను రక్షించేందుకు జరుగుతున్న చర్యలపై రాహుల్ ఆరా తీశారు. దాదాపు 20 నిమిషాల పాటు ఇద్దరూ మాట్లాడుకున్నారు. సహాయక సిబ్బంది చేపడుతున్న చర్యలను రాహుల్ కు రేవంత్ వివరించారు.బాధితులను రక్షించేందుకు సహాయక సిబ్బంది సొరంగంలో 13.5 కిలోమీటర్ల లోపల వరకు వెళ్లారు. మరో అర కిలోమీటరు వెళ్లాల్సివుండగా మట్టి, నీటి కారణంగా అడ్డంకులు ఏర్పడ్డాయి. ఈ అడ్డంకులను అధిగమించి ప్రమాద స్థలికి వెళ్లేందుకు సహాయక సిబ్బంది ప్రయత్నిస్తున్నారు.

# గురువు - శిష్యుల ఆత్మీయ కలయిక

**-విద్యార్థుల అభ్యున్నత్తిని చూసి గర్వించి, అభినందించిన రిటైర్డ్ గురుకుల ప్రిన్సిపాల్ అమృతయ్య**





తెలంగాణ పత్రిక ఖమ్మం/ ఏన్కూర్ ఫిబ్రవరి 23గురువు పాదాలకు పూలాభిషేకం చేసి సన్మానించిన విద్యార్థులు ఓం ఆదిత్య గాయత్రి స్కూల్ ప్రిన్సిపాల్ దాసరి రమేష్, అరోరా విద్యా సంస్థల చైర్మన్ టి. హరిబాబు, అమృత హాస్పిటల్ చైర్మన్ డా. బాబు రావు, కేటీపీఎస్ ఉద్యోగి పి. ప్రకాష్ రావు మరియు ప్రైవేట్ లెక్చరర్ జె. జగదీశ్ శనివారం నాడు ఓం ఆదిత్య గాయత్రి స్కూల్ 10 వ వార్షికోత్సవ వేడుకలలో జరిగిన మహా అద్భుతం విద్యార్థులు, తల్లిదండ్రులు మరియు గ్రామస్థులకు గురువు గొప్పతనాన్ని తెలియజేసిన సన్నివేశంవేడుకలకు అతిధులుగా విచ్చేసిన కరెస్పాండంట్ అంతోటి రామకృష్ణ, మోటివేషన్ ట్రైనర్ తాటిపల్లి సుధీర్,తిమ్మరావుపేట మాజీ ఎంపీటీసీ గుగులోత్ లచ్చిరాం, కన్నెబోయిన వెంకటేశ్వర్లు.తదితరులు గురుకుల ప్రవేశ పరీక్ష రాస్తున్న 100 మంది విద్యార్థులకు ఉచితంగా పరీక్ష సామాగ్రి అందజేసిన స్కూల్ యాజమాన్యం ఏన్కూర్ మండలం, తిమ్మరావుపేట గ్రామంలో ఓం ఆదిత్య గాయత్రి స్కూల్ 10 వ వార్షికోత్సవ వేడుకలలో భాగంగా ఆదివారం నాడు గురుకుల ప్రవేశ పరీక్ష రాస్తున్న 100 మంది విద్యార్థులకు గురుకుల ప్రవేశ పరీక్ష కొరకు అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేసి అందరికి ఉచితంగా పరీక్ష సామాగ్రిని అందజేసి అతిధులు విద్యార్థులకు శుభాకాంక్షలు తెలియజేసారు.ఓం ఆదిత్య గాయత్రి స్కూల్, 2015 లో ప్రారంభమై 10 సంవత్సరాలు పూర్తి చేసుకొని తిమ్మరావుపేట పరిసర ప్రాంతాలలో 26 గ్రామాల నుండి స్కూల్ కి విచ్చేస్తున్న విద్యార్థులకు తక్కువ ఫీజుతో నాణ్యమైన విద్యను అందిస్తూ, విద్యార్థులు తల్లిదండ్రుల మన్నలను పొందుతూ, 10 సంవత్సరాల నుండి సుమారు 600 మంది విద్యార్థులను నవోదయ, సైనిక్, గురుకుల తదితర రెసిడెన్సియల్ స్కూల్స్ లలో ప్రవేశాలు కల్పించి, ఒలింపియాడ్ పోటీ పరీక్షలలో కూడా రాష్ట్ర స్థాయి ర్యాంక్ లు సాధించి అందరి సమక్షంలో వేడుకలు జరుపుకోవడం చాలా ఆనందంగా ఉన్నది అని ప్రిన్సిపాల్ దాసరి రమేష్, కరెస్పాండంట్ అంతోటి రామకృష్ణ అన్నారు.కార్యక్రమం లో ఈ విద్యా సంవత్సరం ఒలింపియాడ్ పోటీ పరీక్షలలో రాష్ట్ర, జిల్లా స్థాయి ర్యాంక్ లు సాధించిన విద్యార్థులకు అతిధులు బహుమతులు అందజేశారు.గురుకులాల అవగాహనా కార్యక్రమం కి ముఖ్య అతిధులుగా గురుకుల రిటైర్డ్ ప్రిన్సిపాల్ అమృతయ్య, పాల్వంచ గురుకులంలో చదివి ఉన్నత స్థాయిలో ఉన్న అరోరా నర్సింగ్ కాలేజీ చైర్మన్ టి. హరిబాబు, అమృత మల్టీస్పెషాలిటీ హాస్పిటల్, కొత్తగూడెం చైర్మన్ డా. బాబు రావు, కేటీపీఎస్ ఉద్యోగి పి.కొత్తగూడెం చైర్మన్ డా. బాబు రావు, కేటీపీఎస్ ఉద్యోగి పి. ప్రకాష్ రావు, ప్రైవేట్ లెక్చరర్ జె. జగదీశ్,మోటివేషన్ ట్రైనర్ తాటిపల్లి సుధీర్ అతిథులుగా హాజరై అందరూ తల్లిదండ్రులకు గురుకులాల మీద అవగాహనా కల్పించి, విద్యార్థులను చైతన్యపరిచారు.కార్యక్రమం కి ప్రిన్సిపాల్ అమృతయ్య గారిని పూర్వ విద్యార్థులు పూలతో పాదాభిషేకం చేసి, సన్మానించి విచ్చేసిన అందరికి గురువు యొక్క గొప్పతనం తెలియజేసారు. ప్రస్తుతం గురువులను చాలా మంది తక్కువ చూపు చూస్తున్నారు అని, ప్రతి విద్యార్థి భవిష్యత్ లో ఎంత గొప్ప స్థానానికి ఎదగాలి అనిన, గురువు లేకపోతే వారి భవిష్యత్ శూన్య అని, ప్రతి ఒక్కరూ గురువుని సమాజంలో గౌరవిస్తే మన జీవితాలు, దేశం కూడా మారుతుంది అని అందరూ తల్లిదండ్రులతో సమానంగా గురువుని గౌరవించాలని కోరారు.

# మంగళగిరిలో రూ.5 కోట్ల విలువైన బంగారం చోరీ కేసును ఛేదించిన పోలీసులు

5 కేజీల బంగారం చోరీ కేసును మంగళగిరి పోలీసులు ఆరు రోజుల వ్యవధిలో ఛేదించి, నిందితులను అరెస్టు చేశారు. గుంటూరు జిల్లా మంగళగిరిలో బంగారు దుకాణంలో పనిచేసే గుమాస్తా ద్విచక్ర వాహనంపై బంగారం తీసుకువెళుతుండగా చోరీ జరిగిందని పోలీసులకు ఫిర్యాదు చేసిన విషయం తెలిసిందే. సినీ ఫక్కీలో జరిగిన ఈ బంగారం చోరీ వ్యవహారాన్ని ఛేదించేందుకు పోలీసులు ఆరు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేశారు. నిందితులను పట్టుకుని, వారి వద్ద నుంచి బంగారాన్ని స్వాధీనం చేసుకున్నారు. ఈ కేసుకు సంబంధించిన వివరాలను ఎస్పీ సతీష్ కుమార్ మీడియాకు వెల్లడించారు.విజయవాడలో డివిఆర్ జ్యువలర్స్ షాపు యజమాని రాము తన దుకాణంలో తయారుచేసిన బంగారు ఆభరణాలను నల్గొండ, సూర్యాపేట, నకరేకల్లు ప్రాంతాల్లోని పలు దుకాణాలకు సరఫరా చేస్తుంటారు. ఈ క్రమంలో బంగారు ఆభరణాలను ఒక బ్యాగులో భద్రపరిచి, షాపులో పనిచేసే నాగరాజుకు అప్పగించి మంగళగిరిలోని తన ఇంటి వద్దకు వచ్చి ఇవ్వాలని పంపించాడు. ఆ తర్వాత బంగారు ఆభరణాల బ్యాగ్ దొంగతనానికి గురైందని యజమాని రాముకు నాగరాజు ఫోన్ ద్వారా సమాచారం ఇచ్చాడు.ద్విచక్ర వాహనంపై వెళ్తుండగా ఇద్దరు వ్యక్తులు బైక్‌పై వచ్చి మంగళగిరి పరిధిలోని ఆత్మకూరు వద్ద బంగారు ఆభరణాలను లాక్కొని వెళ్లినట్లు నాగరాజు తెలిపాడు.ఈ ఫిర్యాదుపై కేసు నమోదు చేసిన పోలీసులు ఆరు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేశారు. సీసీ కెమెరాల ఫుటేజీని పరిశీలించగా నాగరాజు వద్ద నుంచి దుండగులు బంగారం వస్తువులు ఉన్న బ్యాగ్‌ను తీసుకువెళుతుండగా అతను ప్రతిఘటించలేదు.